RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 354, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 29 - మార్చి - 2026, వెల రూ.5/-

## హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



2లో

ఏకగ్రీవం కాదు..

ఏకపక్షం: హరీశ్ రావు

- ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది

## చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది

- ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణం



2లో

- రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారు
- అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయం

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది



2లో

- ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోంది
- అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోంది



## అమరావతికి చట్టబద్ధత..

### ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో బిల్లు..

జగన్ 'సినిమా' వ్యాఖ్యలపై లోకేశ్ ఘాటు విమర్శలు

"గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో..

ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు"

కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోంది

వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసు

అమరావతి: అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా గుర్తిస్తూ చట్టబద్ధత కల్పించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైతే, వైసీపీ సభ్యులు హాజరుకాకపోవడాన్ని మంత్రి నారా లోకేశ్ తప్పుబట్టారు. కేవలం 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఆ పార్టీకి రాజధానిపై మిగతా..2లో

## మూసీ నది తీరంలో ఓంకారేశ్వర స్వామి ఆలయానికి

# భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

### ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన దైవకార్యంగా భావిస్తున్నా


- ★ మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌లో ముందడుగు ఇది. నదులు కాలుష్యం అవుతున్నాయి
- ★ 80 ఏళ్ల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం
- ★ మూసీ దుస్థితి ప్రకృతి తప్పిదం కాదు. మానవ తప్పిదం. మూసీ ప్రక్షాళన అత్యవసరం
- ★ ఆధునిక గోశాల నిర్మాణానికి కూడా సీఎం రేవంత్ శంకుస్థాపన
- ★ కొద్ది మంది రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడుతున్నారు
- ★ ఎవరైనా దీనికి పెడార్థాలు తీసినా, రాజకీయం చేసినా ప్రభుత్వం శివతాండవం చేస్తుంది



రంగారెడ్డి: మూసీ నది పునర్జీవన ప్రాజెక్టులో మరో ముందడుగు పడింది. మంచిరేవుల వద్ద భారీ ఎత్తున ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ పనులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఆధునిక గోశాల నిర్మాణానికి కూడా సీఎం రేవంత్ శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి సంబంధించి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఇప్పటికే డిజైన్లను ఖరారు చేసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## అమరావతి చట్టబద్ధతను స్వాగతిస్తూనే...

### ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిన షర్మిల



- "కేవలం గెజిట్ నోటిఫికేషన్‌లో పేరు ఉంటే సరిపోతుందా?
- రాజధాని నిర్మాణానికి కావాల్సిన లక్ష కోట్ల నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?"
- రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదే
- సెక్షన్ 94(3ఎ) ప్రకారం కేంద్రం ఎంత ఖర్చయినా భరించాల్సి ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందా..? మిగతా..2లో

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించింది



- తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతం
- కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నాం
- కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై బండి సంజయ్ స్పందన మిగతా..2లో

# రాజధానిగా అమరావతికి మరింత చట్టబద్ధత...

### జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఉంది

- అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు నాయుడు
- అమరావతి చట్టబద్ధ తీర్మానం పెట్టాలంటున్న వైసీపీ ముందు శాసనసభకు రావాలి
- అసెంబ్లీ గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు
- అమరావతి చట్టబద్ధతకు అన్ని పార్టీల మద్దతు





అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా 'అమరావతి'ని గుర్తించేలా చారిత్రాత్మక తీర్మానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రాజధాని 'అమరావతి'కి మిగతా..2లో



2లో

## ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోంది

సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోంది

మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారు

మంత్రి పొంగులేటి కన్‌స్ట్రక్షన్స్ సంస్థపై హరీశ్ రావు సంచలన ఆరోపణలు

హైదరాబాద్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కుటుంబానికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మిగతా..2లో

## "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం"

ఆయన అన్న మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయి

అనుభవజ్ఞుడైన నేత చేతిలో రాష్ట్రం ఉంటేనే భవిష్యత్తు బాగుంటుంది

2014లో ఎటువంటి షరతులు లేకుండా తాను మద్దతు ఇచ్చాం

చంద్రబాబు ఒక బలమైన ఆశావాదిలా పనిచేశారు



అమరావతి: రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో చంద్రబాబును కలిసినప్పుడు, "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం" అని ఆయన అన్న మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. అనుభవజ్ఞుడైన నేత మిగతా..2లో


## నోయిడా వెళితే ప్రధాని పదవి పోతుందని నాతో చెప్పారు

సమాజ్‌వాది పార్టీ నేతలు మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికి వదిలేశారు

గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో నోయిడాకు రావడమే మానేశారు

నోయిడాకు ఆయన రాకపోగా, తనను కూడా రావొద్దని సూచించారు

కచ్చితంగా వెళతానని ఆ ముఖ్యమంత్రికి స్పష్టంగా చెప్పా



ఢిల్లీ: సమాజ్‌వాది పార్టీ నేతలు మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికి వదిలేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో నోయిడాకు రావడమే మానేశారని ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ మిగతా..2లో

## హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారు

అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారు

సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం

మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతాం



హరీశ్ రావు సోదరుడిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు మిగతా..2లో

## తమిళనాడు ఎన్నికలు: డీఎంకే అభ్యర్థుల పూర్తి జాబితా విడుదల.. పన్నీర్‌సెల్వంకు టికెట్

తమిళనాడు: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నగారా మోగడంతో, అధికార ద్రావిడ మున్నేట్ర కజగం (డీఎంకే) తమ అభ్యర్థుల పూర్తి జాబితాను ప్రకటించి ఎన్నికల సమరానికి సర్వసన్నద్ధమైంది. రాష్ట్రంలో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు. శుక్రవారం విడుదల చేసిన ఈ జాబితా ప్రకారం, ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన సిట్టింగ్ స్థానమైన కోలత్తూరు నుంచే మరోసారి పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చెన్నైలోని చేపాక్-ట్రిప్లికేన్ నుంచి తిరిగి బరిలోకి దిగుతున్నారు. ఈ ఎన్నికల్లో కీలక రాజకీయ పరిణామంగా, ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు గురై డీఎంకే కూటమితో చేతులు కలిపిన సీనియర్ నేత ఓ. పన్నీర్‌సెల్వం తేని జిల్లాలోని బోడినాయకనూర్ నుంచి పోటీ చేయనున్నారు. గతంలో ఆయన ఈ నియోజకవర్గం నుంచి పలుమార్లు గెలుపొందారు. మొత్తం 234 అసెంబ్లీ స్థానాలకు గాను డీఎంకే 164 చోట్ల పోటీ చేస్తుండగా, మిగిలిన 70 సీట్లను మిత్రపక్షాలకు కేటాయించింది. పార్టీ సీనియర్లు, మంత్రులైన దురైమురుగన్, కేఎన్ నెహ్రూ, అన్బిల్ మహేశ్, సెంథిల్ బాలాజీ వంటి చాలా మందికి వారి సిట్టింగ్ స్థానాలనే మళ్లీ కేటాయించారు. అయితే, పొత్తులో భాగంగా మంత్రి మనో తంగరాజ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పద్మనాభపురం సీటును కాంగ్రెస్ పార్టీకి ఇచ్చారు. ఈసారి ఎన్నికలు డీఎంకే కూటమి, ఏఐఏడీఎంకే-ఎన్డీఏ కూటమి, నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజగం (టీవీకే), నామ్ తమిళర్ కట్చి (ఎన్టీకే) మధ్య చతుర్ముఖ పోటీకి వేదిక కానున్నాయి. తాజా జాబితా విడుదలతో డీఎంకే ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసేందుకు సిద్ధమైంది.

## తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి 15 గంటల సమయం

తిరుపతి: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో భక్తుల రద్దీ ఓ మోస్తరుగా కొనసాగుతోంది. టైమ్‌స్లాట్ టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారిని దర్శించుకోవడానికి సుమారు 12 నుంచి 15 గంటల సమయం పడుతోందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వర్గాలు తెలిపాయి. శుక్రవారం (మార్చి 27) మొత్తం 67,526 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. 25,780 మంది భక్తులు తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీవారి హుండీ ద్వారా ఒక్కరోజే రూ. 3.45 కోట్ల ఆదాయం లభించింది. ప్రస్తుతం స్వామివారి దర్శనం కోసం 30 కంపార్ట్‌మెంట్లు భక్తులతో పూర్తిగా నిండిపోయాయి. గురువారంతో పోలిస్తే శుక్రవారం భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గురువారం (మార్చి 26) 65,600 మంది భక్తులు దర్శనం చేసుకోగా, సర్వదర్శనానికి 12 గంటల సమయం పట్టింది. గురువారం హుండీ ఆదాయం రూ. 4.18 కోట్లుగా నమోదైంది. వారాంతం కావడంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఇరాన్ నాయకత్వాన్ని తుడిచిపెట్టేశాం..
## సుప్రీం లీడర్ కూడా లేరు: ట్రంప్

ఢిల్లీ: ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ఆ దేశ నాయకత్వంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ అయతొల్లా మొజ్తబా ఖమేనీ మరణించి ఉండొచ్చని, ప్రస్తుతం ఆ దేశంలో పనిచేసే నాయకత్వమే లేకుండా పోయిందని ఆయన పేర్కొన్నారు. అమెరికా సైనిక దాడుల ప్రభావంతో ఇరాన్ ఉన్నత స్థాయి కమాండ్ మొత్తం తుడిచిపెట్టుకుపోయిందని, ఇది ఆ దేశ నాయకత్వంపై తీవ్ర అనిశ్చితిని సృష్టించిందని ట్రంప్ అన్నారు. మయామిలో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రయారిటీ సమ్మిట్‌లో ప్రసంగించిన ట్రంప్, ఇరాన్‌పై యుద్ధం, అమెరికా సైనిక చర్యల ప్రభావం గురించి విశ్లేషించారు. ఈ సందర్భంగా ఇరాన్ నాయకత్వం, సైనిక శక్తిని పూర్తిగా నాశనం చేశామని ఆయన వ్యాఖ్యానించారు. "వారి నాయకులంతా చనిపోయారు... వారి సుప్రీం లీడర్ ఇక సుప్రీం కాదు. ఆయన చనిపోయారు" అని ట్రంప్ తెలిపారు. అమెరికా ఆపరేషన్లతో ఇరాన్ సైనిక సామర్థ్యాలను ఊహించిన దానికంటే ఎక్కువగా నిర్వీర్యం చేశామని ట్రంప్ అన్నారు. ఇరాన్ సైనిక శక్తిపై ఆయన మాట్లాడుతూ.. "ఇరాన్ నౌకాదళం ఇప్పుడు లేదు. అదంతా గల్ఫ్ సముద్రంలో మునిగిపోయింది. వారి వైమానిక దళం పూర్తిగా, సంపూర్ణంగా మరణించింది. వారి విమాన విధ్వంసక, కమ్యూనికేషన్ వ్యవస్థలు పూర్తిగా ధ్వంసమైపోయాయి" అని వివరించారు. అంతేగాక ఇరాన్ ఆయుధ సంపత్తిని కూడా లక్ష్యంగా చేసుకున్నామని ట్రంప్ తెలిపారు. "ఎవరూ ఊహించని స్థాయిలో ఇరాన్ ఆయుధ నిల్వలను మేము ధ్వంసం చేస్తున్నాం. వారి క్షిపణులు, డ్రోన్ ఫ్యాక్టరీలను నాశనం చేస్తున్నాం. వారి రక్షణ పారిశ్రామిక స్థావరాన్ని ఏమీ లేకుండా చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ వ్యాఖ్యలతో ఇరాన్ ప్రస్తుత పరిస్థితిపై అంతర్జాతీయంగా తీవ్ర చర్చ మొదలైంది.

## ప్రపంచంలోని ప్రతి దేశం ఇప్పుడు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది

ఢిల్లీ: పశ్చిమాసియాలోని ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచంలోని ప్రతి దేశం సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రతి దేశం తీవ్రంగా ప్రయత్నిస్తోందని తెలిపారు. అక్కడ గత నెల రోజులుగా భీకర పోరు కొనసాగుతోందని అన్నారు. ఈ యుద్ధం కారణంగా ఆహారం, ఇంధనం, గ్యాస్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నో దేశాల్లో నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడిందని అన్నారు. ప్రపంచమంతా ఎదుర్కొంటున్న ఈ సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల నుంచి మన దేశాన్ని రక్షించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులు, ప్రజలపై ఈ యుద్ధం భారం పడకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంతటి సంక్షోభ సమయంలో మన దేశంలో అభివృద్ధి కొనసాగుతోందని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని, ప్రశాంతతను పాటించాలని ప్రధాని మోదీ కోరారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విపక్షాలు ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం విధానాలు దేశం, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటాయని అన్నారు. నోయిడాలోని జేవార్ ప్రాంతంలో పీపీపీ పద్ధతిలో నిర్మిస్తున్న అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాజెక్టు మొదటి దశను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. రూ.11,200 కోట్లతో దీనిని నిర్మిస్తున్నారు. ఆధునాతన నావిగేషన్ సిస్టమ్స్ సహాయంతో 3,900 మీటర్ల పొడవైన ఈ విమానాశ్రయం రన్‌వేపై అతిపెద్ద విమానాలు కూడా రాకపోకలు సాగించే వీలుంది. సరకు రవాణా కోసం కార్గో లాజిస్టిక్ జోన్లను అనుసంధానం చేస్తూ మల్టీమోడల్ కార్గో హబ్‌నూ నిర్మించారు.

### హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు
## ఇసుక మాఫియా నడిపారు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సోదరుడిపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు తమ్ముడు మహేశ్వర్ రావు ఇసుక మాఫియా నడిపారని శాసనసభలో ఆరోపించారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని అన్నారు. శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. మాజీ ఎంపీ సంతోష్ రావు, ఆయన తండ్రి రవీందర్ రావులపై విచారణ జరపడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధమని తెలిపారు. రాఘవ కన్‌స్ట్రక్షన్‌తో పాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. విచారణలో నిజానిజాలు నిగ్గుతేల్చి శాసనసభలో నివేదికను పెడతామని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇసుక మాఫియా, అక్రమ మైనింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. వద్దిరాజు రవిచంద్ర వంటి వారిని బీఆర్ఎస్ నాయకులు బెదిరించి తమకు అనుకూలంగా మార్చుకున్నారని ఆరోపించారు.

## మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మధ్యలో ఎలాన్ మస్క్ జాయిన్ అయ్యారా?



ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో, ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ప్రధాని నరేంద్రమోదీకి ఫోన్ చేసిన విషయం తెలిసిందే. ట్రంప్, మోదీ మాట్లాడుకుంటుండగా మధ్యలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కూడా జాయిన్ అయినట్లు మీడియా, సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగుతోంది. మోదీ, ట్రంప్ ఫోన్ కాల్ మాట్లాడుతుండగా, మస్క్ కూడా జాయిన్ అయ్యారని జరుగుతోన్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ వార్తలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. ఈ విషయం తమ దృష్టికివచ్చిందని తెలిపింది. మార్చి 24న మోదీ, ట్రంప్ మాత్రమే ఫోన్‌లో మాట్లాడుకున్నట్లు స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ఇద్దరు నేతలు తమ అభిప్రాయాలను పంచుకున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధం ప్రారంభమైన అనంతరం మోదీ, ట్రంప్ మధ్య ఈ సంభాషణే మొదటిది. అయితే ఈ చర్చల్లోకి మూడో వ్యక్తి రాలేదని విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై మోదీ, ట్రంప్ చర్చించాలని భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచాల్సిన అవశ్యకతపై వారు మాట్లాడుకున్నారని వెల్లడించారు. సున్నితమైన జాతీయ భద్రతా సమస్యలపై ఇద్దరు దేశాధినేతలు చర్చించుకుంటుండగా, మస్క్ ఆ కాల్‌లో జాయిన్ అయినట్లు న్యూయార్క్ టైమ్స్ పత్రిక తన కథనంలో పేర్కొంది. ఇద్దరు దేశాధినేతల మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో ఒక పౌరుడు పాల్గొనడం అసాధారణమని ఆ కథనంలో పేర్కొంది. దీనితో భారత ప్రభుత్వం స్పందించింది.

## మూసీ నది తీరంలో ఓంకారేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

మొదటి పేజి తరువాయి

శంకుస్థాపన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్ట్‌లో ముందడుగు ఇది. నదులు కాలుష్యం అవుతున్నాయి. నదులను ప్రక్షాళన చేయాలని చాలా మంది సీఎంలు ఆలోచించారు. ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన దైవకార్యంగా భావిస్తున్నా. 80 ఏళ్ల చరిత్ర కలిగిన వీరభద్రస్వామి ఆలయం. మూసీ దుస్థితి ప్రకృతి తప్పిదం కాదు. మానవ తప్పిదం. మూసీ ప్రక్షాళన అత్యవసరం. హైదరాబాద్ నుంచి కాలుష్యం మూసీ నదిలో కలుస్తుంది. ఈ ప్రాంతాల్లో పంటను కొనే పరిస్థితి లేదు. ఇక్కడున్న ప్రజాప్రతినిధులందరూ మూసీ ప్రక్షాళన చేయాలని కోరుతున్నారు. కొద్ది మంది రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుపడుతున్నారు. ఎవరైనా దీనికి పెడార్థాలు తీసినా, రాజకీయం చేసినా ప్రభుత్వం శివతాండవం చేస్తుంది. బీఆర్ఎస్ నాయకురాలు సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్ కామెంట్స్ చేశారు. ఇదే ప్రాంతంలో ఉండే అక్క అనేక రకాలుగా రాజకీయ లబ్ది పొందారు. అక్క కొడుకే ఎన్జీటీలో కేసు వేశాడు. మూసీ పునరుద్ధీకరణ ఆపాలని కేసు పెట్టాడు. కేసు వేయడానికి వారికి మనసు ఎలా వచ్చింది?. ప్రజాప్రతినిధిగా వారికి అర్హత ఉందా?. ఎవరు అడ్డం వచ్చినా మూసీ నదిని పునరుద్ధరిస్తాం. ఈ అవకాశం చరిత్రలో ఎవరికో ఒకరికి వస్తుంది. దైవ నిర్ణయంతో ఈ గొప్ప కార్యక్రమం చేస్తున్నాం. ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు అవ్వకుండా కార్యక్రమాలు చేస్తున్నాం. విమర్శలు, అడ్డంకులు వచ్చినా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాం. నదీ పరివాహక ప్రాంతంలోనే అభివృద్ధి ఉంటుంది. సముద్రం ఉన్న ప్రాంతంలోనే వ్యాపారాలు ఎక్కువగా ఉంటాయి. సముద్రపు ఒడ్డు లేని ఏకైక రాష్ట్రం తెలంగాణ. మానవ తప్పిదం వల్లే మూసీకి ఇలాంటి పరిస్థితి. దీంతో హైదరాబాద్ నగరమే కనుమరుగయ్యే పరిస్థితులు వచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీలో వస్తున్న పొల్యూషన్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఢిల్లీని చూసి అయినా మనం నేర్చుకోవాలి' అని అన్నారు. ఇక, ఇక్కడ.. చారిత్రక వీరభద్రస్వామి ఆలయం సమీయంలో ఓంకారేశ్వర ఆలయ నిర్మాణం జరగనుంది. సుమారు రూ.700 కోట్లతో 8 ఎకరాల్లో ఈ నిర్మాణం జరగనుండగా 100 అడుగుల గాలి గోపురం నిర్మాణం చేస్తారు. గాలి గోపురం నుంచి లోపలికి ప్రవేశించాక వేర్వేరు మండపాలు ఉంటాయి. మూసీ నది మధ్యలో 100 అడుగుల శివని విగ్రహం ఏర్పాటు చేస్తారు. 207 అడుగుల పొడవైన ప్రధాన మండపం, గర్భాలయ గోపురాన్ని 14 అడుగుల పొడవు, 14 అడుగుల వెడల్పు, 64 అడుగుల ఎత్తుతో నిర్మించనున్నారు. ఈ దేవాలయానికి ఓఆర్ఆర్ నుంచి విశాలమైన రోడ్డు మార్గాలను నిర్మిస్తారు. ఆలయం వద్ద 199 కోట్లతో వెయ్యి నుంచి 2 వేల వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా మూడంతస్తుల్లో పార్కింగ్ సౌకర్యం కల్పించనున్నారు.

## రాజధానిగా అమరావతికి మరింత చట్టబద్ధత...

మొదటి పేజి తరువాయి

రాజధాని 'అమరావతి'కి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరుతూ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు తీర్మానం ప్రవేశపెట్టారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం 'అమరావతి'ని రాజధానిగా గుర్తిస్తూ స్పష్టమైన, స్థిరమైన నిర్ణయంతో ముందుకు సాగటం అత్యవసరమని అభిప్రాయం వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు. రాజధానికి అవసరమైన అన్ని రక్షణాత్మక చర్యలు తీసుకోవాలని భావిస్తూ సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. రాష్ట్ర విభజన చట్టంలోని సెక్షన్ 5(2)కు తగిన సవరణలు చేయటం ద్వారా రాజధానిపై స్పష్టతను, స్థిరత్వాన్ని కల్పించవచ్చని గుర్తించేలా తీర్మానాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టారు.

జగన్‌కు ఆత్మలతో మాట్లాడే అలవాటు ఉంది

శాసనమండలిలో అమరావతి చట్టబద్ధ తీర్మానం పెట్టాలంటున్న వైసీపీ ముందు శాసనసభకు రావాలి అని మంత్రి నారా లోకేశ్ సూచించారు. ఇంత ముఖ్యమైన కార్యక్రమం జరుగుతుంటే జగన్ బెంగుళూరు వెళ్లిపోవడం ఏమిటి అని ప్రశ్నించారు.'జగన్‌కు ఆత్మతో మాట్లాడే అలవాటు ఉంది. రాత్రి ఆత్మ ఏం చెప్తే ఉదయాన్నే అది మాట్లాడుతాడు. బహుశా జూమ్ లో వస్తాడేమో ' అంటూ మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు.వైఎస్ జగన్ పరామర్శలు పేరుతో వివాదాలు సృష్టిస్తున్నాడు అని మండిపడ్డారు. 'శనివారం ఉదయం 11 గంటలకు సమావేశాలు పెట్టాం. ఆ 11 మంది ఎమ్మెల్యేలు సమావేశానికి వస్తే బాగుండేది. జగన్ పదేపదే సినిమా చూపిస్తా అంటున్నాడు. ఆల్రెడీ మొన్న ఎన్నికల్లో జగన్‌కి సినిమా చూపిస్తేనే 11 సీట్లుకి పడిపోయారు' అని మంత్రి నారా లోకేశ్ సెటైర్లు వేశారు.

అసెంబ్లీ గురించి మాట్లాడే అర్హత సజ్జలకు లేదు

2024 ఎన్నికల్లో ప్రజలు తుగ్లక్ పాలనకి చమర గీతం పాడారు అని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మళ్లీ అదే పాలన ప్రజలు వద్దనుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. అసెంబ్లీ గురించి మాట్లాడడానికి సజ్జలకి ఏ అర్హత ఉంది అని ప్రశ్నించారు. ఆయనేమన్నా ఎమ్మెల్యేగా గెలిచాడా? అని ప్రశ్నించారు. మాట్లాడితే ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడాలి. రాజధానిపై వైసీపీ స్టాండ్ ఏంటి అనేది ఇప్పటికీ చెప్పలేకపోతున్నారు అని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు.

అమరావతి చట్టబద్ధతకు అన్ని పార్టీల మద్దతు

'పార్లమెంటులో అన్ని పార్టీలు అమరావతికి మద్దతిస్తాయి. ఇక్కడ వ్యతిరేకించేవాళ్లు అక్కడ మద్దతు ఇచ్చిన ఆశ్చర్యపోనవసరం లేదు'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. 'గతంలో ముఖ్యమంత్రి పర్యటనలకు వెళ్తే.. పరదాలు కట్టడం , చెట్లు నరికేయడం చేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎక్కడా లేదు. ప్రజలందరూ హ్యాపీగా ఉన్నారు. సీఎం ప్రోటోకాల్ మినహా అదనపు సిబ్బందిని వినియోగించడం లేదు'అని మంత్రి నారా లోకేశ్ చెప్పుకొచ్చారు. 'గతంలో సీఎం కి బయటికి వెళ్తే.. వందల మందిని పోలీసులను పహారా పెట్టుకునే వాడు. గతంలో విజయ్ సాయి రెడ్డి వైజాగ్ వెళ్తే.. జామర్లు పెట్టుకుని గ్రీన్ ఛానల్ ఇచ్చారు. అమరావతికి చట్టబద్ధత ఒక్క రాజధాని రైతులకే కాదు.. రాష్ట్ర ప్రజలందరికీ గుడ్ న్యూస్'అని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

## చంటి బిడ్డలతో మహిళల పోరాటం మరువలేనిది నాదెండ్ల మనోహర్

అమరావతి: అమరావతి రాజధాని కోసం పోరాడుతున్న రైతులను పరామర్శించేందుకు జనసేన అధినేత, పవన్ వస్తుంటే గత ప్రభుత్వం ముళ్ల కంచెలు వేసి అడ్డుకున్న తీరును నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ఒక నాయకుడిని ప్రజల వద్దకు వెళ్లకుండా ఇబ్బంది పెట్టడం అత్యంత దారుణమని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర విభజనతో జరిగిన తీరని నష్టాన్ని పూడ్చుకునేందుకు రాజధాని కోసం అమరావతి రైతులు తమ భూములను త్యాగం చేశారని... అమరావతి అనేది కేవలం ఒక ప్రాంతం కాదు, అది రాష్ట్ర ప్రజలందరి మనోభావాలకు సంబంధించిన విషయమని నాదెండ్ల పేర్కొన్నారు. మూడు రాజధానుల పేరుతో జగన్ చేసిన అరాచకాలు, రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టాయని ఆయన విమర్శించారు. స్వతంత్ర భారత చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా అమరావతి రైతులు దాదాపు 1631 రోజులు నిరంతరాయంగా పోరాటం చేశారని నాదెండ్ల కొనియాడారు. రాజ్యాంగ ప్రక్రియను విస్మరించి గత ప్రభుత్వం తీసుకున్న తుగ్లక్ నిర్ణయాలపై మహిళలు చంటి బిడ్డలను ఎత్తుకుని రోడ్లపైకి వచ్చి చేసిన పోరాటం మరువలేనిదని ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. రాజధాని అమరావతిపై చట్టబద్ధత తీర్మానం ఆ రైతుల త్యాగాలకు దక్కిన గౌరవమని అన్నారు.

## హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనంపై సభలో రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రోను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్వాధీన ప్రక్రియను చేపట్టినట్లు తెలిపారు. ప్రజాప్రయోజనాల దృష్ట్యా మెట్రో విస్తరణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను సమీక్షించినట్లు సభకు తెలిపారు. ప్రజారవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచి, ఈ నగరానికి అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు కావలసిన ప్రణాళికలను రచించామని అన్నారు. అనంతరం అసెంబ్లీలో మెట్రో స్వాధీనంపై తీర్మానం ప్రవేశపెట్టగా, సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం: హరీశ్ రావు

మెట్రో స్వాధీనంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనపై మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. ఇది ఏకగ్రీవ తీర్మానం కాదని, ఏకపక్ష తీర్మానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యుల అభిప్రాయం తీసుకోకుండా ఏకగ్రీవంగా బిల్లును ఎలా ఆమోదింపజేస్తారని ప్రశ్నించారు. ప్రకటన చేసే హక్కు ఉంది కానీ, చర్చ లేకుండా సభ్యులంతా ఆమోదించినట్లు ధన్యవాదాలు చెప్పడం సరికాదని అన్నారు.

## ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోంది

భారీ స్టోన్ క్రషర్‌ను నడుపుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అసెంబ్లీ సాక్షిగా ధ్వజమెత్తారు. సర్వే నంబర్ 62, 63లలో జరుగుతున్న ఈ అక్రమ మైనింగ్ వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి పడుతోందని ఆయన ఆరోపించారు. మైనింగ్ శాఖ నోటీసులు ఇచ్చినా, లేఖలు రాసినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడి అరెస్టును ప్రస్తావిస్తూ హరీశ్ రావు ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. చిన్న తప్పు చేశారనే నెపంతో మహిపాల్ రెడ్డి తమ్ముడిని రాత్రికి రాత్రే అరెస్ట్ చేసి నెల రోజులు జైల్లో పెట్టారని, మరి అంతకంటే పెద్ద అక్రమాలకు పాల్పడుతున్న మంత్రి సంస్థపై చర్యలు ఎందుకు లేవని ప్రశ్నించారు. "అధికార పక్షానికి ఒక న్యాయం, ప్రతిపక్షానికి మరో న్యాయమా?" అని మండిపడ్డారు. తన ట్వీట్లపై మంత్రి పొంగులేటి 'మొరిగే కుక్కలు' అంటూ చేసిన వ్యాఖ్యలను హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. అక్కడ కాంగ్రెస్ జెండాలు ఉన్న ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, అది కచ్చితంగా పొంగులేటి సంస్థేనని స్పష్టం చేశారు. ఆయన మంత్రి పదవిలో ఉంటే విచారణ నిష్పక్షపాతంగా జరగదని, అందుకే వెంటనే రాజీనామా చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రభుత్వానికి ఒక అల్టిమేటం జారీ చేశారు. "నేను చెప్పేవి అబద్ధాలైతే నన్ను ఉరి తీయండి లేదా ఎమ్మెల్యే పదవి నుంచి సస్పెండ్ చేయండి. ఒకవేళ నేను చెప్పేవి నిజాలైతే మాత్రం వెంటనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి" అని సంచలన ప్రకటన చేశారు. ఈ సవాల్‌తో అసెంబ్లీలో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.

# అమరావతికి చట్టబద్ధత.. ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో బిల్లు..

మొదటి పేజి తరువాయి

రాజధానిపై ఎంత చిత్తశుద్ధి ఉందో ఈ వైఖరితోనే అర్థమవుతోందని విమర్శించారు. వైసీపీలో సజ్జల రామకృష్ణారెడ్డి పాత్ర ఏమిటో, ఆయన జ్ఞానం ఎంతో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. పాదయాత్ర ద్వారా చంద్రబాబు గారికి 'సినిమా చూపిస్తా' అని వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలను లోకేశ్ చమత్కరించారు. "గత ఎన్నికల్లో ప్రజలు జగన్‌కు చూపించిన బ్లాక్‌బస్టర్ సినిమా (11 సీట్లు) ఇంకా సరిపోలేదేమో.. ఆయన ఇప్పుడు చూపిస్తానంటున్న సినిమా 11 రోజులు కూడా ఆడదు" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజలు మరోసారి 'తుగ్లక్' చర్యలను చూసేందుకు సిద్ధంగా లేరని, అమరావతి తీర్మానాన్ని రాష్ట్రమంతా హర్షిస్తోందని చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం ఈ రాత్రికి నేరుగా ఢిల్లీకి వెళుతుందని లోకేశ్ తెలిపారు. ఏప్రిల్ 1న కేంద్ర కేబినెట్ భేటీలో ఈ బిల్లుకు ఆమోదం లభించే అవకాశం ఉందని... ఏప్రిల్ 2న ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లును ప్రవేశపెట్టనున్నారని వెల్లడించారు. అసెంబ్లీకి రాకుండా తప్పించుకున్న వైసీపీ నేతలు, ఏప్రిల్ 2న పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు అక్కడైనా తమ వైఖరిని స్పష్టం చేస్తారా? లేక అక్కడ కూడా ముఖం చాటేస్తారా? అని లోకేశ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయాలే ముఖ్యమనుకునే వారికి పార్లమెంట్ వేదికగా సమాధానం లభిస్తుందని ఆయన అన్నారు.

### అమరావతి చట్టబద్ధతను స్వాగతిస్తూనే...
## ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించిన షర్మిల

అమరావతి: అమరావతిని చట్టబద్ధ రాజధానిగా గుర్తించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడాన్ని రాష్ట్ర వైసీపీ చీఫ్ షర్మిల స్వాగతించారు. ఇదే సమయంలో కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఆమె ప్రశ్నలు కురిపించారు. "కేవలం గెజిట్ నోటిఫికేషన్‌లో పేరు ఉంటే సరిపోతుందా? రాజధాని నిర్మాణానికి కావాల్సిన లక్ష కోట్ల నిధులు ఎక్కడి నుంచి వస్తాయి?" అని ఆమె నిలదీశారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల స్పష్టం చేశారు. సెక్షన్ 94(3ఎ) ప్రకారం కేంద్రం ఎంత ఖర్చయినా భరించాల్సి ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మర్చిపోయిందా..? అని ప్రశ్నించారు. రాజధాని కోసం కేంద్రం ఇస్తున్న అప్పులను 'ముష్టి'గా అభివర్ణించారు. హక్కుగా రావాల్సిన నిధుల కోసం అసెంబ్లీలో ఎందుకు తీర్మానం చేయడం లేదని ఆమె నిలదీశారు. ప్రధాని మోదీ గతంలో అమరావతికి 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి' ఇచ్చారు... బీజేపీ ఇస్తున్న అరకొర సాయంతోనే రాజీపడదామా? అని ఆమె ఘాటుగా విమర్శించారు. నిధులు అడగకుండా కేవలం చట్టబద్ధత పేరుతో కాలక్షేపం చేస్తూ రాజధాని నిర్మాణ భారాన్ని ఏపీ ప్రజల నెత్తిపై వేయడం సరైంది కాదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ భవిష్యత్తులో జగన్ వంటి వారు వచ్చినా రాజధాని మారకుండా ఉండేందుకు ఉపయోగపడవచ్చు కానీ, నిధులు లేకుండా అమరావతి కల సాకారం కాదని షర్మిల స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తాను సంధిస్తున్న ఈ ప్రశ్నలకు కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుంది

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కవిత పార్టీపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరికైనా పార్టీ పెట్టుకునే హక్కు ఉంటుందని... అది వారి వ్యక్తిగత, రాజకీయ స్వేచ్ఛకు సంబంధించిందని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయాల్లో రాబోయే కొత్త సమీకరణాలకు ఇది సంకేతమని అన్నారు. కొత్త పార్టీ పెట్టాలనే కవిత ఆలోచనను తాము స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆయన విరుచుకుపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వైఫల్యానికి కేసీఆరే ప్రధాన కారణమని బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. "కాళేశ్వరానికి కేసీఆర్ అతిపెద్ద ఇంజనీర్. టోపీ పెట్టుకుని మరీ ఆయనే దీనిని డిజైన్ చేశారు" అంటూ ఎద్దేవా చేశారు. ఆయన తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్లే ప్రాజెక్టు కుంగిపోయిందని, వేల కోట్ల ప్రజాధనం వృథా అయిందని మండిపడ్డారు. ఈ పాపమంతా గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపయోగిస్తున్న భాష తెలంగాణ సమాజం తలదించుకునేలా ఉందని బండి సంజయ్ మండిపడ్డారు. ప్రధాని మోదీపై విమర్శలు చేసే క్రమంలో రేవంత్ స్థాయి దిగజారి మాట్లాడుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై చర్యలు తీసుకోవడంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం"

అమరావతి: రాష్ట్ర విభజన జరిగిన కొత్తలో చంద్రబాబును కలిసినప్పుడు, "టెంట్ వేసుకునైనా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేద్దాం" అని ఆయన అన్న మాటలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు. అనుభవజ్ఞుడైన నేత చేతిలో రాష్ట్రం ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందనే ఉద్దేశంతోనే, 2014లో ఎటువంటి షరతులు లేకుండా తాను మద్దతు ఇచ్చానని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు ఒక బలమైన ఆశావాదిలా పనిచేశారని కొనియాడారు. సాధారణంగా భూసేకరణ అంటే ఎన్నో గొడవలు, అడ్డంకులు ఉంటాయని, కానీ అమరావతి కోసం రైతులు ఎటువంటి గొడవలు లేకుండా స్వచ్ఛందంగా భూములివ్వడం ఒక గొప్ప విషయమని పవన్ పేర్కొన్నారు. రాజధాని కోసం భూములిచ్చిన వారందరికీ న్యాయం చేసేలా అప్పట్లోనే అడుగులు పడ్డాయని ఆయన వివరించారు. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత అమరావతిపై అభాండాలు వేశారని, రాజధాని మహిళా రైతులను రోడ్లపై దారుణంగా కొట్టారని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఎప్పుడూ ఇల్లు వదిలి బయటకు రాని ఆడవాళ్లు సైతం రాజధాని కోసం రోడ్డుపైకి వచ్చి పోరాడాల్సిన దుస్థితి కల్పించారని మండిపడ్డారు. గత పాలనలో చట్టసభల్లో దాడులు జరిగాయని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకే రక్షణ లేని 'యుద్ధ వాతావరణం' ఉండేదని ఆయన గుర్తుచేశారు. రాష్ట్రాన్ని విభజించినప్పుడు కాంగ్రెస్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, దాని వల్లే ఇప్పటికీ రాజధాని కోసం కొట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పవన్ విమర్శించారు. "తెలంగాణ, ఆంధ్ర వేర్వేరు అనే భావన మాకు ఎప్పుడూ లేదు.. మా దృష్టిలో తెలుగు నేల ఒక్కటే" అని ఆయన ప్రకటించారు. అమరావతికి కల్పిస్తున్న ఈ చట్టబద్ధత భవిష్యత్తు తరాలకు ఒక భరోసా అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నోయిడా వెళితే ప్రధాని పదవి పోతుందని నాతో చెప్పారు: నరేంద్ర మోదీ

ఢిల్లీ: సమాజ్‌వాది పార్టీ నేతలు మూఢనమ్మకాలు, పిరికితనంతో నోయిడాను గాలికి వదిలేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో అధికారంలో ఉన్నవారు తమ పదవులను కోల్పోతామనే భయంతో నోయిడాకు రావడమే మానేశారని ఆరోపించారు. సమాజ్‌వాది పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తాను ఇక్కడకు రావాలని అనుకున్నానని, ఈ నిర్ణయంతో నాటి ముఖ్యమంత్రి ఆందోళనకు గురయ్యారని అన్నారు. "మోదీ గారూ, నోయిడాకు వెళ్లవద్దు, మీరు ఈ మధ్యనే ప్రధాని అయ్యారు" అని ఆయన తనను హెచ్చరించారని చెప్పారు. నోయిడాకు ఆయన రాకపోగా, తనను కూడా రావొద్దని సూచించారని తెలిపారు. తాను మాత్రం కచ్చితంగా వెళతానని ఆ ముఖ్యమంత్రికి స్పష్టంగా చెప్పానని తెలిపారు. నోయిడా ప్రజల ఆశీర్వాదం కోసం వెళతానని, అది సుదీర్ఘకాలం దేశానికి సేవ చేసే అవకాశాన్ని ఇస్తుందని భావిస్తున్నానని ఆయనతో చెప్పినట్లు వెల్లడించారు. ఒకప్పుడు రాజకీయ నాయకులు ఈ నగరాన్ని వదిలేశారని, కానీ ఇప్పుడు ప్రపంచస్థాయి నేతలను ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ఈ నగరం ఈరోజు దేశానికి గర్వకారణంగా నిలిచిందని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్నవారు నోయిడాలో పర్యటిస్తే వారికి అపశకునంగా మారుతుందనే నమ్మకం చాలాకాలంగా ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ పై వ్యాఖ్యలు చేశారు. 1988 నుంచి ఈ నగరంలో పర్యటించిన పలువురు ముఖ్యమంత్రులు ఆ తర్వాత వివిధ కారణాలతో పదవులకు దూరమయ్యారు. దీనితో నోయిడాకు వెళ్లడానికి రాజకీయ ప్రముఖులు ఆసక్తి కనబరచరు. అయితే యోగి ఆదిత్యనాథ్ తాను ముఖ్యమంత్రి అయ్యాక పలుమార్లు నోయిడాలో పర్యటించారు.

## నేపాల్ నూతన ప్రధాని బాలెన్ షా ప్రకంపనలు... మాజీ ప్రధాని ఓలీ అరెస్ట్

నేపాల్: నేపాల్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నూతన ప్రధాని బాలెన్ షా వచ్చీరావడంతోనే విపక్ష నేతలను టార్గెట్ చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని, ప్రధాన ప్రతిపక్ష నేత కేపీ శర్మ ఓలీని పోలీసులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. గతేడాది సెప్టెంబరులో జరిగిన 'జెన్-జీ' యువత ఉద్యమాన్ని అణచివేసిన ఘటనకు సంబంధించిన నరహత్య కేసులో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ అరెస్ట్‌తో రాజధాని ఖాట్మండూ వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. ఓలీతో పాటు మాజీ హోంమంత్రి రమేశ్ లేఖక్‌ను కూడా భక్తపూర్ జిల్లాలోని వారి నివాసాల నుంచి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అనంతరం ఓలీ అస్వస్థతకు గురికావడంతో, ఆయనను ఖాట్మండూలోని ఓ మెడికల్ కాలేజీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఓలీ అరెస్ట్‌ను నిరసిస్తూ ఆయన నేతృత్వంలోని కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (యూఎంఎల్) కార్యకర్తలు ఖాట్మండూలో ఆందోళనలు చేపట్టారు. పలుచోట్ల టైర్లు కాల్చి, విచారణ కమిషన్ నివేదిక ప్రతులను దహనం చేశారు. నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణలు జరిగాయి. శుక్రవారం కొలువుదీరిన ప్రధాని బాలేంద్ర షా నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం తన తొలి కేబినెట్ సమావేశంలోనే విచారణ కమిషన్ నివేదికను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ అరెస్టులు కక్షపూరితమైనవని, చట్టవిరుద్ధమని యూఎంఎల్ పార్టీ ఖండించింది. సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి నేతృత్వంలో ఉన్నతస్థాయి విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. ఇదిలా ఉండగా, ఓలీ అరెస్ట్‌ను నేపాల్ మాజీ అధ్యక్షురాలు బిద్యాదేవి భండారీ 'అవివేక నిర్ణయం'గా అభివర్ణించారు. ఈ చర్య దీర్ఘకాలిక పరిణామాలకు దారితీయవచ్చని, దేశంలో అస్థిరత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అధ్యయనం, న్యాయ ప్రక్రియ లేకుండా నివేదికను అమలు చేయడం ప్రజాస్వామ్య విలువలకే విఘాతమని ఆమె ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఇద్దరు సైబర్ నేరస్తులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఆన్లైన్ లో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 2 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ఇద్దరు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర ప్రదేశ్ లోని వెస్ట్ గోదావరి జిల్లా, తణుకు పట్టణంలో అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన వ్యాపార వేత్త కి వాట్సాప్ లో పరిచయమైన వ్యక్తులు ఆన్లైన్ లో ఎఫ్ ఎక్స్ పిఆర్ ఓ కంపెనీలో ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 2 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను 7 లక్షలు రూపాయిలు అక్కౌంట్ కి వెళ్ళిన అక్కౌంట్ హోల్డర్స్ అయిన ఎండి. సాదిక్ (35సం), శ్యామ్ బాబు (21సం) లను , తణుకు లో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్, ఇన్స్పెక్టర్ కొండపర్తి నరేశ్ , ఎస్సై రశీజిత్ కుమార్ , కానిస్టేబుల్స్ వెంకట కృష్ణరావు ,కిషన్ రావు, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# నేడు ఖమ్మం లో సప్త కళల సమ్మేళనం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఫైర్ ప్రార్థవిక అండ్ పండు ఎంటర్టైన్మెంట్స్ వారు సమర్పించు సప్త కళల సమ్మేళనం ఈనెల 29 న ఆదివారం సమయం సాయంత్రం 6.30 నిమిషాలకు వేదిక భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం గుమ్మంలో జరుగుతుంది. అందరు ఆహ్వానితులే అని తెలిపారు. సప్త కళల సమ్మేళనం అతిథులుగా ముఖ్య అతిథిగా కురువెళ్ల ప్రవీణ్ కుమార్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు, మిత్ర గ్రూప్ చైర్మన్ సభ అధ్యక్షులు, వేల్పుల విజేత ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి, విశిష్ట అతిథులు కళాసారథి, ఖమ్మం కళాపరిషత్ అధ్యక్షులు డాక్టర్ నాగ బత్తిని రవి, వివి అప్పారావు ఖమ్మం కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వరరావు, బొమ్మ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్, గుర్రం కాంతారావు ట్రస్మ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, చెల్లా శేషగిరిరావు అధ్యక్షులు ఖమ్మం జిల్లా ప్రవేట్ జూనియర్ కళాశాలలు, యం డి జాఫర్ మతిన్ ట్రస్మా డివిజన్ అధ్యక్షులు, కాళ్ల పాపారావు తెలంగాణ ఏజెన్సీ అతిథులుగా సప్త కళలు సమ్మేళనం పాల్గొంటారు. ఈ సందర్భంగా నాగబత్తిని రవి, విజేత వేల్పుల మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రదర్శనలు బొమ్మ డాన్స్, టీవీ అండ్ సినీ ఆర్టిస్ట్ జంక్షన్ శీను, జూనియర్ చిరంజీవి డూప్ డాన్స్, డబల్ హిట్ డాన్స్, హలో మేన్ డాన్స్, స్ప్రింగ్ డాన్స్ వెరైటీ, బొమ్మ డాన్స్ అరుణ్ కుమార్ చెన్నై వారి చే సైకిల్ రిమ్ములు డాన్స్ సింగిల్ లెగ్ ప్రభు చెన్నై వారి చే ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ సంస్కృతిక సారధుల ఆటపాట ఫైర్ కుటుంబం ప్రదర్శనలు ఫైర్ మ్యాజిక్ జగ్లింగ్ రింగ్ భరతనాట్యం స్కేటింగ్ పై భరతనాట్యం ఉంటాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. అదే విధంగా ప్రేక్షక దేవుళ్ళు కవులు, కళాకారులు ప్రేక్షకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఫైర్ కుటుంబశీ ఈ సందర్భంగా కోరారు.

## నేటి సమాజంలో మిత్రమా నీవెవరు,
# అందిరివాడివా కొందరి వాడివా

కొందరి వాడివి అంటే నీవు నీ కుటుంబం, అందరివాడివంటేనీవు నీ చుట్టూ ఉన్న సమాజం, కొంతమంది తను ఎదగాలి తన కుటుంబం ఎదగాలి అనుకుంటారు ఎలాగైనాఎదగాలి అనేతావు లేకుండా సంతోషం వీరితో ఎవరికి ఏ ఇబ్బంది ఉండదు సేమ్ టైం సమాజానికి అంత ఉపయోగమూ ఉండదు పర్వాలేదు, కొంతమంది తను ఎదగాలి తను ఎదుగుతూ తనతోపాటు తనచుట్టూ ఉన్న వారు ఎదగాలి అని అనుకుంటారు ఇలాంటివారు ఈరోజుల్లో బహు అరుదు సుమా మరి కొంతమంది తను ఎదిగినా ఎదగకపోయినా ఎదుటి వారిని ఎదగకుండా చూసుకుంటారు,ఎదుటివారు ఎదిగితే వీరు తట్టుకోలేరు ఇలాంటివారు ఈరోజుల్లో కోకొల్లలు అడుగు అడుగున తగులుతారు ఇంకొంతమంది ఎవరు ఏమై పోయినా పర్వాలేదు తను మాత్రం ఎదగాలి తనే ఎదగాలి అనుకుంటారు వీరికి బంధుత్వం, స్నేహితులనే తేడాలేదు, ఎవరు ఏమైనా ఏమికాదు డోంట్ కేర్ ఎదురొచ్చారా తొక్కుకుంటూ అయినా వెళ్తారు ఇలాంటి వారితో అందరికీ ప్రమాదమేమిత్రమా నీవెవరు అందరి వాడివా కొందరివాడివా

మీ రావెళ్ళ

## త్రివేణిలో ఘనంగా 'ఎర్త్ అవర్' అవగాహన కార్యక్రమాలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: మార్చి 28 శనివారం రాత్రి 8:30 నుండి 9:30 గంటల వరకు, గంట పాటు అవసరం లేని లైట్లు, విద్యుత్ ఉపకరణాలను స్విచ్చాఫ్ చేసి 'ఎర్త్ అవర్' కార్యక్రమంలో పాల్గొనాలని, తద్వారా భూమిని పరిరక్షించాలని త్రివేణి పాఠశాల యాజమాన్యం, ఖమ్మం జిల్లా ఎన్ సిఎస్ సి కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి (పాఠశాల డైరెక్టర్)మాట్లాడుతూ c"ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ప్రతి ఏటా 'ఎర్త్ అవర్' పాటిస్తున్నారు. వాతావరణ మార్పులపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు దీనిని నిర్వహిస్తున్నారు. ఈ రోజు రాత్రి 8:30 నుండి 9:30 వరకు అందరూ స్వచ్ఛందంగా విద్యుత్ దీపాలను ఆపివేసి సహకరించాలి"అన్నారు.రాజేంద్ర ప్రసాద్ (ప్రిన్సిపాల్ ) మాట్లాడుతూ "2007లో ఆస్ట్రేలియా లోని సిడ్నీలో వరల్డ్ వైడ్ ఫండ్ ఫర్ నేచర్ (డబ్లూడబ్లూ ఎఫ్) ఆధ్వర్యంలో ఈ ఎర్త్ అవర్ ప్రారంభమైంది. అప్పటి నుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా దీనిని కొనసాగిస్తున్నారు"అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి-త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి.ఆర్.ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్

**రజిని ఆత్మహత్యయత్నం కి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి :**

**ఎన్ హెచ్ ఎం జేఏసీ స్టేట్ సెక్రటరీ ఎన్ సందీప్ డిమాండ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వైద్య, ఆరోగ్య శాఖలో మెదక్ జిల్లా వెల్దుర్తి పీహెచ్సి నందు విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ రజిని అధికారుల ఒత్తిడి, పనిభారాన్ని తట్టుకోలేక ప్రైమరీ హెల్త్ సెంటర్ లో అందుబాటులో ఉన్న షుగర్ మాత్రలు అధిక మోతాదులో వేసుకొని ఆత్మహత్యనికి పాల్పడింది ఈ ఘటనపై ఎన్ హెచ్ ఎం జేఏసీ స్టేట్ కోఆర్డినేటర్ సెక్రెటరీ ఎన్ సందీప్ స్పందిస్తూ రజిని ఆత్మహత్యాయత్నానికి కారకులైన మెడికల్ ఆఫీసర్, సంబంధిత అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపై అధిక పని భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. వేతనాలు సరైన సమయానికి అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఉద్యోగులను అధికారులు మోపుతున్న పని భారంతో మరింత మానసిక వేదనకు గురై ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులంతా ఐక్యంగా ఎన్ హెచ్ ఎం జేఏసీ తో ఉంటూ ఇలాంటి సమస్యలు ఎదురైనప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ఉద్యోగులకు బాసటగా నిలవాలని పిలుపునిచ్చారు.

# గురువును మరువని శిష్యుడు

**- అచ్చెమ్మ అత్త ముచ్చట్లు మంత్రి తుమ్మల మురిపాలు**

**- వ్యవసాయ పాఠాలు నేర్పిన చేతులకు అరుదైన గౌరవం**

**- గండుగులపల్లిలో భావోద్వేగ దృశ్యం**



ఖమ్మం,గండుగలపల్లి, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ మరువలేని ఒక మధుర ఘట్టం ఇటీవల దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో ఆవిష్కృతమైంది. తనను చిన్నతనంలో భుజాలపై మోసి, వ్యవసాయంపై మక్కువ కలిగించిన తన 'గురువు', 'అత్త' అయిన అచ్చెమ్మను మంత్రి ఆత్మీయంగా హత్తుకున్నారు.మంత్రి తుమ్మల బాల్యంలో అచ్చెమ్మ అత్త వెంట పొలాలకు వెళ్లేవారు. అప్పట్లో ఆమె వరి, పొగాకు వంటి పంటల సాగులో చూపిన మెళకువలు, ఆమె చెప్పిన వ్యవసాయ కష్టాలే తుమ్మల ని నేడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా నిలబెట్టాయి. "ఆనాడు అచ్చెమ్మ అత్త వేసిన బీజమే నేడు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టింది" అని మంత్రి ఈ సందర్భంగా గుర్తుచేసుకుని మురిసిపోయారు.

**- "నిన్ను చూడాలనిపించి వచ్చా బాబు"**

పర్యటనలో ఉన్న మంత్రిని చూడగానే, "ఏం అచ్చెమ్మ అత్త బాగున్నావా? ఏదైనా పని ఉండి వచ్చావా?" అని ఆయన అడగగా "ఏం లేదు బాబు, నిన్ను చూసి చాలా కాలమైంది. ఒక్కసారి నిన్ను చూడాలనిపించి వచ్చాను" అని ఆమె బదులిచ్చారు. ఈ మాటలతో మంత్రి భావోద్వేగానికి లోనై, ఆమెతో కాసేపు సరదాగా బాల్య ముచ్చట్లు పంచుకున్నారు.

**- వర్షంలో ప్రత్యేక శ్రద్ధ మనవడికి సూచనలు**

ఆ సమయంలో వర్షం కురుస్తుండటంతో అత్త ఆరోగ్యంపై మంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఆమె వెంట వచ్చిన మనవడిని పిలిచి, "ముసలమ్మను జాగ్రత్తగా చూసుకో వర్షం పడుతోంది కదా, బండి నిదానంగా తోలు" అని తండ్రిలాంటి బాధ్యతతో సూచించారు.ఎంతటి ఉన్నత పదవిలో ఉన్నా, తనను పెంచి పెద్ద చేసిన సామాన్య మహిళను గుర్తించి, గౌరవించిన మంత్రి తుమ్మల తీరుపై స్థానికులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. తన మూలాలను మరువని వ్యక్తిత్వం ఆయనది అని గ్రామస్థులు కొనియాడారు.

## డిగ్రీ కళాశాల లో ఎఫ్.ఆర్.ఎస్ హాజరు విధానం

ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఎస్ ఆర్ బి.జి.ఎన్ .ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు ఇకనుంచి ముఖ గుర్తింపు హాజరు ( ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానం అమలు చేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర కళాశాల విద్యా కమిషనర్ దేవసేన ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.దీనికి సంబంధించిన టీజి సీసీఈ యాప్ ను ప్లే స్టోర్ లో ఉంచారని తెలిపారు.విద్యార్థులు కళాశాల లో తమ విభాగాల అధ్యాపకులను,టీఎస్ కేసి సాంకేతికత నిపుణుల ద్వారా యాప్ సంబంధిత సహాయ సహకారాలను తీసుకోవాలని సూచించారు.2026-27 రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిగ్రీ కళాశాలలో అమలు చేయబోతున్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు అధిక హాజరు శాతాన్ని పొందే విధంగా, విధిగా కళాశాల కు హాజరు కావాల్సిఉంటుందని సూచించారు.

## ఎల్ అండ్ టీ కంపెనీ ప్యానెల్
# అడ్వకేట్ గా చార్లెస్ వినయ్




ఖమ్మం, నేటి శుభోదయ లీగల్ ::: ప్రముఖ వ్యాపార సంస్థ ఎల్ అండ్ టీ తన వ్యాపార లావాదేవీల్లో ఎదురయ్యే న్యాయపరమైన సమస్యల పరిష్కారానికి గాను ఖమ్మం జిల్లా కోర్టు న్యాయవాది చార్లెస్ వినయ్ ను నియమించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ఈ నియామకం పట్ల ఖమ్మం జిల్లా కోర్టు సీనియర్ జూనియర్ న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది చార్లెస్ వినయ్ కి అభినందనలు తెలియజేశారు. తనపై నమ్మకంతో సంస్థ తనను ప్యానెల్ అడ్వకేట్ గా నియమించినందుకు సంస్థ ప్రతినిధులకు చార్లెస్ కృతజ్ఞతలు తెలిపారు. ఇది తన కెరీర్ లో మైలు రాయి అని అభిప్రాయపడ్డారు. తనను అభినందించిన సీనియర్, జూనియర్ అడ్వకేట్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మేయర్
# పునుకొల్లు నీరజ దంపతులు



తిరుమల, ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ రామబ్రహ్మం పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దంపతులు శ్రీవారి ఆలయంలో విశేష దర్శనం పొందారు. అనంతరం దేవస్థానం పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి తమ ఆయురారోగ్యాలు, కుటుంబ శ్రేయస్సు, ఖమ్మం నగర ప్రజల సంక్షేమం కోసం స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కుమారులు పృధ్వి, మౌని చౌదరి, కొడల్లు దేవికరాణి, డాక్టర్ అనూహ్య, మనవడు వీరన్, మనమరాళ్లు రాగరత్న, పరిణ్యా సాయి తదితరులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలను నిర్వహించారు.పెళ్లి రోజు సందర్భంగా శ్రీవారి ఆశీస్సులు పొందడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించండి, సురక్షితంగా గమ్యం చేరండి
## : వైరా ఏసీపీ సారంగపాణి




ఖమ్మం, చింతకాని , నేటి శుభోదయ ::: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా గమ్యం చేరాలని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్నినివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన మూడోవ విడత "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం చింతకాని మండలం పందిళ్లపల్లి గ్రామంలో సర్పంచులు, స్థానిక ప్రజలు, వాహన డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహన డ్రైవర్లకు అఖిల



కంటి ఆసుపత్రి వైద్య బృందంతో కంటి చూపు పరీక్షలు నిర్వహించారు.అనంతరం ఏసీపీ మాట్లాడుతూ రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో ఆదర్శ జిల్లా గా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైరా సీఐ, తాసిల్దార్ బాబ్జి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్సై వీరేందర్ మండలంలోని సర్పంచులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు శ్రీమంతం గొప్ప కార్యక్రమం

**- పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శం**

**- రఘునాధపాలెం తహశీల్దార్ సంగుశ్వేత**



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: కుల మతాలకు అతీతంగా, ధనిక పేద తారతమ్యం లేకుండా రఘునాథపాలెం లోని ఆరు కేంద్రాలలోని 12 మంది గర్భిణీలకు అంగన్వాడీ కేంద్రంలో శ్రీమంతం చేయటం గొప్ప కార్యక్రమమని, ఈ గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ఆదర్శం అని తహశీల్దార్ సంగు శ్వేత అన్నారు.శనివారం రఘునాథపాలెం-3 అంగన్వాడీ కేంద్రంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా శ్రీమంత కార్యక్రమంలో పాల్గొని, గర్భిణీలకు చీర, సారె, పండ్లు, మిఠాయి అందించి ఆశీర్వదించారు.రఘునాథపాలెం సెక్టార్ సూపర్ వైజర్ బి వెంకటమ్మ అధ్యక్షతన జరిగిన శ్రీమంతాల కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ జి కృష్ణారావు,



పంచాయతీ కార్యదర్శి వెచ్చా అనురాధ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా రుక్మిణి పాల్గొని గర్భిణీలను ఆశీర్వాదం అందించి, ట్రస్ట్ సేవలను ప్రస్తుతించారు.కార్యక్రమంలో పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తో పాటు అంగన్వాడీ ఉపాధ్యాయులు షేక్ నజ్మా, జి పార్వతి, ఇ లక్ష్మి, ఎన్ ఉపవాణి, టి. కవిత, డి. ఉషారాణి, గర్భిణీల బంధువులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందుబాటులోకి భద్రగిరి మార్ట్

**-ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్.**

**-హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శుభోదయ)స్థానికుల ప్రయోజనార్థం ఎంతో దూర దృష్టితో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ కృషి తో ఏర్పాటు చేసిన భద్రగిరి మార్ట్ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శనివారం ఈ మార్టును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్ట్ లోని అటవీ ఉత్పత్తులను గవర్నర్ పరిశీలించారు. ప్రజా ఉపయోగకర అనేక అటవీ వస్తువులను ఈ మార్ట్ లో అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని, ఇవి ప్రజలకు ఎంతగానో ఉపకరిస్తాయని ఇందుకు కృషి చేసిన ఐటీడీఏ పీఓ బి.రాహుల్ ని గవర్నర్ ఈ సందర్భంగా అభినందించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గిరిజన ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ను కల్పించడంతోపాటు స్థానిక గిరిజన కుటుంబాలకు ఆర్థిక బలాన్ని అందించే సదాశయంతో ఏర్పాటు చేసిన ఈ మార్టును స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే ట్రైబల్ మ్యూజియం వంటి వినూత్న కార్యక్రమాల తో గుర్తింపు పొందిన పిఓ రాహుల్ భద్రగిరి మార్ట్ అందుబాటులోకి తేవడంతో మరో మైల్ రాయిగా నిలుస్తుందని, గిరిజనుల సాంప్రదాయ ఉత్పత్తులు, వారి ప్రతిభకు సరైన గుర్తింపు ఇవ్వడం, అలాగే వారి జీవనోపాధిని మెరుగుపరచడం లక్ష్యంగా ఈ మార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, భద్రాచలం ప్రజలు గిరిజన ఉత్పత్తులను కొనుగోలు చేసి, గిరిజన ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలు, గిరిజన రైతులకు ఆర్థికంగా చేయూత అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ మరియు ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలోకి భారీగా చేరికలు: పాండురంగారెడ్డి

**రాష్ట్రంలో రాజకీయ శూన్యతను పూరిస్తున్న కవితమ్మ నాయకత్వం.**




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ జాగృతి పార్టీ బలోపేతమే లక్ష్యంగా రంగారెడ్డి జిల్లాలో భారీగా చేరికలు జరిగాయి. శనివారం నగరం లోని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యాలయంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్,జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి సమక్షంలో, జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు కె. శివశంకర్ ఆధ్వర్యంలో చేవెళ్ళ మరియు కల్వకుర్తి నియోజకవర్గాలకు చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 100 మందికి పైగా ముఖ్య నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతిలో చేరారు.తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు రూప్ సింగ్, రాష్ర అధికార ప్రతినిధి నల్లమల్ల శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శులు దూకుంట్ల నరేష్, వరలక్ష్మి, శ్రీనివాస్ తదితర నేతలు కొత్తగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ:రాజకీయ ప్రత్యామ్నాయం: ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఒక కీలకమైన సంధిదశలో ఉందని, ప్రజలు ఆశిస్తున్న అభ్యుదయకరమైన నాయకత్వాన్ని అందించేందుకు కల్వకుంట్ల కవితమ్మ నాయకత్వంలోని 'తెలంగాణ జాగృతి' సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఉద్యమ కాలం నుండి తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేయడంలో కవితమ్మ గారు పోషించిన పాత్ర అసామాన్యమైనదని, ఇప్పుడు అదే స్ఫూర్తితో ఒక బలమైన రాజకీయ ప్రత్యామ్నాయంగా ఈ పార్టీ ఎదుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని, యువత, మహిళలు, మరియు బడుగు బలహీన వర్గాలకు ఈ ప్రయాణం ఒక పెద్ద భరోసా అని ఆయన అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత రాజకీయ గందరగోళానికి తెరదించి, ప్రగతిశీల మార్గంలో తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా అడుగులు వేయబోతున్నట్లు వెల్లడించారు. పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు. సంగేరి నగేష్, పుట్నాల పరమేష్ గౌడ్, గుణాల మాధవ రెడ్డి, గౌరవ్ కుమార్, గౌరవ్ మల్లేష్, తుమ్మలూరు అంజయ్య, గోల రాజు, వీరేష్, సంజీవ రెడ్డి, నగేష్, షణ్ముఖ్ కుమార్, విశాల్, శివరామకృష్ణ రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఆనంద్, తదితర ముఖ్య నేతలు ఉన్నారు అని కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పత్రిక విలేకరులకు తెలియజేశారు


# హిందువుల ఆరాధ్యదైవం శ్రీరామ చంద్రమూర్తి సర్పంచ్ తుమ్మటి అండలు కృష్ణ యాదవ్

### తుమ్మలూరు గ్రామంలో శుక్రవారం రాత్రి శ్రీరామచంద్రుల కళ్యాణ మహోత్సవం



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 28)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ తుమ్మేటి ఆండాలు కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక కనుల పండుగలా వైభవంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి ఉప్పసర్పంచ్ సంఘ రెడ్డి. ఎంపీటీసీ రామ్ రెడ్డి సునీత మాజీ సర్పంచులుకడారి జంగయ్య యాదవ్ గంట నర్సిరెడ్డి గట్ట గళ్ళ శాంతమ్మ మాజీ ఉపసర్పంచ్లు తోకల దర్శన్ గౌడ్ గంటవెంకట్రెడ్డి పులిగిల్ల గోవర్ధన్ చారి కటికల శ్రీహరి ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి చిన్న రెడ్డి మహేందర్ రెడ్డి గ్రామ వార్డ్ సభ్యులు శివకుమార్ రాజేశ్వరి సబిత గుమ్మల్ల పాపిరెడ్డి ఏనుగుల కర్ణాకర్ మహమ్మద్ చోటు జ్యోతి సునీత పెద్దలు.నాయకులు. మహిళా తల్లులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ సహాయంతో బాధిత కుటుంబానికి ఆర్థిక భరోసా



మల్కాజ్గిరి, మార్చి 28:డివిజన్ పరిధిలోని పీవీఎన్ కాలనీకి చెందిన డి. వెంకటేష్ అనారోగ్యంతో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 1,75,000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.స్థానిక మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్‌కుమార్ ఈ విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన చొరవతో ఆర్థిక సహాయం మంజూరైంది. అనంతరం ప్రేమ్‌కుమార్ బాధితుని నివాసానికి వెళ్లి చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సహాయం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బాబు, సత్యనారాయణ, సంపత్‌రావు, కిషోర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలోని బుర్హాన్ పురం లోని శ్రీ భక్త ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా శ్రీరామనవమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 50వ డివిజన్ కార్పొరేటర్ ఆలయ చైర్మన్ రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమాలు చేపట్టారు. శుక్రవారం స్వామివారికి అభిషేక కార్యక్రమం తదనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సాయంత్రం సమయంలో కోలాటం, మేళతాళాలతో స్వామి వారి ఊరేగింపు చేశారు. రాష్ట్ర యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ హాజరయ్యారు. శనివారం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఖమ్మం కార్పొరేషన్ అధ్యక్షులు , మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్ కమర్తపు మురళి ప్రారంభించారు. సుమారు 3000 మందికి పైగా హాజరయ్యారు. కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో 51వ డివిజన్ కార్పొరేటర్ రమా వీరభద్రం, పుర ప్రముఖులు, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాస్టర్ల సంక్షేమమే క్రిస్టియన్ సొసైటీ ప్రధాన ధ్యేయం

- పాత కమిటీ రద్దు.. నూతన కమిటీ ఎన్నిక
- వరంగల్ క్రిస్టియన్ సొసైటీ చైర్మన్ దీన్ దయాల్




వరంగల్ ప్రతినిధి : మార్చి 28 నేటి శుభోదయ:వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలోని చిన్న సంఘాల పాస్టర్ల సంక్షేమమే ధ్యేయంగా వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పనిచేస్తుందని సొసైటీ చైర్మన్ సరిగొమ్ముల దీన్ దయాల్ అన్నారు. శనివారం వరంగల్ నగరంలోని చింతల్ లోగల సిఎస్ఐ చర్చిలో వరంగల్ క్రిస్టియన్ సొసైటీ పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా సొసైటీ చైర్మన్ దీన్ దయాల్ మాట్లాడుతూ ఇటీవల ఒకరిద్దరూ వ్యక్తులు సొసైటీ కోర్ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన నూతన కమిటీ చెల్లదన్నారు. శనివారం క్రిస్టియన్ సొసైటీ కోర్ కమిటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఖిలా వరంగల్, వరంగల్ మండల పరిధిలోని పాస్టర్లు, వివిధ సంఘాల ప్రతినిధుల సమక్షం

## హెల్త్ క్యాంప్ లను సద్వినియోగం చేసుకోవాలి

- ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హుస్సేన్
- కీర్తి నగర్ లో మెగా ఉచిత వైద్య శిబిరం



వరంగల్ ప్రతినిధి : మార్చి 28 నేటి శుభోదయ : వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత హెల్త్ క్యాంప్ లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కీర్తి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. శనివారం గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పిల్లల, స్త్రీల, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, కంటి దంత వైద్య నిపుణులతో నిర్వహించిన వైద్య శిబిరంలో 150 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం మాస్ మీడియా జిల్లా ఉప అధికారి ఈదురు అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రజా పాలన పట్టణ ప్రణాళికలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న స్పెషల్ క్యాంపుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వైద్య సేవలు పొందాలన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవిద్య, డాక్టర్ ప్రియాంక మేధా డాక్టర్ తేజశ్రీ డాక్టర్ అర్చన డాక్టర్ సునీత డాక్టర్ వంశీ కిషోర్ ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్ వైకుంఠం ఎమ్ ఎన్ ఓ చిరంజీవి, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏప్రిల్ చివరి వరకు సాగర్ జలాలు విడుదల చేయాలి

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్
- సాదబైనమా దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలి
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు
- బడ్జెట్ లో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు కేటాయింపులు పెంచాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు




వైరా, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న పంటలకు ఏప్రియల్ చివరి వరకు సాగర్ జలాలు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్ లో వాసిరెడ్డి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో సుదర్శన్ రావు మాట్లాడుతూ అనేక మండలాల్లో వరి పంట ఏప్రిల్ చివరి వరకు ఉండే అవకాశం ఉంది అని అన్నారు , పంటలు దెబ్బతిన్న కుండా ఏప్రియల్ చివరి వరకు సాగర్ జలాలు విడుదల చేయాలని కోరారు, అఖిల భారత కిసాన్ సభ 90 ఆవిర్భావ దినోత్సవం రైతులు భాగస్వామ్యం తో ఘనంగా నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ భూ భారతి లో సాధాబైనమా దరఖాస్తులు పరిష్కారించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులకు మద్దతు ధర అందక క్వింటాళ్లకు ఏడు, ఎనిమిది వందల రూపాయలు నష్టపోతున్నారు అని,మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వరి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏడు లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయాలి అని అందుకు బడ్జెట్ లో ప్రతిపాదన చేసిన 336 కోట్ల రూపాయలు సవరణ చేసి 9 వేల కోట్ల రూపాయలు కు పెంచాలని కోరారు. రేషన్ కార్డు తో సంబంధం లేకుండా ఇందిరమ్మ జీవన కుటుంబ భీమా పథకం అందరికీ వర్తింపు చేయాలని డిమాండ్ చేశారు, వ్యవసాయ రంగం కు బడ్జెట్ లో కోత పెట్టడం సరికాదన్నారు, రైతు భరోసా నిధులు విడదల వారిగా పేరుతో కోత పెట్టడానికి ప్రభుత్వం కుట్రలు చేస్తుంది అని రైతులు భయ ఆందోళన చెందుతున్నారు అని ప్రభుత్వం రైతులో ఉన్న ఆందోళన తొలిగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కర్ రావు, దుగ్గి కృష్ణ, రచ్చా నరసింహారావు, ఎస్ కె మీరా,సహాయ కార్యదర్శులు బండి రమేష్,బిక్కసాని గంగాధర్, గోడవర్తి నాగేశ్వరరావు, శీలం పకీరమ్మ,మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి రావుల రాజబాబు, గుద్దూరి ఉమ, మల్లెంపాటి రామారావు, బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, వజ్జా రామారావు, తూళ్లూరు రమేష్, కొమ్మినేని నాగేశ్వరరావు, ముదిగొండ అంజయ్య,యనమద్ది రామకృష్ణ, నల్లమోతు మోహన్ రావు, ఐనాల రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

### రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం

### ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శుభోదయ)దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశం లో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయం లో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు. పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం ఎమొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు. శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు.ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, _తులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.

గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.




# రోష్ని శిక్షణతో మహిళల జీవితాల్లో వెలుగు 102 మందికి సర్టిఫికెట్లు




శామీర్‌పేట, మార్చి 28: మహిళల సాధికారతకు అంకితమైన రోష్ని స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ మరో విజయగాథను నమోదు చేసుకుందని సంస్థ వ్యవస్థాపకుడు, చైర్మన్ డి.ఆర్. రాగ్ల్యాండ్ పేర్కొన్నారు. శనివారం అయన నేతృత్వంలో శామీర్ పేట లోని రోషిని స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో 102 మంది మహిళలు వివిధ వృత్తి కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికెట్లు అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో ప్రారంభమైన ఈ సంస్థ ఇప్పటివరకు 600 మందికి పైగా మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ మెద్చల్‌మల్కాజిగిరి జిల్లాలో ప్రత్యేక గుర్తింపును సంపాదించిందని పేర్కొన్నారు . మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం, సమాజం బలపడుతుందని, ప్రతి మహిళ స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు.ఈ శిక్షణలో కంప్యూటర్ అప్లికేషన్స్, టైలరింగ్ & ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సుల్లో మహిళలు ప్రావీణ్యం సాధించారన్నారు.తుర్కపల్లి, అలియాబాద్, పూడూరు, మలక్‌పేట్, జగన్ గూడ, కేశవరాం, పెద్దమ్మ కాలనీ, శామీర్‌పేట్, తుముకుంట, బాబాగూడ, బొమ్మరాసిపేట్, ఉద్దమర్రి , పొన్నాల్ తదితర ప్రాంతాలకు చెందిన మహిళలు ఇందులో శిక్షణ పొందారని తెలిపారు.అమన్ ఎన్జీఓ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మెద్చల్‌మల్కాజిగిరి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు రామ్ మోహన్ రావు మాట్లాడుతూ, మహిళలు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే జీవితంలో ఎదగడం సులభమవుతుందని అన్నారు. పాస్టర్ షిబు పరయిల్ మాట్లాడుతూ, మహిళల ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇలాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ప్రతి ఒక్క మనసులో ఏదో ఒకటి నైపుణ్యం ఉంటుందని అది వెలికి తీసి ముందుకు వెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు.డా. రుబెల్లా రాగ్ల్యాండ్ మాట్లాడుతూ, మహిళలు తమలోని ప్రతిభను గుర్తించి స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో మార్పు రావాలంటే మహిళలు ముందుండాలని ఆమె అన్నారు.కార్యక్రమం ముగింపులో శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి, ఉద్యోగ అవకాశాలు పొందడం, స్వయం ఉపాధి ప్రారంభించడం ద్వారా జీవితంలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు సాలమన్, ట్రాన్స్లేటర్ విన్సెంట్,టీచర్లు,ఇన్సిట్యూట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## విద్యార్థుల కోసం స్వచ్ఛజల బహుమతి

# యువ దాతల గొప్ప మనసు



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలంలోని నిర్దవెల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు యువ దాతలు చలసాని ప్రతీక, చలసాని హన్సిక ముందుకు వచ్చి వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. "ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తూ వారు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం.గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఈ రోజు ఉదయం ఘనంగా నిర్వహించబడింది. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుభ్రమైన తాగునీరు అందించడం ద్వారా వారి ఆరోగ్యానికి మేలు జరుగుతుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేకపోయినా పాఠశాలకు సేవ చేయాలనే మంచి మనసుతో ముందుకు రావడం యువ దాతల గొప్పతనమని గ్రామస్థులు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సపుర అమేర్, వార్డ్ సభ్యులు చంద్రయ్య, చెన్నయ్య, మోహిజ్ ఖాన్, జంగేష్, విజయ్, మధు, జంగయ్య, ఖాజా పాషా, దిద్దెల ముత్యాలు, శివకుమార్, రాజేందర్, శివ, బద్రుద్దీన్, వాజిత్, అజహర్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు



# అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ ఎంపీ బాబురావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ నిర్మాత విశ్వజ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ ఎంపీ బాబురావుని మంగళవారం నియమించారు. ఖమ్మం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన ఉత్సవ కమిటీ సన్నాహక సమావేశంలో బాబురావుని జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ వచ్చే ఏప్రిల్ నెల 14 న తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించేటటువంటి డాక్టర్ అంబేద్కర్ మహనీయుని యొక్క వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్కరు అత్యధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ ఉత్సవాలకు ఉన్నత ప్రజాప్రతినిధులు జిల్లా ఉన్నత అధికారులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాతగా ఈ దేశంలో ప్రజలకు ఎన్నో హక్కులు కల్పించి స్వేచ్ఛ స్వాతంత్రంతో హక్కులతో జీవించే మహత్తర భాగ్యం కల్పించి రాజ్యాంగాన్ని రచించిన మహా జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకలను ఎంతో ఘనంగా జరిపేందుకు ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని చెప్పారు. మహోన్నత త్యాగశీలి భారతదేశంతో పాటు ప్రపంచాలు గర్వించదగినటువంటి మహోన్నత త్యాగమూర్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వేడుకల్లో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని వారి వేడుకలను జయప్రదం చేయాలని అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గ్రామాల్లో మండలాల్లో నియోజకవర్గాల్లో పట్టణాల్లో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించాలని బాబురావు విజ్ఞాపన చేశారు. తమకు ఉత్సవ కమిటీకి ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియామకం కావటానికి సహకరించినటువంటి జిల్లా ఉన్నత అధికారులకు, కుల సంఘాల నాయకులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## పైడిపల్లి శివారులో 'ఈవి' బస్
# చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

**-మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు**



వరంగల్ ప్రతినిధి : మార్చి 28 నేటి శుభోదయ :వరంగల్ మహానగర పాలక సంస్థ) పరిధిలోని 3వ డివిజన్ పైడిపల్లి గ్రామంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవి) ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 100'ఈవి' బస్సులు, నూతన 'ఈవి' బస్ చార్జింగ్ స్టేషన్ కోసం ఆర్టీసీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లుతూ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని వరంగల్ మండల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్ పైడిపల్లి గ్రామ సమీపంలో సుమారు 5 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, ఆ స్థలంలో నూతన 'ఈవి' చార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనివల్ల ప్రాంతీయ రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, పర్యావరణానికి అనుకూలమైన ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతుందని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గానికి 100 కొత్త 'ఈవి' బస్సులను కేటాయించాలని మంత్రి ప్రభాకర్ గౌడ్ వద్ద విజ్ఞప్తి చేశారు. ఈ బస్సుల ద్వారా ప్రజలకు మెరుగైన, ఆధునిక రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక, కొత్తగా ఏర్పాటు చేయనున్న బస్ స్టేషన్ మరియు'ఈవి'బస్సుల నిర్వహణలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే నాగరాజు స్పష్టం చేశారు. ఆర్టీసీ సంస్థలో స్థానికులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు....

# మానవసేవే మాధవసేవ

**ఖేడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్**



నారాయణఖేడ్ మార్చి 28 నేటి శుభోదయ ప్రతినిధి:సమాజ హితం కాంక్షించి సమస్త ప్రాణుల సంరక్షణ ధ్యేయంగా నిరంతర సేవా కార్యక్రమాలతో ముందుండాలని నారాయణఖేడ్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్ అన్నారు. శనివారం నాడు నెట్ డాటా డైరెక్టర్ తిప్పరాజు ప్రసాద్ సహకారంతో ఆర్థిక అవసరాలు ఉన్న దుర్గ భవానికి నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, విద్యా సామాగ్రి, క్రీడా సామాగ్రి , రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి చికిత్సలు ఇలా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ఇంచార్జ్ హెచ్ఎం రాజశేఖర్, జోన్ చైర్మన్ రాజ్ కుమార్ , సభ్యులు చంద్రశేఖర్ ఆచార్య , జైపాల్ రెడ్డి, దన్ సింగ్ (ఉపాధ్యాయులు),హమీద్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖేడ్ లో వందరోజుల ప్రణాళికలు భాగంగా ఇంటింటికి ప్రజా పాలన ప్రచారం




నారాయణఖేడ్ మార్చి 28 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ పట్టణంలోని 5,14 వ వార్డులో వందరోజుల ప్రణాళికలో భాగంగా శనివారం నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్ ఖేడ్ మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ టిఎంసి అనిత మహిళా సంఘాల గ్రూపులు కలిసి ప్రజా పనుల ప్రగతిపై ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు వంద రోజుల ప్రవళికలు రోజువారీగా ఏ కార్యక్రమాలు చేపట్టాలని విధంగా యాక్షన్ ప్లాన్ తయారు చేస్తూ మున్సిపాలిటీ అధికారులు వార్డుల వారీగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఖేడ్ పట్టణ ప్రజలు వాసులందరూ మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.

# భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి ప్రధాత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**- తుమ్మల అభివృద్ధి బాట, మన్యం ప్రగతి బాట**


**- రహదారులు బ్రిడ్జిల నిర్మాణంతో ఏజెన్సీ వెలుగు చుక్కగా నిలిచిన తుమ్మల**

**- ఏజెన్సీ ఆదివాసులను రహదారులతో నాగరికతవైపు నడిపించిన తుమ్మల**

**గోదావరి శబరి నదులపై హై లెవల్ బ్రిడ్జిలతో ఐకాన్ గా నిలిచిన తుమ్మల**

**తాలిపేరు వద్ద బ్రిడ్జితో చర్ల వెంకటాపురం వాజేడు మండలాలను భద్రాద్రితో అనుసంధానం**

**కూనవరం వద్ద శబరి గోదావరి సంగమ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణంతో చరిత్రలో నిలిచిన తుమ్మల**



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: నాడు తెలుగుదేశం హాయాంలో ఎన్టీఆర్ చంద్రబాబు క్యాబినెట్ లో భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి పాటుపడ్డ తుమ్మల నాగేశ్వరరావు. గతంలో కేసీఆర్ క్యాబినెట్ లో,ప్రస్తుతం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో భద్రాద్రి నీ ప్రగతి బాట పట్టించిన మహర్షి తుమ్మల. భద్రాద్రి ఏజెన్సీతో ఒడిషా, ఛత్తీస్ ఘడ్ మహారాష్ట్ర తో జాతీయ రహదారులకు నాంది పలికారు. మానవ వికాసం గ్రామీణాభివృద్ధి ఉద్దేశించి రహదారులతోనే సాధ్యం అని నమ్మిన మంత్రి తుమ్మల. ఏజెన్సీ ప్రాంతం ఎక్కడైనా ఏజెన్సీలో ఆదివాసులు విద్యా వైద్యం అందక ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు దక్కక, అభివృద్ధికి ఆమడదూరంలో, నాగరిక సమాజానికి దూరంగా బతుకుతున్న అభాగ్యులు. ఆకలేస్తే దుంపలు రోగమొస్తే చెట్ల పసర్లు,జాతరొస్తే జీలుగ కల్లు కష్టమొచ్చినా సంతోషమైనా ఆ అడవే అమ్మ వారికి. అదంతా ఏజెన్సీ లో కనపడే దుర్భర జీవన పరిస్థితులు. కానీ తరతరాలుగా హరిఘోష పడుతున్న అడవిబిడ్డల తలరాత మార్చాలను కుండు ఓ ప్రజానాయకుడు. మన్యం వాసులను నాగరిక సమాజం వైపు నడిపించాలన్నా,వారి జీవితాల్లో మార్పు రావాలన్నా మానవ వికాసం, మన్యం అభివృద్ధి కోసం రహదారుల నిర్మాణం, వాగులు నదులపై బ్రిడ్జిల నిర్మాణంతోనే సాధ్యమని, రహదారులు బ్రిడ్జిల నిర్మాణంతో ఆ ప్రజానాయకుడు అనుకున్నది సాధించగా దశాదిశ మారిన ఏజెన్సీ గా భద్రాద్రి చరిత్రలో నిలిస్తే, భద్రాద్రి ఏజెన్సీ తలరాత మార్చిన మన్యం సూర్యుడుగా మంత్రి తుమ్మల చరిత్రలో నిలిచారు. భద్రాద్రి ఏజెన్సీ తరతరాలుగా చెప్పాలంటే నాటి త్రేతాయుగం లో శ్రీరాముడు సీతమ్మ తల్లితో వనవాసం చేసిన దండకారణ్య ప్రాంతం. నాటి రోజుల్లో శ్రీరాముడికి అటవీఫలాలు నైవేద్యంగా సమర్పించిన శబరి నుంచి నేటి వరకూ ప్రిమిటివ్ ట్రైబ్స్ కు పుట్టినిల్లుగా దండకారణ్యం ఉంది. భద్రాద్రి ఏజెన్సీలో గత 40 ఏండ్లు వెనక్కి వెళితే స్వాతంత్ర్య భారతంలో ఇలాంటి వారు మన పోరుగునే అడవిలో బతుకుతున్నరంటే ఆశ్చర్యం వేసే విధంగా ఉండేది వారి జీవనవిధానం. భద్రాద్రి ఏజెన్సీలో ఆదివాసులు ముఖ్యంగా కోయలతో పాటు కొండరెడ్ల జీవన విధానం చాలా దుర్భరంగా ఉండేది. విద్యా వైద్యం లేక ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దక్కక,పౌష్టికాహారం లేక విషజర్వాలతో మన్యం మంచాన పడితే మరణమే శరణ్యం వారికి. అడవిలోనే పుట్టారు అడవిలోనే కలసిపోతున్నరు కానీ వారికి నాగరిక సమాజం లోకి రాలేని దుర్భర స్తితి. ఎందుకంటే వారి మంచిచెడులు ఆలోచించే నాయకుడు ఉండాలీ కదా. భద్రాద్రి ఏజెన్సీలో మన్యంవాసుల తలరాత మార్చడానికి ఆ భద్రాద్రి రాములోరి అంశతో పుట్టిన ఓ నాయకుడు రాజకీయాల్లో అడుగుపెట్టాక భద్రాద్రి ఏజెన్సీ తలరాత మారింది. చిన్నతనంలో కోయ గూడాల మధ్య పెరిగినోడు కదా,ఆ అడవి తల్లుల ఘోస తెల్సినోడు కదా,రాజకీయాల్లో రాగానే మంత్రి కాగానే,బుగ్గ కారులో తిరగడం కాదు,ఆర్బాటం కోసం కాదు,ప్రజాసేవ కోసం చరిత్రలో నిలవాలనుకుండు. భద్రాద్రి ఏజెన్సీ లో అడవిబిడ్డల తలరాత మార్చాలనుకుండు, మనతో సమానంగా వాళ్లు మనుషులే అని నాగరిక సమాజం గుర్తించేలా చేయాలనుకుండు,మన్యం అభివృద్ధి కి ఏదైతే చేయాలనుకుండో అది చేసి చరిత్ర పుటల్లో నిలవడమే కాదు భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి కి వెలుగుచుక్కగా మన్యం సూర్యుడిగా చరిత్రలో నిలిచారు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.

### మన్యం నాగరికతకు రహదారులే శ్రీరామరక్ష

భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, మన్యం వాసుల జీవితాల్లో మార్పులు రావాలన్నా,మన్యం నాగరికత వైపు అడుగులు వేయాలన్నా,మానవ వికాసం జరగాలన్నా రహదారులతోనే సాధ్యమని బలంగా నమ్మిండు తుమ్మల. దాంతో నాడు తెలుగుదేశం హాయంలో యన్టీఆర్ చంద్రబాబుల క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల,తన నియోజకవర్గం సత్తుపల్లి అభివృద్ధి కి కాదు ముఖ్యం,అడవిలో దుర్భర జీవితాల్లో ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపాలనుకుండు తుమ్మల. ఏ నాయకుడు కూడా తుమ్మల మాదిరి ఆలోచించి ఉండరు,వారి మనస్సు గుండె చప్పుడు తెల్సిన తుమ్మల,ఏజెన్సీ వాసుల తలరాత మార్చడం కోసం దీర్ఘకాలిక ప్రణాళిక తో ఏజెన్సీలో మారుమూల ప్రాంతాలకు రోడ్ కనెక్టికిటి కల్పించడం కోసం రహదారుల నిర్మాణం వాగులు వంకలపై బ్రిడ్జిల నిర్మాణంతో పాటు చర్ల మండలం తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం,గోదావరి శబరి నదులపై హై లెవల్ బ్రిడ్జి ల నిర్మాణంతో భద్రాద్రి ఏజెన్సీ లో తలరాత మార్చి మన్యం వాసులను నాగరిక సమాజం వైపు అడుగులు వేయించిండు తుమ్మల.

### - భద్రాచలం తో మూడు మండలాలను అనుసంధానం చేసిన తాలిపేరు బ్రిడ్జి

చర్ల మండలం తాలిపేరు వద్ద లో లెవల్ బ్రిడ్జి ఉండటంతో వానాకాలంలో లో లెవల్ బ్రిడ్జి మునిగి పోయేది. దాంతో చర్ల వెంకటాపురం వాజేడు మండలాల ప్రజలు భద్రాచలంకు రాకపోకలు ఆగిపోయేవి. బస్సులు నడిచేది కాదు,నాటు పడవల పై దాటినా ఎంతో కష్టమైన ప్రయాణం. అత్యవసర వైద్య సేవలు కావాల్సిన వారు,గర్భిణీల ఘోస చెప్పలేనిది. ప్రభుత్వ అధికారులు వానాకాలంలో చర్ల వెంకటాపురం వాజేడు లోనే ఉండిపోవాల్సి వచ్చేది. ఏజెన్సీలో విద్యా వైద్యం అందాలన్నా సర్కార్ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరాలన్నా రహదారులే కీలకంగా మారినయ్యి. ఎందుకంటే రోడ్ ఉన్నా,వాగులు వంకలు నదులపై బ్రిడ్జిలుంటే ఏజెన్సీ వాసులు మనతో సమానంగా బతికేవారు కానీ ఆ అవకాశం లేకుండా పోయింది. భద్రాద్రి ఏజెన్సీలో తరతరాలుగా రహదారుల సౌకర్యం లేక బ్రిడ్జి లు లేక ఏజెన్సీ జనం అనేక కష్టాలు పడేది. ఏజెన్సీ తలరాత మార్చాలనుకున్న తుమ్మల తాలిపేరు వద్ద హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేయడంతో గోదావరి కి వరదలు వచ్చినా హై లెవల్ బ్రిడ్జి కావడంతో భద్రాచలం నుంచి చర్ల వెంకటాపురం వాజేడు మండలాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పోయింది. మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణంతో పాటు వాగులు వంకలపై అనేక కల్వర్టులు కట్టించిండు తుమ్మల. దాంతో తరతరాలుగా బాధలుపడ్డ ఏజెన్సీ వాసులకు తుమ్మల కృషితో రోడ్లు బ్రిడ్జి ల నిర్మాణం కాగా ఏజెన్సీ ప్రాంతంలోకి విద్యా వైద్యం అందడంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఏజెన్సీ గూడాలకు చేరువయ్యినయ్యి. దేశంలోని మిగతా ఏజెన్సీ ప్రాంతాలకు భిన్నంగా భద్రాద్రి ఏజెన్సీ లో మాత్రం అభివృద్ధి చేరువైందని, మా పాలిట దేవుడిగా తుమ్మల ఎప్పటికి గుర్తుండిపోతడని ,తుమ్మల మన్యం అభివృద్ధి సూర్యుడని ఆనందం వ్యక్తం చేస్తున్నరు ఏజెన్సీ వాసులు.

### - గోదావరి పై బ్రిడ్జిల నిర్మాణంతో అంతరాష్ట్ర రాకపోకలు

వెంకటాపురం బ్రిడ్జితో తెలంగాణ మహారాష్ట్ర మధ్యప్రదేశ్ ఒడిషా కు రాకపోకలు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత కేసీఆర్ క్యాబినెట్ లో ఆర్.అండ్ బి శాఖామంత్రిగా చేరిన తుమ్మల కేసీఆర్ తో తనకున్న సానిహిత్యంతో భద్రాద్రి ఏజెన్సీ తలరాత మారడమే కాదు వారు కలలో కూడా ఊహించని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఏజెన్సీలో ప్రధానంగా ప్రవహించే గోదావరి నదిపై వెంకటాపురం వద్ద బ్రిడ్జి నిర్మాణంతో తెలంగాణతో పాటు ఐదు రాష్ట్రాల కు ఇంటర్ కనెక్ట్ బ్రిడ్జిగా నిలిచింది.

### - మిత్రుడి కిచ్చిన మాట కోసం కూనవరం బ్రిడ్జి

తుమ్మల తను చదువుకునే రోజుల్లో తన స్నేహితుడు కూనవరంలో ఉండేవాడు. తన మిత్రుని కూతురి పెండ్లి నాటికి కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేస్తనని మాట ఇచ్చిండు తుమ్మల. ఇచ్చిన మాట ప్రకారం కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేసి తన మిత్రుని కూతురి పెండ్లికి హాజరైతే కూనవరం మండలం అంతా తుమ్మల లాంటి నాయకుడు ఉండాలని తరతరాలుగా పడ్డ కష్టాలకు చరమగీతం పాడిండని ఇప్పటికీ గొప్పగా చెబుతారు. ఎందుకంటే కూనవరం వద్ద శబరి గోదావరి నదుల సంగమం వద్ద బ్రిడ్జి కట్టకముందు శబరి దాటి కూనవరం వీఆర్.పురం చింతూరు మండలాల ప్రజలు భద్రాచలం రావాలంటే హరిఘోస పడేది. చంద్రబాబు పాలనలో మంత్రి గా ఉన్న తుమ్మల కూనవరం వద్ద బ్రిడ్జి నిర్మాణం చేశాక ఇవాళ ఆ బ్రిడ్జి పై ప్రయాణం చేస్తుంటే ఓ పక్క శబరి మరోపక్క గోదారమ్మ సంగమ ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణం వల్ల ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది ఆ ప్రాంతం. ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణంతో పాటు తరతరాలుగా మా కడగండ్లు తీర్చిన తుమ్మల మా పాలిట దేవుడని కూనవరం వాసులు తమ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి ఏజెన్సీ ని నాగరికత వైపు నడిపించి,ఏజెన్సీ వాసులకు విద్యా వైద్యం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దక్కేలా చేసి,ఏజెన్సీ వాసుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత అక్షరాలా తుమ్మలదే. ఎందుకంటే భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి వైపు అడుగులు పడ్డదంటే దానికి కారణం తుమ్మల ముందుచూపే. ఏజెన్సీలో రహదారుల నిర్మాణంతో పాటు వాగులు వంకలపై నదులపై బ్రిడ్జిల నిర్మాణంతో రాకపోకలు ఉంటే,సహజంగానే గుణాత్మక మార్పులు వస్తయన్న తుమ్మల ప్రణాళికలు ఫలించినియ్యి. ఇపుడు ఏజెన్సీలో అన్ని సౌకర్యాలు ప్రతి ఆదివాసీ పల్లెకు అందు తున్నయంటే, కోయగూడాల్లో కొండరెడ్ల గుంపుల వద్ద ఏటు చూసినా తుమ్మల వల్ల వారి జీవితాల్లో పెనుమార్పులు వచ్చినయ్యి. తుమ్మల చిన్నతనంలో కోయగూడాల మధ్య పెరగడం,చిన్నతనంలో దారులు లేక పొలాల గట్ల మీద బడికి వెళ్లడానికి పడ్డ పాట్లు,అత్యవసర వైద్యం అందక కళ్లెదుటే ఆగిన గుండెలు చూసి,రాజకీయాల్లోకి వచ్చాక నేను నా కుటుంబం అనే స్వార్థానికి తావులేకుండా ,భద్రాద్రి రాముల వారి ఆశీస్సులతో పుట్టిన కారణ జన్ముడిలా నాడు యన్టీఆర్ చంద్రబాబు తర్వాత కేసీఆర్ క్యాబినెట్ లో ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్ లో మంత్రిగా ఉన్న తుమ్మల తన రాజకీయ జీవితంలోనే కాదు చరిత్రలో నిలిచేలా ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి చేసిన పనులు చరిత్ర ఎన్నటికి మరువదు. ఎంతకాలం బతికామన్నది ముఖ్యం కాదు. మంత్రిగా అధికార దర్పం అనుకోలేదు. ప్రజా సేవ కోసం ఆ రాములోరి ఆశీస్సులతో ఆ శ్రీరాముడు నడయాడిన దండకారణ్యం అభివృద్ధి కి హనుమంతుడిలా పట్టుపట్టి రోడ్ల నిర్మాణం బ్రిడ్జిల నిర్మాణంతో భద్రాద్రి ఏజెన్సీ అభివృద్ధి సూర్యుడు గా మన్యం వెలుగు చుక్కగా చరిత్రలో నిలిచారు తుమ్మల. తరతరాలుగా అడవిలోనే దుర్భర జీవితాలు గడుపుతున్న ఆదివాసుల జీవితాల్లో వెలుగులు నింపిన తుమ్మల ను తరాలు మారినా మర్చిపోలేరు. ఎందుకంటే ఆయన అడవిబిడ్డల గుండెచప్పుడు ఆయన. కోయ వాళ్ల పెద్దన్న, అడవినే నమ్ముకున్న ఆడబిడ్డలకు పెద్దన్న. తరాలు మారినా మారని జీవితాల్లో వెలుగులు నింపిన మహర్షి. రాజకీయాలంటే రాజసం కోసం కాదూ, ఆర్బాటం కోసం కాదు మిత్రమా, రాజకీయాలంటే సమాజ ప్రగతికి బాటలు వేసేలా అనాగరిక ప్రపంచంలో ఉన్న అడవిబిడ్డల జీవితాల్లో శాశ్వత మార్పుకు నాంది పల్కిన ది లెజండ్ ది గ్రేట్ లీడర్ తుమ్మల నిలువెత్తు నిదర్శనం అని చెప్పక తప్పదు మరి.

# ఏప్రిల్ 5న నవీన్ యాదవ్ తో పాటు జిల్లా యాదవ, కురుమ ప్రజాప్రతినిధులకు కు ఘన సన్మానం

**మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: అఖిల భారత యాదవ మహాసభ, గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 5 న ఆదివారం ఉదయం 10:30 కు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు, యాదవ కురుమ సర్పంచులు, ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు, రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించబడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, దుబాకుల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఇటీవల జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజా ప్రతినిధులను సన్మానించుకుంటున్నామని, తెలంగాణ రాష్ట్రంలో జనాభా పరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని, జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని, ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత, సామాజిక చైతన్యం లేకపోవడమేనని, కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. యాదవులు కురుమలు బీసీలు ఎన్నో సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నా కూడా రాజకీయంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొంటున్నారని కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని యాదవ కురుమలు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, గూదే భద్రయ్య, మల్లె బోయిన శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి చంద్రకాని గట్టయ్య చంద్రకాని రమణ, తెల్లబోయిన రమణ బట్టు కోటేశ్వరరావు, మేకల సైదులు దొంత బోయిన ఉపేందర్, బండారు ప్రభాకర్ బమ్మిడి శ్రీనివాస్,మొరి మేకల కోటయ్య మొరిమేకల నాగేశ్వరరావు, తోట అప్పారావు మేడిదల మల్లేష్, రాగం బాబురావు మల్లాది మల్లయ్య, మంద నాగేశ్వరరావు, సత్తి వెంకన్న, చింతల నరసింహారావు, ఇమ్మడి రామనాథం, కాల్వ నరసింహారావు, మేకల అశోక్, శ్రీశైలం యాదవ్, ఎర్రబోయిన నరసయ్య, వరదబోయిన నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## వడ్డేపల్లిలో వైభవంగా సీతారాముల కల్యాణం, రథోత్సవం



వడ్డేపల్లి 28 శనివారం మార్చ్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు కనులపండువగా జరిగాయి. శుక్రవారం రోజున సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించగా, అందులో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం అట్టహాసంగా సాగింది.గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ రథోత్సవంలో సీతారాములను, ఆంజనేయ స్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. యువత భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం మారుమోగింది. అనంతరం ఊరేగింపు భక్తి శ్రద్ధలతో రామాలయానికి చేరుకుంది.సాయంత్రం వేళ గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామం చల్లగా ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్ మాట్లాడుతూ వడ్డేపల్లి రామాలయ విశిష్టతను కొనియాడారు. సీతారాముల కృపతో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన దాతలకు, గ్రామ యువతకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, భక్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతం

### రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శుభోదయ),భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరఫున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

### నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శుభోదయ) :సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబందించిన టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను



సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## బి సి హాస్టల్ తనిఖీ చేసిన సర్పంచ్

### ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు దశల వారి వివరాల నమూనా ఫ్లెక్సీ ఆవిష్కరణ




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ– దమ్మపేట గ్రామ శివారు కోర్టు ప్రక్కన గల బీసీ హాస్టల్ ను శనివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు తనిఖీ చేసి పిల్లలు ఎంత మంది ఉంటున్నారని వివరాలు తెలుసుకొని, వాళ్ళకు ఉదయం అల్పాహారం ఏమి పెట్టారు అని, రాత్రి వేళ ఏ సమయాన్నికి ఆహారం అందిస్తున్నారు అని, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీటి సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేవని వార్డెన్, హెల్పర్ లను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తెలంగాణ ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లభిదారులకు ఇచ్చే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం దశల వారీగా మెటీరియల్, మేస్త్రి, లేబర్ ఛార్జీలు, వివిధ వివరాలతో కూడిన ఫ్లెక్సీ నమునా ను దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ గుడిపాటి రాము సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు.

# తెలంగాణకు 9,540 ఎంబీబీఎస్ సీట్లు

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు లోక్‌సభలో వివరాలు వెల్లడించిన కేంద్రం

### దేశవ్యాప్తంగా సీట్ల పెంపునకు చర్యలు తీసుకున్నట్లు వివరణ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలో వైద్య విద్య సీట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 9,540 ఎంబీబీఎస్ (యుజి) సీట్లు, 3,997 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నట్లు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) సమాచారం ఆధారంగా తెలిపారు.

**- దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలా**

దేశంలో మొత్తం 1,28,976 ఎంబీబీఎస్ సీట్లు, 85,839 పీజీ సీట్లు ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. వైద్య విద్యకు భారీ డిమాండ్ ఉండగా, సీట్ల పెంపుపై చర్యలు కొనసాగు తున్నాయని తెలిపింది.

నీట్ కు లక్షల్లో పోటీ 2025లో నీట్ (యుజి) కు 22,76,069 మంది నమోదు, 22,09,318 మంది హాజరు కాగా, 2026లో 22,79,724 మంది నమోదు చేసుకున్నారని వెల్లడించారు. నీట్ -పిజి 2025కు దాదాపు 2.42 లక్షల మంది హాజరైనట్లు తెలిపారు.

**- సీట్ల పెంపునకు చర్యలు**

దేశవ్యాప్తంగా కొత్త మెడికల్ కాలేజీల స్థాపనకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తం 157 కాలేజీలకు ఆమోదం లభించగా, అందులో 137 ఇప్పటికే పనిచేస్తున్నాయి. అదనంగా 83 కాలేజీలలో 4,977 ఎంబీబీఎస్, 4,058 పీజీ సీట్లు పెంపుకు ఆమోదం ఇచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రులు, పీజీ ఇన్‌స్టిట్యూట్లలో 5,000 పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లు సృష్టించే ప్రక్రి5య కొనసాగుతోందని వివరించారు.

### సీతమ్మ కళ్యాణం..రామయ్య వైభోగం

## సర్వంచ్ దేశపాగ నరసింహ

### నందు పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక ఆదివారం రోజు కన్నుల పండుగల జరిగింది హనుమాన్ టెంపుల్ వద్ద సర్పంచ్ శ్రీ దేశపాగ నర్సింహా ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్ , ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ వార్డు సభ్యులు మరియు గ్రామంలో ఉన్న పెద్దలు, చిన్నలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ దేశపాగ నర్సింహా చేతుల మీదుగా శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది పత్రిక విలేకరులకు తెలియజేయడం జరిగింది



### - కుటుంబ కలహాలతో రెండేళ్ల కుమారుడితో

## కలిసి గోదావరి నదిలో దూకిన మహిళ

### -తల్లీ,కొడుకు లను కాపాడిన స్థానిక యువకులు, డిడిఆర్ఎఫ్ బృందం




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పాల్వంచ మంచికంటి నగర్ కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం మధ్యాహ్నం సమయంలో తన రెండేళ్ల కుమారుడితో ఆత్మహత్య చేసుకోవడానికి భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే వ్యక్తి ప్రసాద్,చేపలు పట్టడానికి వెళ్ళిన ఇద్దరు యువకులు,డిడిఆర్ఎఫ్ బృందం మహిళ గోదావరి నదిలో దూకడాన్ని గమనించి వెంటనే స్పందించి అట్టి మహిళను,ఆమె రెండేళ్ల కుమారుడిని కాపాడారు.వెంటనే అంబులెన్స్ లో ఇరువురిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు వారిరువురికి చికిత్సను అందించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటం జరిగింది.తక్షణమే స్పందించి తల్లీ,కొడుకు ప్రాణాలను కాపాడిన బోటు ప్రసాద్,డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులు, ఇద్దరు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన టీజిఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, సంగారెడ్డి,



మార్చి 28 నేటి శుభోదయప్రతినిధి: క్రీడాభివృద్ధిలో భాగంగా, స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీజేఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువతలో క్రీడల పట్లఆసక్తిపెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ చై కూన వనిత సంతోష్ మాట్లాడుతూ... సుమారు పది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ స్విమ్మింగ్ పూల్ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పూల్‌ను మరమ్మతులు చేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలకు మెరుగైన క్రీడా వసతులు కల్పించడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.యువజన సంక్షేమశాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లల్లో క్రీడాస్ఫూర్తినిపెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కూడా కేటాయించినట్లు వెల్లడించారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు.స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సలర్స్ , ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

### రమావత్ లలిత తండ్రి లక్ష్మణ్ బావోజీ

### గిరిజన సాంప్రదాయంలో రథోత్సవ ఉత్సవం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 28:యాచారం మండలంలోని మాల్ గ్రామములో కనుభ శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు రామావత్ కృష్ణ బావోజీ మాట్లాడుతూ, గత 55 సంవత్సరాలుగా మా నాన్నగారి వారసత్వంగా వచ్చినందున ఈ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద స్వామి వారి కళ్యాణం జరిపించడం జరుగుతుంది అన్నారు. వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ తండ్రి జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించి సంతోషించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. రథోత్సవంలో నిర్వహణలో భాగమైన గోపి బావోజీ మాట్లాడుతూ, స్వామివారి రథోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారిని రథం మీద కూర్చోబెట్టి రథాన్ని గుడి చుట్టూ తిప్పుతూ వచ్చిన భక్తులు హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ్ హరే రామ్ అనే నామస్వరనతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ రథోత్సవాన్ని కన్నుల పండగ తిలకించి తమ సంతోషాన్ని ఎంతో సంతోషంగా గడిపారు అన్నారు. ఈ జాతర మహోత్సవానికి కడ్తాల్ మండలంలోని గిరిజన వారసులు, దేవరకొండ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన భక్తజనం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం యాచారం మండల పరిసరాల గిరిజన భక్తజనం వేణుగోపాల స్వామి జాతరలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు.

## అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలు

### - తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### - మంత్రులు కొండా సురేఖ, సీతక్క




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. అద్దె భవనాల్లో కాకుండా వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవాల్లో కొనసాగేలా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. శాసనసభ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తో కలిసి కొండా సురేఖ అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం "తొలి ముద్ద"ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. వారి ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్న ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టాం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లితో పాటు కడుపులోని శిశువు, అలాగే పుట్టిన తర్వాత పిల్లలకు ఎలాంటి పోషకాహారం అందించాలన్న అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత ఈ కార్యాచరణ చేపట్టాం అని తెలిపారు. అయితే, ప్రభుత్వం ఎంత మంచి కార్యక్రమం తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది సరిగా అమలు చేసినప్పుడే దీనికి గుర్తింపు గౌరవం లభిస్తాయి అని ఆ గురుతర బాధ్యత తరువాత మీదే అని , ఆకలి తీర్చే బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ కు ఎలాంటి కొరత లేదు

### ప్రజలు ఆందోళన చెందవద్దు:జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.





రాజేంద్రనగర్,మార్చి28(నేటి శుభోదయ):జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ కు ఎలాంటి కొరత లేదు,ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరం నందు సివిల్ సప్లై అధికారులు,గ్యాస్ ఏజెన్సీలు,పెట్రోల్ బంకుల నిర్వహకులతో జిల్లాలో గ్యాస్ పెట్రోల్,డీజిల్ సరఫరా,వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని,తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా,అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు.గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత,సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు.ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు.షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో పెట్రోల్,డీజిల్ నిల్వలు కొరత లేదని,ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కొరత ఉన్నదని సమస్యలు సృష్టించకుండా,అధిక మోతాదులో తీసుకొని ఇండ్లలో నిల్వ చేసుకోవద్దని,దాని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అవసరానికి మాత్రమే తీసుకోవాలని సూచించారు.పెట్రోల్ బంకుల నిర్వహకులు వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ వేయాలని,క్యాన్స్ లో,బాటిల్స్ లో వేయరాదని,ప్రజలకు అవగాహన కల్పించాలని,స్కూల్,ఆసుపత్రి వంటి ప్రాధాన్యత కలిగిన వాహనాలకు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని,గ్యాస్,పెట్రోల్,డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని,సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా,గ్యాస్,పెట్రోల్,డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సరఫరా సక్రమంగా కొనసాగుతోంది.కాబట్టి ప్రజలు అపోహలు,వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)చంద్రా రెడ్డి,జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి,కేషు రామ్,వ్యవసాయ శాఖ అధికారి ఉషా,గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు,పెట్రోల్ బంకుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## గ్రామ పాలనలో వార్డు నెంబర్లు కీలక పాత్ర వహించాలి

**కాల్వ కుమార్ ప్రముఖ వ్యక్తిత్వవికాస నిపుణులు**



ఇబ్రహీంపట్నం (నేటి శు భోదయ)ప్రతినిధి మార్చి 28:మంచాల మండల గ్రామీణ పరిపాలనలో సర్పంచ్ లతో పాటు ఉప సర్పంచ్,వార్డు సభ్యులు పరిపాలనలో భాగస్వాములు కావాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు కాల్వ కుమార్ పేర్కొన్నారు.మండల కేంద్రంలో వార్డు సభ్యుల శిక్షణా కార్య క్రమములో పేర్కొన్నారు. అందుకోసం గ్రామ కార్యదర్శి సహకారముతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే బాధ్యత ఎంతో ఉన్నది,అందుకుగాను ప్రతి వార్డు సభ్యుడు నైతిక విలువలను, ఆధ్యాత్మిక విలువలు పెంపొందించుకోవడంతో పాటు, రాజకీయాల పై అవగాహన పెంచుకొని గ్రామాల అభివృద్ధిలో సంపూర్ణ బాధ్యత వహించాలని అందుకోసం సాధారణ ప్రజలతో జీవనం కొనసాగిస్తూ ఉన్నత లక్ష్యాల కోసం గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఉమారాణి, టీ ఓ పి లు రాజ్ కుమార్,పర్వన్, సంపత్ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## నందికంది గ్రామంలోశ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



సదాశివపేట మార్చి 28 నేటి శు భోదయ ప్రతినిధి :మండలం నందికంది గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేకమైన ముత్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు.అనంతరం సదాశివపేట పట్టణంలో శ్రీ సీతారాములకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి ముత్యాలు సమర్పించారు. కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చింత సాయినాథ్ ని ఘనంగా సన్మానించారు.

## ఇందిరమ్మ బిల్లులు చెల్లింపులో జాప్యం రెండు నెలలు గడిచిన అందని బిల్లు

**-ఆందోళన గురవుతున్న లబ్ధిదారులు.**



నారాయణఖేడ్ మార్చి 28 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజవర్గం మనుర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న బేగరి రుక్మిణి బేకరీ నాగమణి లకు స్లాబ్ నిర్మించి రెండు నెలలు గడిచిన ఇంతవరకు అధికారులు ఇంద్రమ్మ బిల్లులు ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన గురవుతూ స్లాబు లేబుల్ ఇంటి నిర్మాణం నిలుపుకొని దిక్కుతోచని స్థితిలో ఉంటున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు మా వెనుకల స్లాబ్ లేబుల్ నిర్మించుకున్న ఇందిరమ్మ లబ్ధిదారులకు బిల్లులు వారి అకౌంట్లో వేస్తూ మాకిద్దరికీ మాత్రమే బిల్లులు ఎందుకు వేయడం లేదని వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు పునాది బిల్లు రెంటల్ లెవెల్ బిల్లులు చెల్లించగా స్లాబ్ లెవల్ బిల్లును చెల్లించడంలో రికార్డు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ లబ్దారులకు అన్యాయం చేస్తున్నారని వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రెండు నెలలు దాటిన బిల్లును రాకపోవడంతో ఇంటి నిర్మాణం నిలుపుకొని ఎటుతోని ఆలోచనలో ఉంటూ అధికారులకు అడిగిన సమాధానం సరిగా ఇవ్వకపోవడంతో బాధతో ఉంటున్నామని ఈ విషయంలో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇందిరమ్మ బిల్లులను మాకు చెల్లించాలని బేగరి రుక్మిణి గారి నాగమణి లు విజ్ఞప్తి చేస్తున్నారు లేనిపక్షంలో నారాయణఖేడ్ లో ని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ ను ప్రశ్నించగా 12 రోజుల క్రితమే స్లాబ్ లెవల్ బిల్లును ఇచ్చేందుకు ఫోటో దించుకొని ఇందిరమ్మ అధికారులకు పంపించడం జరిగిందని సమాధానం చెప్పారు ఇందిరమ్మ బిల్లులు చెల్లించే డిప్యూటీ డిఈఈ అధికారిని ఫోన్ ద్వారా సంప్రదించగా మనూరు మండల కేంద్రంలోని ఇద్దరు లబ్ధిదారులు ఇంటి బిల్లులు ఇంద్రమ్మ బిల్లులు రెండు నెలలు గా రావడం లేదని ప్రశ్నించగా నేను తెలుసుకొని బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని సమాధానం చెప్పారు ఈ విషయంలో కలెక్టర్ వెంటనే స్పందించి మాకు న్యాయం చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తూ బిల్లులు చెల్లించాలని కోరుకుంటున్నాను వారు తెలిపారు.

## సురక్షితమైన ప్రయాణం మీ చేతుల్లోనే : సత్తుపల్లి ఇన్స్పెక్టర్




ఖమ్మం, సత్తుపల్లి, నేటి శుభోదయ ::: సురక్షితమైన ప్రయాణం మీ చేతుల్లోనే ఉంటుందని, ఎడమ వైపు నుంచి ఓవర్‌టేకింగ్ చేయడం ప్రమాదకరమని, ఇది రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవు తుందని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ శ్రీ హరి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మూడోవ విడత 'అరైవ్ అలైవ్ ' కార్యక్రమాన్ని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో సింగరేణి కోల్ మైన్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, ఇవి ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, ప్రతి వాహనదారు బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ఉల్లంఘనలకు పాల్పడే వారిపై మోటార్ వాహన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా మాత్రమే ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు పేర్కొన్నారు.

## వెల్జాల్ గ్రామ అభివృద్దే నా లక్ష్యం సర్పంచ్

**-వెల్జాల్ గ్రామంలోని పల్లె ప్రకృతి వనం డంపింగ్ యార్డ్ లో బోర్ మోటార్ ప్రారంభం -సర్పంచ్ వానరాశి రాములమ్మ**



నేటి:శుభోదయ తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన చేపట్టిన ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా గ్రామంలో ఎక్కడ సమస్య ఉన్న స్పందిస్తూ పరిష్కరిస్తున్న గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ వానరాశి రాములమ్మ,గ్రామంలోని పల్లె ప్రకృతి వనం,డంపింగ్ యార్డ్ దగ్గర వేసవికాలం మొక్కలకు నీరు ఉండాలని ఉద్దేశంతో శనివారం నూతన బోరు మోటర్ ను ప్రారంభించారు.అనంతరం పల్లె ప్రకృతి వనంలోని నర్సరీని పర్యవేక్షించి కొత్త మొక్కలకు వేసవికాలం తగినంత మోతాదులో నీరు అందించాలని పరిశుద్ధ కార్మికులకు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా వానరాశి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడానికి గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యుల సహకారంతో గ్రామంలోని వీధిలైట్లను ఎప్పటికప్పుడు పరిశీలించి పోయిన లైట్స్ ను మార్చి కొత్తవి పెట్టడం జరిగింది.గ్రామంలోని మినీ వాటర్ ట్యాంక్ ల దగ్గర శుభ్రం చేసి ఆ పరిసరాలలో శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్,పిచికారి చేయడం జరిగిందని గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో కార్యదర్శి శరత్ యువ నాయకులు వానరాశి వెంకటేష్,విజయ్ కుమార్ వార్డు సభ్యులు శ్రీరామ్ యాదవ్, శ్రీశైలం,చెన్నకేశవులు,కారోబార్ రవి,భాస్కర్, శ్రీకాంత్, రాజు గుప్తా,సాయి,పారిశుద్ధ్య కార్మికులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దేశంపై యుద్ధ ప్రభావం పెరుగుతున్న ధరలు

**వ్యవసాయ రంగం పట్ల నిర్లక్ష్య ధోరణి**

**- సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు**

**: సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో బాగం హేమంతరావు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారతదేశంపై తీవ్ర ప్రభావం చూపుతుందని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగు తున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కార్పొరేట్, ఆయిల్ కంపెనీల కోసమే మోడీ ఆయిల్ ధరలు తగ్గించారని అది సామాన్యులకు ఉపయోగపడదన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జాగర్లమూడి రంజిత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ యుద్ధ నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టడంలో మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. ట్రంప్ ముందు నోరు మెదపలేని స్థితిలో మోడీ ఉన్నారని ఆయన చెప్పింది చేయటమే ప్రధానిగా మోడీ పనిగా మారిందన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత దేశంలో అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరగనున్నాయని బిజెపి గెలుపు కోసం ధరల పెరుగుదలను ప్రస్తుతానికి నిలువరించారన్నారు. మోడి, ట్రంప్ ల మధ్య కుదిరిన వ్యవసాయ రంగానికి సంబంధించిన ఒప్పందాలు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావాన్ని చూపనున్నాయని హేమంతరావు తెలిపారు. విదేశీ దిగుమతులపై సుంకాన్ని రద్దు చేయటం, ఎగుమతులపై 2.5 నుండి 36 శాతానికి పెంచటం వలనా దేశీయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభ్యం కావటం లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగం పట్ల తీవ్ర వివక్షను ప్రదర్శిస్తున్నాయని హేమంతరావు ఆరోపించారు. భరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదన్నారు. ఇప్పటికీ మూడు మాసాలు గడిచిందని ఇప్పుడు కూడా ఒక ఎకరానికి మాత్రమే భరోసా జమ చేయడం ద్వారా రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని, ప్రజా సమస్యలు పరిష్కారం కావడం లేదు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటంలో తీవ్ర జాప్యం చేస్తుందన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని హేమంతరావు సూచించారు. పార్టీ నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా పార్టీ సభ్యత్వం, శాఖల నిర్మాణంపై దృష్టి సారించాలని సూచించారు. మొక్కజొన్న సహా వ్యవసాయోత్పత్తులకు గిట్టుబాటు ధరల కోసం, విబి జి రామ్ జి పథకాన్ని ఉపసంహరణ, నాలుగు లేబర్ కోడ్ల రద్దు తదితర సమస్యలకు సంబంధించి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని వ్యక్తికి భరోసా ఇచ్చిన అన్నం శ్రీనివాసరావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీ గార్డెన్స్ దగ్గరలో రాత్రిపూట గుర్తు తెలియని సుమారు 30 సంవత్సరాల యువకుడు ఒంటిమీద ఎలాంటి బట్టలు లేకుండా రోడ్ల మీద తిరుగుతూ ప్రజలని భయభ్రాంతులను చేస్తుండగా ప్రజలు డయల్ 100 కాల్ చేయగా అర్బన్ పోలీస్ వారి సమాచారం మేరకు బి డబ్ల్యు ఓ వేల్పుల విజేత సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సదరు మతిస్థిమితం లేని వ్యక్తి వద్దకు రాత్రిపూట వెళ్లి చేరదీసి పోలీసుల ముందు హాజరు పరిచి తదుపరి అన్నం ఫౌండేషన్ లో చేర్చుకోవడం జరిగింది. ఇతడి వివరాలు ఏమి చెప్పలేని స్థితిలో ఒంటి నిండా గాయాలతో ఉన్నాడు. మరొక మతి స్థిమితం లేని 30 సంవత్సరాల మగ వ్యక్తి కల్లూరు ఆర్డిఓ ఆఫీస్ దగ్గర అచేతన స్థితిలో మాసిన బట్టలతో ఏమి చెప్పలేని స్థితిలో ఉన్నాడని డి డబ్ల్యు ఓ వేల్పుల విజేత సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఖమ్మం నుండి కల్లూరు కల్లూరు వెళ్లి కల్లూరు పోలీసుల సమక్షంలో సదరు మతిస్థిమితం లేని వ్యక్తిని కల్లూరి నుండి ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ కి తరలించి ఈ ఇద్దరికీ సపర్యాలు చేసి తల వెంట్రుకలు తొలగించి స్నానం చేయించి బట్టలు వేసి ఆకలి తీర్చి, వసతి కల్పించారు. వీళ్లకు వైద్యం చేయించి కోలుకున్న తర్వాత కుటుంబాల ఆచూకీ కనుగొని అప్పగిస్తాం అని అన్నం శ్రీనివాసరావు తెలిపారు.



## డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు బకాయిలు చెల్లించేందుకు మూడు నెలలు గడువు పొడిగింపు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి- 28 నేటి శుభోదయ: డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు బకాయిలు చెల్లించేందుకు మూడు నెలలు గడువు ప్రభుత్వం పొడగించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2014-15 నుండి ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2023-24 వరకు (రబీ 2022-23 సీజన్‌కు సంబంధించిన ఆక్షన్ పడ్డీ మినహా) బకాయిలు ఉన్న రైస్ మిల్లర్లు, తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం 90 రోజుల లోపు ఎఫ్.ఆర్.కే సన్న బియ్యం లేదా నగదు రూపంలో బకాయి పరిమాణానికి సమానమైన మొత్తాన్ని 125% తో పాటు 12% వడ్డీతో చెల్లించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ గడువు ముగిసిన నేపథ్యంలో, ప్రభుత్వం విషయాన్ని పునఃపరిశీలించి బకాయిల వసూలును వేగవంతం చేయడం, అలాగే తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ప్రయోజనాలను పరిరక్షించడం కోసం గతంలో ఇచ్చిన గడువును మరో 3 నెలల పాటు పొడిగిస్తూ మార్చి 25 న ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, డిఫాల్ట్ రైస్ మిల్లర్లు ఎఫ్ ఆర్ కే సన్నబియ్యం లేదా నగదు రూపంలో బకాయిలను గడువులోపు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ వెసులుబాటును డిఫాల్ట్ రైస్ మిల్లర్లు సద్వినియోగం చేసుకొని, తమ బకాయిలను ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్‌కు గడువు లోపల చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ప్రియదర్శిని మహిళా కళాశాలలో ఐబీఎం సర్టిఫికేషన్ కార్యక్రమం ఘన ముగింపు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రియదర్శిని మహిళా కళాశాలలో ఐసీటీ అకాడమీ, ఐబీఎం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజుల డేటా అనలిటిక్స్ సర్టిఫికేషన్ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. 24 న ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని శిక్షణను పూర్తిచేశారు.ముగింపు కార్యక్రమానికి కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ డేటా అనలిటిక్స్ రంగంలో నైపుణ్యాలు సాధించడం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో మంచి ఉద్యోగ అవకాశాలను పొందగలరని, ఈ శిక్షణ వారికి ప్రాక్టికల్ పరిజ్ఞానం అందించిందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. బత్తుల గోపాల్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు డేటా విశ్లేషణలో ప్రాథమిక, ఆధునిక అంశాలను అవగాహన చేసుకుని, హ్యాండ్స్-ఆన్ ట్రైనింగ్ ద్వారా రియల్ టైమ్ సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు ఐబీఎం సర్టిఫికేషన్ అందజేయడం వారి కెరీర్‌కు మేలుకలిగిస్తుందని, శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందని తెలిపారు. రిసోర్స్ పర్సన్ భరత్ పైథాన్ డెవలపర్, ఐసీటీ అకాడమ మాట్లాడుతూ ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులకు పైథాన్ ప్రోగ్రామింగ్, డేటా మానిప్యులేషన్, డేటా విజువలైజేషన్, ప్రాథమిక మెషిన్ లెర్నింగ్ కాన్సెప్ట్‌లపై ప్రాక్టికల్ అవగాహన కల్పించామని చెప్పారు. ముఖ్యంగా నిప్పే, పాండ్స్ వంటి టూల్స్ ఉపయోగించి డేటాను శుద్ధి చేయడం , విశ్లేషించడం, గ్రాఫికల్ రూపంలో ప్రదర్శించడం వంటి అంశాలను హ్యాండ్స్-ఆన్ విధానంలో నేర్పినట్లు వివరించారు.అలాగే, రియల్ టైమ్ డేటాసెట్స్‌పై పనిచేయడం ద్వారా విద్యార్థులు సమస్యలను గుర్తించడం, సరైన అల్గారిథంలను ఎంపిక చేయడం, ఫలితాలను అర్థవంతంగా వివరించడం వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారని తెలిపారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ఐబీఎం సర్టిఫికేషన్ పొందడం ద్వారా విద్యార్థుల ప్రొఫైల్‌కు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభిస్తుందని, ఇది వారి కెరీర్ అవకాశాలను మరింత విస్తరించడానికి సహాయపడుతుందని వివరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిశ్రమ-విద్యా భాగస్వామ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కళాశాల కట్టుబడి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ మన్మోహన్ తివారి, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1655 కే ఎల్ ఇంధన నిల్వలు సిద్ధం

**ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు**

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని/పెద్దపల్లి ,మార్చి-28 నేటి శుభోదయ : జిల్లాలో పెట్రోల్ (ఎం ఎస్ ), డీజిల్ ( హెచ్ ఎస్ డి ) నిల్వలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన సరఫరా ఎటువంటి అంతరాయం లేకుండా కొనసాగుతోందన్నారు.జిల్లాలో మొత్తం 108 పెట్రోల్ బంకులు ఉండగా, రోజువారీ సగటు విక్రయాలు 255 కిలోలీటర్లు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో పెట్రోల్ 82 కే ఎల్ , డీజిల్ 173 కే ఎల్ గా ఉన్నాయి. గడిచిన రోజున 240 కే ఎల్ ఇంధనం విక్రయించబడగా, ఇందులో పెట్రోల్ 78 కే ఎల్ , డీజిల్ 162 కే ఎల్ గా ఉన్నాయని పేర్కొన్నారు.ప్రస్తుతం జిల్లాలో మొత్తం 1655 కే ఎల్ ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇందులో పెట్రోల్ 624 కే ఎల్ , డీజిల్ 1031 కే ఎల్ గా ఉన్నాయని తెలిపారు.అన్ని ఆయిల్ కంపెనీలు (ఐఓసీఎల , హెచ్ పి సి ఎల్ , బీపీసీఎల్ ) ద్వారా సరఫరా సాధారణంగా కొనసాగుతోందని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా అవసరమైన మేరకు మాత్రమే ఇంధనం వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

## వన్‌టైమ్ సెటిల్మెంట్ అవకాశం చెల్లించకపోతే చట్టపరమైన చర్యలు

**-డిప్యూటీ కమిషనర్ జల్‌పల్లి సర్కిల్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 28: )మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని జల్‌పల్లి సర్కిల్ పరిధిలో 20252026 ఆర్థిక సంవత్సరం ముగింపు సమీపిస్తున్న నేపథ్యంలో పన్ను వసూళ్లను వేగవంతం చేస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ బి. వెంకట్ రామ్ తెలిపారు.ప్రతి పౌరుడు తమ ఇంటి పన్నును మీ సేవా కేంద్రాలు,బిల్ కలెక్టర్లు లేదా జల్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో చెల్లించి రసీదు పొందాలని ఆయన సూచించారు.పలు సంవత్సరాలుగా నోటీసులు జారీ చేసినప్పటికీ పన్నులు చెల్లించని బకాయిదారులపై అధికారులు కఠిన చర్యలు చేపట్టారు.డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు షాహీన్ నగర్,జల్‌పల్లి, పిట్టలగూడ ఇండస్ట్రియల్ ప్రాంతాల్లో కొన్ని సముదాయాలను ఏఎంసీలు జ్యోతి,వినయ్ కుమార్ ఆధ్వర్యంలో సీజ్ చేయడం జరిగింది.పన్ను బకాయిలు ఉన్న వారు వెంటనే చెల్లించాలని,వన్‌టైమ్ సెటిల్మెంట్ పథకం ద్వారా 90 శాతం వరకు వడ్డీ మాఫీ పొందే అవకాశం ఉందని తెలిపారు.లేనిపక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీధర్,అలీం, సంజయ్,నవీన్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తా

**- పి ఆర్ టి యు ఖమ్మం జిల్లా శాఖకు కలెక్టర్ హామీ**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయులకు సంబంధించిన వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం పి ఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా శాఖ అధ్యక్షులు కట్టా శేఖర్ రావు నాయకత్వంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని శనివారం కలిసి వినతి పత్రం సమర్పించారు . 2025 మే నెలలో జరిగిన వృత్యంతర శిక్షణకు సంబంధించిన సంపాదిత సెలవు మంజూరు చేయాలని , 2025 పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు , సమగ్ర కుటుంబ సర్వే విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు పారితోషికం ఇప్పించాలని కోరారు . కల్లూరు సబ్ కలెక్టర్ ప్రభుత్వ ఉత్తర్వులకు భిన్నంగా పాఠశాలలను అదనపు సమయం నడపాలని ఒత్తిడి చేస్తూ, చిన్న కారణాలతో షోకాస్ నోటీసులు , సస్పెన్షన్లు చేస్తూ , నోటీసులు జారీ చేస్తూ ఉపాధ్యాయులను ఆందోళన గురిచేస్తున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు . ఎవరీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం అమల్లో ఉపాధ్యాయులు ఇతోధికంగా కృషి చేస్తున్న విషయాన్ని విన్నవించి , ఇటీవల విధుల నుంచి తొలగింపబడిన భూక్య గౌతమి ఎస్ , ఏ (ఇంగ్లీష్), కేజీబీవీ రఘునాథపాలెం ఎస్ ఓ లతలను విధుల్లోనికి తిరిగి తీసుకోవాలని కోరగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు జిల్లా శాఖ ఉపాధ్యక్షులు సోమ్లా , లింగం సతీష్ , గుడిపూడి శ్రీనివాసరావు , తాళ్లూరి చంద్రశేఖర్ , ఎన్ వెంకన్న , ఖమ్మం నగర శాఖ ప్రధాన కార్యదర్శి శాంతా రెడ్డి , ఖమ్మం అర్బన్ అధ్యక్షులు బి రవి కిరణ్ , రాష్ట్ర నాయకులు ముప్పా వేణు మాధవరావు , జిల్లా ఉపాధ్యక్షులు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు .

## సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యం

**: వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్అలైవ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఖమ్మం టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్ లకారం ట్యాంక్ బండ్ ప్రాంతంలో అరైవ్అలైవ్ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వన్ టౌన్ పోలీసుల సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడమే అరైవ్అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం, సేఫ్ అండ్ డిఫెన్సివ్ డ్రైవింగ్ అనుసరించడం ద్వారా ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రజలు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

# యువకులు ఆన్లైన్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలి శ్రీశైలం గౌడ్

## బెట్టింగ్‌లో పిల్లలు!

### -తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తోన్న బెట్టింగ్



నేటిశుభోదయ: తలకొండపల్లి: ఇప్పుడు (ఐ పి ఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ టికెట్ పండగ ప్రారంభమైంది.తెలుగు రాష్ట్రాలను బెట్టింగ్ అంశం కుదిపేస్తోంది.వేలాది మంది పిల్లలు బెట్టింగ్‌కు బానిసలై లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారని తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అయిల్ శ్రీశైలం గౌడ్ తెలిపారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెట్టింగ్ యాప్ లో పదుల సంఖ్యలో అమాయకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఇందులో ఎవరి పిల్లలు బాధితులుగా ఉన్నారో తల్లిదండ్రులకే చాలా మందికి తెలియదు.ఇలాంటి పరిస్థితుల్లో పెద్దలు అప్రమత్తంగా ఉండాల్సిందే.అలా ఉండాలంటే అసలు బెట్టింగ్‌లోకి ఒక వ్యక్తిని ఎలా లాగుతారు? లాగిన తర్వాత ఏం జరుగుతుంది? చివరికి కథ ఎలా ముగుస్తుంది? అన్నది పూర్తిగా తెలుసుకోవాల్సిందే.ఇప్పుడు ప్రతి ఇంట్లోనూ స్మార్ట్ ఫోన్ ఉంది.అందులో ఒకటికి మించిన సోషల్ మీడియా యాప్స్ ఉన్నాయి. బెట్టింగ్ యాప్స్‌కు ఇవే మెయిన్ ప్లాట్ ఫామ్స్. ఆయా సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు (యాడ్స్) ఇస్తుంటాయి.బెట్టింగ్ పెట్టండి, నిమిషాల్లోనే లక్షలాది రూపాయలు గెలుచుకోండి అంటూ ఊరిస్తుంటాయి. ఈ పనికి సినిమా స్టార్లను,క్రికెటర్లను, ఇతర ప్రముఖులను ఉపయోగిస్తుంటాయి.సెర్చ్ ఇంజిన్లలో కూడా ఈ యాడ్స్ కనిపిస్తుంటాయి.దీంతో ఈజీ మనీ వైపు మొగ్గుచూపుతున్న యువతరం ఆ గాలానికి చిక్కుతారు. కాబట్టి యువకులు, చిన్నపిల్లలు,(ఐ పి ఎల్) మొదలగు ఆన్లైన్ లో బెట్టింగ్ పెట్టి మోసపోవద్దు.ఎవరైనా బెట్టింగ్ పెట్టాలని ప్రోత్సహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంవడానికి పోలీసులు సిద్ధంగా ఉంటారని శ్రీశైలం గౌడ్ తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ యువనాయకుడు బచ్చు

## నాగమల్లేశ్వరరావు జన్మదిన వేడుకలు



సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ కూకట్పల్లి మార్చ్ 28, 2026.: కాంగ్రెస్ యువనాయకుడు బచ్చు నాగమల్లేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ కార్యాలయం లో మొదట కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి బండి రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మందలపు సాయిబాబా చౌదరి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి కార్యాలయం లో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రములో 114 డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. బచ్చు నాగమల్లేశ్వర రావు కాంగ్రెస్ కోసం నిత్యం శ్రమిస్తూ పలు కార్యక్రమాల్లో జోష్ గా పాల్గొంటారు. పార్టీ పెద్దల సూచనలు పాటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ఏర్పరచుకున్న యువనాయకులు. పలు సందర్భాల్లో అవేమందికి తనవంతు సాయం అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఆయన అభిమానులు పుట్టినరోజు సందర్భంగా పలుచోట్ల పండ్లు పంపిణి కార్యక్రమాలు, అల్పాహార పంపిణీ, అన్నప్రాసద వితరణ చేసి వారి అభిమానం చాటుకున్నారు కె.పి.హెచ్.బి రమ్య గ్రౌండ్ వద్ద అభిమానులు సమక్షంలో కేక్ కట్టింగ్ చేశారు. సాయంత్రం 114 డివిజన్ టెంపుల్ బస్టాప్ వద్ద కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు అభిమానులు సమక్షంలో వేడుకలు జరిగాయి.. వైఎస్సార్ , వంగవీటి మోహనరంగా విగ్రహాలకు పూలదండలు వేసి అనంతరం వేడుకలు నిర్వహించారు. బచ్చునాగమల్లేశ్వరరావుతో కేక్ కట్ చేయించి శాలువాతో సత్కరించి జన్మదిన వేడుకలు జరిపి శుభాకాంక్షలు తెలిపారు. అభిమానులు భాణా సంచా కాల్చి అభిమానం చాటుకున్నారు. ఈ సందర్భంగా బచ్చునాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ నిత్యం తన ఎదుగుదలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించిన వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మందలపు సాయి బాబా చౌదరి, యువనాయుకులు. గాదె శివాచౌదరి, బాలాజీ నగర్ డివిజన్ రాజపుత్ , యువనాయకులు వి.రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు

### . హాస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి , మార్చి-28 నేటి శుభోదయ:సంక్షేమ హాస్టల్స్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హస్టల్ వార్డెన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ......సంక్షేమ హాస్టల్స్ వార్డెన్ తప్పనిసరిగా పిల్లలు భోజనం చేసే సమయంలో, సాయంత్రం స్టడీ అవర్స్ లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. హాస్టల్స్ లోనే వార్డెన్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మార్చి నెలాఖరు లోపు హాస్టల్స్ కు కేటాయించిన బడ్జెట్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు స్టడీ అవర్స్ జరగాలని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్ 23 చివరి తేదీ వరకు మిగిలిన తరగతి పిల్లలకు కూడా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఏసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, హాస్టల్ వార్డెన్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ ఊబిలోపడొద్దు ప్రాణాలకు ముప్పు



### ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి

ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 28:ఐపీఎల్ సీజన్ మొదలవుతున్న తరుణంలో క్రికెట్ ను కేవలం క్రీడాగా ఆస్వాదించాలని బెట్టింగ్ ఊబిలో పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని,ప్రముఖ సంఘ సేవకుడు బజారు బిక్షపతి విజ్ఞప్తి చేశాడు.కేవలం డబ్బు కోసం ఇటువంటి ప్రమాదకరమైన యాప్లను ప్రమోట్ చేసే సోషల్ మీడియా ఇతరత్రా యాప్లపై చర్యలు తీసుకోవాలని కోరారు. మంచి భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని అదేవిధంగా అప్పుల ఉబికిలో కూరుకుపోయి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టొద్దని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆయన కోరారు.

# కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వి. అరవింద్ కి సన్మానం



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. : మృదుస్వభావి, స్నేహ శీలి వెంట్రప్రగడ అరవింద్ కూకట్ పల్లి బార్ అసోసియేషన్ ఎలక్షన్ లో అతి చిన్న వయసులో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గెలుపొందడం తో శనివారం రోజు వారి ఆఫీస్ లో కలిసి అభినందనలు తెలుపుతూ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి,సుభాష్ చంద్రబోస్ అడ్వకేట్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చలపతిరావు, ముకుంద్ దాస్ సోనీ, ఏ.నరేష్ అడ్వకేట్, అడ్వకేట్ రమేష్ బాబు, అడ్వకేట్ తౌట్ రెడ్డి అరుణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజ మార్గం, రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు

### : జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
### - ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దాం
### - జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి




ఖమ్మం, నేటి శుభోదయ ::: రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు.కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. గత లోక్ అదాలత్ లో 8490 కేసుల పరిష్కారం చేసి తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం జిల్లా 6వ స్థానంలో నిలిచిందన్నారు. ఇందులో 63 మోటారు వాహన ప్రమాదాల కేసులు పరిష్కరించి, 4 కోట్ల 28 లక్షల 98 వేల రూపాయలు పరిహారం క్రింద అందించామని ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారంలో జిల్లా ఇంకా మెరుగైన స్థానం సాధించాలన్నారు. ఇందుకు భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ, భేషజాలకు పోకుండా, ఇరువర్గాల గెలుపు లోక్ అదాలత్ లో ఉంటుందని అన్నారు. పగ, ద్వేషం, కక్ష, ప్రతీకారం ఉంచుకోవద్దని, మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని, శత్రువునైనా ప్రేమించే తత్వం అలవర్చుకోవాలని తెలిపారు. లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి సెటిల్ మెంట్ కు సంబంధించి, ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూల మొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహుకరించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఉమాదేవి, సీనియర్ సివిల్ జడ్జ్, న్యాయ సేవా సదన్ ఇంచార్జ్ కార్యదర్శి కల్పన, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయాధికారులు, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# దేశ రక్షణలో బాగస్వాములు కావాలనుకుంటున్నారా

### అయితే ఇండియన్ ఆర్మీలో చేరండి..
### భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం 2027 రిక్రూట్మెంట్..



అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సంగారెడ్డి జిల్లా మార్చ్ 28 నేటి శుభోదయప్రతినిధి: భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాల కోసం రిక్రూట్మెంట్ 2027 సంవత్సరానికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైందని, ఆసక్తి కలిగిన యువత ఇండియన్ ఆర్మీ అధికారిక వెబ్‌సైట్ జాయిన్ ఇండియన్ ఆర్మీ పోర్టల్ ద్వారా ఫిబ్రవరి 2026 నుండి 01 ఏప్రిల్ 2026 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే ముందు అధికారిక నోటిఫికేషన్‌ను పూర్తిగా చదవాలని, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. అలాగే, ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, శారీరక సామర్థ్య పరీక్షలు, వైద్య పరీక్షలు వంటి దశలు ఉంటాయని తెలిపారు.అర్హత కలిగిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, దేశసేవలో భాగస్వాములు కావాలని సూచించారు. యువత శారీరక దారుఢ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, నిత్య వ్యాయామం, పరుగు, ఆరోగ్యకరమైన ఆహారం అలవాటు చేసుకోవాలని సూచించారు.దరఖాస్తు విధానం, ఎంపిక ప్రక్రియ, పరీక్షల తేదీలు మరియు ఇతర పూర్తి వివరాల కోసం పై అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించగలరని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు.

**విద్యార్హతలు:**

అభ్యర్థులు 10వ తరగతి / మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణత సాధించి ఉండాలి

5 ప్రధాన విషయాలలో మొత్తం 45% మార్కులు ఉండాలి

ప్రతి విషయానికి కనీసం 33% మార్కులు తప్పనిసరి

**అర్హతలు:**

వయస్సు: 17½ నుండి 22 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఎత్తు: ప్రాంతానుసారం నిర్దేశిత ప్రమాణాలు వర్తిస్తాయి.

ఛాతి కొలత: కనీసం 77 సెం.మీ (విస్తరణతో 82 సెం.మీ వరకు).

# వెలుగుమట్లలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు

### : తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
### ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం
### విద్యుత్, త్రాగునీటి సదుపాయాల పనులు పూర్తి
### లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలి
### - వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల భూదాన్ భూముల్లో లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ కాలనీగా అభివృద్ధి చేసి పేదలకు గౌరవప్రదమైన జీవన వాతావరణం కల్పిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మంత్రి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ మ్యాప్ ద్వారా వివరిస్తూ కాలనీలో ఇప్పటికే విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వీధి దీపాల పనులు పూర్తి అయ్యాయని, వాటర్ ట్యాంక్ నుండి ఇంటింటికీ త్రాగునీటి పైప్‌లైన్ అనుసంధానం జరుగిందని తెలిపారు. అలాగే అంతర్గత రోడ్ల నిర్మాణం, రవాణా సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల మౌళిక అవసరాలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రతి కుటుంబానికి త్రాగునీరు, విద్యుత్, రోడ్లు వంటి సదుపాయాలు సమగ్రంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.గత పది సంవత్సరాల కాలంలో పేదలు మౌళిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన గృహ నిర్మాణం పూర్తి చేయించడమే లక్ష్యమని అన్నారు. వెలుగుమట్ల కాలనీలో విద్యుత్, త్రాగునీరు, రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య వ్యవస్థ వంటి అన్ని సదుపాయాలు సమగ్రంగా ఏర్పాటు చేసి ఆదర్శవంతమైన నివాస ప్రాంతంగా తీర్చిదిద్దుతామని మంత్రి స్పష్టం చేశారు. కాలనీలో స్కూల్, కమ్యూనిటీ హాల్, పార్క్ వంటి సామాజిక వసతులను కూడా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైయిన్ల నిర్మాణం యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలన్నారు. నెలలోపు డ్రైయిన్ల నిర్మాణం పూర్తి చేయాలని, వర్షాకాలం కాలనీలో నీటి నిలువ సమస్యలు ఉండకూడదని మంత్రి ఆదేశించారు.హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసుకోవాలని మంత్రి సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.అభివృద్ధి పనుల పురోగతిపై మంత్రి సంతృప్తి వ్యక్తం చేస్తూ, నిర్దేశిత గడువులోనే అన్ని పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, ఆర్&బీ ఎస్ఈ యాకుబ్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, తహసీల్దార్లు డి. జయచందర్, సైదులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# షాద్ నగర్ న్యాయమూర్తి స్వాతి రెడ్డిని కలిసిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి

### న్యాయ మూర్తులు కొత్త రవి, మల్యాల సాహితిలను కలుసుకున్న కమిటీ సభ్యులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 28:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇటీవలే ఎన్నికల్లో గెలుపొందిన జగన్మోహన్ రెడ్డి శనివారం నూతన కమిటీ సభ్యులతో కలిసి జిల్లా అదనపు జడ్జి స్వాతి రెడ్డి, అదేవిధంగా జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవిని, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మల్యాల సాహితిని వారందరూ మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం సమర్పించారు. సదరు న్యాయమూర్తులు ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సబియా సుల్తానా, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీనివాసమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్, కోశాధికారి రహీముద్దీన్, లైబ్రరీ సెక్రటరీ జయమ్మ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ శంకర్, అసోసియేషన్ సభ్యులు రూప్ సింగ్, పబ్బే శ్రీశైలం, గణేష్ తదితరులు కలుసుకున్నారు..

# ఇసిఆర్ ఒత్తిడి తగ్గించాలి

### - డిఈఓ వైఖరి మార్చుకోవాలి



### - ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఎవ్రీ చైల్డ్ రీడ్ (ఈసిఆర్ ) కార్యక్రమాన్ని జిల్లాలో ఉపాధ్యాయులు సమర్థవంతంగా అమలు చేస్తూ మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని ఆయినప్పటికీ చిన్న చిన్న కారణాలతో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఉపాధ్యాయులను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని, ఉపాధ్యాయులు భయాందోళనలో ఉన్నారని ఒత్తిడి తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేశాయి. చిన్న చిన్న తప్పిదాలకు ఉపాధ్యాయులను నెలల తరబడి సస్పెండ్ చేయడం, జీతాలలో కోత విధించడం లాంటి చర్యలు మానుకోవాలని, ఒంటిపూట బడుల సమయంలో మధ్యాహ్నం 1:30 వరకు పని చేయాలని పెనుబల్లి మండలంలో అధికారులు ఆదేశాలు జారీ చేయటాన్ని ఖండించారు. జిల్లా విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులను వేధించే చర్యలను మానుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక నూతన కలెక్టరేట్ లో ఈమేరకు ఎ.ఓ కు వినతిపత్రం సమర్పించారు. సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, వేతనాలు నిలుపుదల చేసిన ఉపాధ్యాయులకు తిరిగి వేతనాలు చెల్లించాలని కోరారు. పదవ తరగతి పరీక్షల విధుల్లో ఉన్న సిఎస్, డిఓ ఇన్విజిలేటర్లను డిఇఓ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని తీవ్రంగా ఖండించారు. ప్రాతినిధ్యం చేసిన వివిధ ఉపాధ్యాయసంఘాలలో హెడ్మాస్టర్ అసోసియేషన్, టియస్

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# అన్నదానాన్ని ప్రారంభించిన కురాకుల



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ 42వ డివిజన్ వాస్తవ్యులు తోడేటి లింగరాజు యాదవ్ స్థానికంగా నిర్మించిన శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానం ఆలయ ప్రతిష్ట తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకుని పదో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ పంచముఖ ఆంజనేయ దేవస్థానం నందు అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం నిర్వహించగా, దానికిగాను శనివారం అన్నదాన కార్యక్రమాన్ని వారి సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణ, ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో తోడేటి లింగరాజు తండ్రి తోడేటి వెంకటేశ్వర్లు ఎస్ఐగా పదవి విరమణ చేసి ఆలయ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, భౌతికంగా వారు మన మధ్యలో లేకపోయినా గుడికి చేసిన సేవలను వారి కుమారుడు లింగరాజు కొనసాగించడం ఎంతో అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో ఆలయ కార్యక్రమాలలో పాల్గొని ధార్మిక సేవలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, మాజీ సుడా డైరెక్టర్ దొంగల తిరుపతిరావు ,స్థానిక డివిజన్ పార్టీ అధ్యక్షులు షబ్బీర్, ముజాహిద్, షకీనా, ఉస్మాన్ ,53వ డివిజన్ ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్ శ్రీనివాస్, 56వ డివిజన్ పార్టీ అధ్యక్షులు చెన్నబోయిన ఉదయ్ కుమార్, ఇతర పార్టీ నాయకులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## ముసి ప్రక్షాళన అవగహన సదస్సుకు తరలి వెళ్ళిన మణికొండ యువత విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్



రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన తెలంగాణ భవన్ లో నిర్వహించే ముసి ప్రక్షాళన అవగహన సదస్సు కార్యక్రమానికి మణికొండ నుండి తరలి వెళ్ళిన యువత విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్,భారత రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు అజయ్ లతో పాటు వెంకట్ చకిలం,సాయి తేజ,ప్రశాంత్,తేజ బుపతి,ధనరాజ్,సచిన్,శివ ముదిరాజ్,ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఆంజనేయ స్వామి పల్లకీ సేవ

### భక్తులకు అన్నదానం చేసిన పంతులు జగన్ శాంతాబాయి దంపతులు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 28 :షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన పంతులు జగన్, శాంతాబాయి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన జగన్, శాంత బాయ్ దంపతులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. శ్రీరామనవమి వేడుకలకు పౌల్ట్రీ వ్యాపారవేత్త గుదే వసంతరావు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా దేవాలయ ఆవరణలోని గార్డెన్ లో ఉన్న హనుమాన్ విగ్రహానికి పట్టణానికి చెందిన దుర్గా శంకర్, రాజ్యలక్ష్మి దంపతులు తమ సొంత డబ్బులతో నూతన రంగులు వేయించి విగ్రహాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం లంకాల రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కలియుదైవని వేడుకోలు

### :నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్





రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్లు నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. శనివారం తిరుమల లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ..శంషాబాద్ మండలం ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని వేడుకున్నానని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. తనతో పాటు వచ్చిన కుటుంబ సభ్యులు కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనేగౌని నరసింహ గౌడ్,శంకర్ గౌడ్,శ్రీధర్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

## సకాలంలో రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి-28: నేటి శుభోదయ: ఆర్ అండ్ బీ శాఖ ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆర్&బీ శాఖ అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... పెద్దపల్లి కాటారం పరిధిలో జరుగుతున్న రొడ్డు విస్తరణ, బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. లింగాపూర్ రొడ్డు సంబంధించి విస్తరణ పనులు, మీడియన్, పైప లైన్ పనులు చేయాలని అన్నారు. రొడ్డు విస్తరణ పనులు సంబంధించి విద్యుత్ పోల్స్ తరలింపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి లో నిర్మించిన ఆర్&బీ గెస్ట్ హౌస్ కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, సంబంధిత వివరాలను ఎంబీ రికార్డులలో నమోదు చేసి బిల్లులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. మానేరు నది పై చేపట్టిన బ్రిడ్జి టెండర్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లు నిర్మించే సమయంలో త్రాగు నీటి పైప్ లైన్ పనులకు డ్యామేజి జరుగకుండా చూడాలని అన్నారు. మంథని గెస్ట్ హౌస్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. కునారం ఆర్ఓబి సంబంధించి అప్రోచ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా భూ సేకరణ పూర్తి చేశామని, అక్కడ ఇండ్ల, ఇతర నిర్మాణాల కూల్చివేత పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని స్టేడియం నిర్మాణానికి సంబంధించి అవసరమైన అనుమతులు త్వరగా సాధించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, డీఈలు, ఏఈలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల పెండింగ్

### కేసులకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి, మార్చి 28 :నేటి శుభోదయ ప్రతినిధి జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల పెండింగ్ కేసులకు త్వరితగతిన పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లా కోర్టులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ... లోక్ అదాలత్ వేదికగా పెండింగ్‌లో ఉన్న వివాదాలను సులభంగా,వేగంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన, కుటుంబపరమైన వివాదాలు, వైవాహిక సమస్యలు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ వంటి కేసుల్లో ఇరువర్గాలు పరస్పరం చర్చించుకుని రాజీకి రావచ్చని తెలిపారు దీంతో కోర్టు విచారణలు, దీర్ఘకాల న్యాయ ప్రక్రియల వల్ల కలిగే ఇబ్బందులు తగ్గుతాయని పేర్కొన్నారు. చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కంటే పరస్పర అంగీకారంతో సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమ మార్గమని సూచించారు. పెండింగ్ కేసులను గుర్తించి, ఇరువర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.భవాని చంద్ర మాట్లాడుతూ... లోక్ అదాలత్‌లు ప్రజలకు త్వరిత, తక్కువ వ్యయంతో న్యాయం అందించే సమర్థవంతమైన వేదికలని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జిగా సేవలందిస్తున్న ఆమె, ఇరువర్గాలు పరస్పర అంగీకారంతో వివాదాలను పరిష్కరించుకోవడం ద్వారా కోర్టులపై భారం తగ్గడమే కాకుండా సామరస్య వాతావరణం నెలకొంటుందని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు, జిల్లా అధికారులు, బ్యాంకు ప్రతినిధులు, సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## వీర్లపల్లిలో విద్యుత్ కష్టాలకు చెల్లు..

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో 100 కేవి ట్రాన్స్ ఫార్మర్లు

### 40 స్తంభాలతో గ్రామానికి ప్రత్యేక లైను



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 28 : షాద్నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే స్వగ్రామమైన వీర్లపల్లి లో విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది.. స్వయంగా ఆయన చొరవ తీసుకోవడంతో సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామంలో లో వోల్టేజ్ సమస్యలు ఉండడానికి దీనిని పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేయడంతో స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మూడు కొత్త 100 కె.వి ట్రాన్స్ ఫార్మర్లు, జంక్షన్ నుంచి వీర్లపల్లి గ్రామానికి నేరుగా 40 స్తంభాలతో ప్రత్యేక లైను, పాత స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. దీనివల్ల గ్రామంలో 24 గంటలు విద్యుత్ అందుబాటులో ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. అభివృద్ధి పథంలో వీర్లపల్లి గ్రామాన్ని ముందుకు తీసుకు వెళుతున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పెద్దలు చంద్రశేఖర్ గౌడ్, నవాజ్ రెడ్డి, చిందం నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, చాకలి నరసింహ, ఎండి హైమాద్, దుబ్బ లక్ష్మయ్య, చాకలి శ్రీశైలం, కల్వకోలు రాఘవేంద్ర, చాకలి శ్రీనివాస్, పాలకొండ శ్రవణ్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సామినేని రాఘవులు చిత్రపటానికి నివాళులర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం, కామేపల్లి, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా, కామేపల్లి మండలంలోని ఉట్కూరు గ్రామానికి చెందిన ప్రముఖులు, గ్రామ పెద్దలు డాక్టర్ సామినేని రాఘవులు (85 సం.) ఇటీవల పరమపదించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మం నగరంలోని బ్యాంక్ కాలనీ నందు ఉన్న డాక్టర్ సామినేని రాఘవులు నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ డాక్టర్ సామినేని రాఘవులు గత 50 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో పేద, మధ్య తరగతి ప్రజలతో మమేకమై నిస్వార్థంగా వైద్య సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన సేవలు సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. 1983లో పూజ్యులు ఎన్.టి.రామారావు పిలుపు మేరకు తెలుగు దేశం పార్టీ తరపున కలిసి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భాలను మంత్రి స్మరించుకున్నారు. ఆ సమయంలో జిల్లా సమస్యలపై కలిసి చర్చలు జరిపిన అనుభవాలను గుర్తుచేసుకున్నారు. డాక్టర్ సామినేని రాఘవులు మరణం సమాజానికి తీరని లోటని మంత్రి పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కోతూరు గ్రామంలో మహిళ గల్లంతు


### కేసు నమోదు చేసిన కొత్తూరు పోలీసులు,



,షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయం ప్రతినిధి, మార్చి 28:రంగారెడ్డి జిల్లా కోతూరు మండలంలో ఓ వివాహిత మహిళ అనుమానాస్పదంగా గల్లంతైన ఘటన కలకలం రేపుతోంది ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోతూరు గ్రామంలోని రవి ఫుడ్ కంపెనీ వద్ద నివసిస్తున్న దేవ్ కుమార్ వర్మ (30), వృత్తి రీత్యా మేస్త్రీగా పనిచేస్తున్నాడు జీవనోపాధి కోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బిలాస్పూర్ ప్రాంతం నుండి వలస వచ్చి గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నాడు సుమారు మూడు సంవత్సరాల క్రితం శీతల కశ్యప్ (24) అనే మహిళను వివాహం చేసుకున్నాడు భార్యాభర్తలు ఇద్దరూ రవి ఫుడ్ కంపెనీలోనే పని చేస్తూ కంపెనీ అందించిన గుడిసెలో నివసిస్తున్నారు ఈ నెల 26వ తేదీన ఉదయం సుమారు 8:30 గంటలకు తన భార్యకు జ్వరం ఉండడంతో ఆమెను ఇంట్లోనే ఉండమని చెప్పి పనికి వెళ్లిన దేవ్ కుమార్ వర్మ, సాయంత్రం 6 గంటల సమయంలో తిరిగి వచ్చేసరికి ఆమె గుడిసెలో కనిపించలేదు వెంటనే పరిసర ప్రాంతాల్లో బంధువుల ఇళ్లలో వెతికినా ఎటువంటి సమాచారం లభించలేదు ఆమె మొబైల్ ఫోన్‌కు కాల్ చేయగా స్విచ్ ఆఫ్‌గా ఉన్నట్లు తెలిసింది గల్లంతైన మహిళ శీతల కశ్యప్ వివరాలు ఇలా ఉన్నాయి ఎత్తు సుమారు 5 అడుగులు తెలుపు వర్ణం చివరిసారిగా ఎరుపు మరియు తెలుపు రంగు పంజాబీ దుస్తులు ధరించి కనిపించింది ఆమె హిందీ భాష మాట్లాడగలదు ఈ ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి గల్లంతైన మహిళ కోసం గాలింపు చర్యలు చేపట్టారు కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## ఇందిరమ్మ ఇంటికి ఆర్థిక సాయం

### నిరుపేదలను ఆదుకుంటాం డాక్టర్ కాపా మురళీకృష్ణ



వైరా నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండో వార్డులో నివసిస్తున్న నిరుపేద మహిళ అయిన ఈర్ల కృష్ణవేణికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఖర్చులు నిమిత్తంరూ 20000 లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం దగ్గర ఆమెకు అందించారు. రూ 10000 లను లయన్స్ సభ్యులు తిరుపతి శ్రీనివాసరావు రూ 5000 లను వుంద్రు శ్యాంబాబు రూ 5000 లను డాక్టర్ కాపా మురళీకృష్ణ సహాయం అందించారు ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ పేదలను నిరుపేదలను ఆదుకోవడంలో లయన్స్ క్లబ్బులు ఎల్లవేళలా ముందు ఉంటాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు ప్రతి మనిషి తన సంపాదనలో సేవా కార్యక్రమాలకు కేటాయించాలని అన్నారు. సేవ ద్వారానే మానసిక సంతృప్తి కలుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు కోశాధికారి గద్దె నీరజ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేంద్రరావు లయన్స్ సభ్యులు నూకల ప్రసాదరావు కొల్లా రాంబాబు సంగిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి



రాజేంద్రనగర్ నేటి శుభోదయ : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను వెంటనే అమలు చేయాలని రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగీర్ బి జె పి కార్యదర్శి నీరుడు పవన్ సాయి డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది అని ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా హామీ నిలుపుకోవడం లేదు అని ఎద్దేవ చేశారు. యువ వికాస పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిం దన్నారు. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు , ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు పత్తా లేకుండా పోయింది అని విమర్శించారు. పెన్షన్లను పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది అని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ బకాయిలివ్వకపోవడంతో కార్పొరేట్, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందక పేదల బాధలు మీకు పట్టవా అని ఆయన ప్రశ్నించారు. గృహజ్యోతి పథకాన్ని తూతూ మంత్రంగా అమలుచేసి చేతులు దులుపుకుందన్నారు. రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారెంటీల విషయంలో ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారంటీలను చట్టబద్ధత కల్పించి కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలని పవన్ సాయి డిమాండ్ చేశారు.

## వికారాబాద్ పట్టణంలో డ్రైనేజ్ సమస్యలు పరిష్కారం ఎప్పుడు ప్రజల ఆవేదన




నేటి శుభోదయ వికారాబాద్ 28 మార్చి :వికారాబాద్ మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్, మోరీల పైకప్పులు మరియు కాల్వల పరిస్థితిపై పట్టణ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం దగ్గరపడుతున్నప్పుడల్లా సమస్య మరింత ఉద్ధృతమవుతుందని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా పట్టణంలో శాశ్వత డ్రైనేజ్ అభివృద్ధి కనిపించకపోవడం పట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని అనేక కాలనీలలో మోరీలపై సరైన పైకప్పులు లేకపోవడం, డ్రైనేజ్ కాల్వలు సక్రమంగా శుభ్రం చేయకపోవడం వల్ల దుర్వాసన వ్యాపిస్తోంది. చిన్న వర్షం పడినా డ్రైనేజ్ నీరు పొంగిపొర్లి రోడ్లపైకి రావడం సాధారణంగా మారింది. ముఖ్యంగా నీరు నిల్వ ఉండడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో సెప్టిక్ ట్యాంక్ క్లీనర్లు తరచుగా వినియోగించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇది మధ్యతరగతి మరియు సాధారణ ప్రజలకు ఆర్థిక భారంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ప్రతి కొద్ది నెలలకు ఒకసారి సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరచాల్సి రావడం వల్ల కుటుంబాలపై అదనపు ఖర్చు పడుతోంది. మరోవైపు త్రాగునీటి సరఫరా సమయంలో కూడా సమస్యలు తలెత్తుతున్నాయి. డ్రైనేజ్ లైన్లు నిండిపోయి ఒత్తిడిని తట్టుకోలేకపోవడంతో కొన్ని వార్డుల్లో మురుగు నీరు రోడ్లపైకి రావడం జరుగుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ప్రజల ఆరోగ్యానికి కూడా ప్రమాదకరమని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజల అభిప్రాయం ప్రకారం తాత్కాలిక శుభ్రపరిచే చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం అవసరం. కొత్త డ్రైనేజ్ లైన్ల నిర్మాణం, పాత మోరీల పునరుద్ధరణ, కాల్వలపై సరైన పైకప్పుల ఏర్పాటు, రెగ్యులర్ మెయింటెనెన్స్ వంటి చర్యలు వెంటనే చేపట్టాలని వారు కోరుతున్నారు. "వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారకూడదు, డ్రైనేజ్ నీరు ఇళ్ల ముందు నిల్వ ఉండకూడదు" అని వికారాబాద్ ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. పట్టణ అభివృద్ధి ఎప్పుడు జరుగుతుందో, డ్రైనేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు లభిస్తుందో అనే ప్రశ్నలకు సమాధానం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 3,268 కేసుల పరిష్కారం

**రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలి:న్యాయమూర్తి ఆంజనేయులు.**




రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):పెండింగ్ లో ఉన్న కేసులు రాజీ పడదగిన సివిల్,క్రిమినల్ కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేసుకోవాలని రాజేంద్రనగర్ మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్,జిల్లా అదనపు జడ్జి ఆంజనేయులు తెలిపారు.ఈ నెల 23 నుండి 28 వరకు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ కోర్టు భవనముల సముదాయంలో నిర్వహించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా మొత్తం 3,268 కేసులను పరిష్కరించారు.వాటిలో రాజీ పడిన కేసులు 174,అడ్మిషన్ కేసులు 435,విద్యుత్ చౌర్యం కేసులు 142,డ్రేంకన్ డ్రైవ్ కేసులు 2428 పరిష్కరించారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి రాధిక,అదనపు న్యాయమూర్తులు నీలిమ,నరేష్,రత్నకుమారి,శోభ,వేణుగోపాల్ రెడ్డి,ఏపిపిలు క్రిష్ణ మూర్తి,ప్రవీణ్ నాయక్,సంగీత,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కాసోజు యాదగిరి,కార్యదర్శి బందయ్య,లోక్ అదాలత్ సభ్యులు,పాండురంగా రెడ్డి,ప్రవీణ్ కుమార్,శ్రీధర్ రెడ్డి, సుదర్శన్,వెంకట్ రెడ్డి,వరప్రసాద్,శ్రీనివాసులు,సుజాత,సుధాకర్ రెడ్డి,శ్రీ శైలల్లనేశ్వర్ చారి,కోర్టు సిబ్బంది సునీత,సత్యనారాయణ,రవీందర్,వెంకట రంగారెడ్డి,నరేష్ గౌడ్,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి.



రాజేంద్రనగర్,మార్చి28(నేటి శుభోదయ):ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి జిల్లా అధికారులకు సూచించారు.శనివారం రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఈ-ఆఫీసు నిర్వహణపై జిల్లా అధికారులకు,సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి పాల్గొన్నారు.జిల్లా అధికారులందరూ ఫైళ్లన్నీ ఈ-ఆఫీస్ ద్వారా పంపే విధంగా చర్యలు చేపట్టడానికి ఎన్ఐసి ద్వారా జిల్లా అధికారులకు,శాఖల అధికారులకు సిబ్బందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..ఈ ట్రైనింగ్ ద్వారా అవసరమైన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అధికారులందరూ ఏర్పరుచుకోవాలన్నారు.రాబోయే రోజులన్నీ సాంకేతిక పరిజ్ఞానం పైనే ఆధారపడి ఉంటాయని అందువలన ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించాలని,శాఖల వారిగా లాగిన్స్ పెండింగులో లేకుండా త్వరతగతిన చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలోని అన్ని శాఖల్లలో బల్క్ ఇమెయిల్ ఐడీలను క్రీయేట్ చేసుకోవడానికి అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఇప్పటి వరకు ఐడీలు క్రియేట్ కానీ ఎడల త్వరతగతిన ఏర్పాటు చేసుకోని కావాల్సిన సాంకేతిక పరిజ్ఞాణంలో అధికారులందరూ ట్రైనింగ్ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,జిల్లా అధికారులు,ట్రైనింగ్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ పరిపాలనలో దేశం సుభిక్షం

**-భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యం**

**-తల్లోజు ఆచారి ఆశీర్వాదంతో**



నేటిశుభోదయ: తలకొండపల్లి: తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా తలకొండపల్లి మండలంలో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ బలోపేతం కావడమే లక్ష్యంగా అంతారం బిజెపి గ్రామ నాయకులు ఇంద్రకంటి మల్లేష్ గౌడ్,శానముని తిరుపతయ్య, వెంకటేష్, కుమార్, గోపాల్, కార్యకర్తలతో ఆత్మీయ మాట్లాడుకోవడం జరిగింది. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో దేశం సుభిక్షంగా ఉందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా భారత ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా పరిపాలన సాగిస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆయన సాధన కోసం కార్యకర్తలు మరింత కష్టపడి పార్టీని బలోపేతం చేయాలని నీలకంఠం పాండు తెలిపారు.

## పిల్లల్లో నైపుణ్యత పెంచాలి

**కౌన్సిలర్ మాది నేని సునీత**



వైరా నేటి శుభోదయ:వైరా మున్సిపాలిటీ 12 వార్డులో అంగన్వాడి కేంద్రం నందు శనివారం జరిగిన ఈసీసిఈ డే కార్యక్రమంలో 12 వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిల్లలతల్లులకు పాఠశాలలోని అలవాట్లు కార్యక్రమాలు తీసుకోవలసిన జాగ్రత్తలు విద్యార్థి పట్ల శ్రద్ధ పై పాలు విషయాలను తల్లిదండ్రులకు వివరించారు .అనంతరం కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ ఎర్లీ చైల్డ్ కేర్ ఎడ్యుకేషన్ కార్యక్రమం ఎంతో మంచి కార్యక్రమం ఈ కార్యక్రమం ద్వారా ప్రతినెల విద్యార్థులకు ఏమి నేర్పారు ,ఏ విధంగా నేర్చుకున్నారు, విద్యార్థుల్లో నైపుణ్యత ఏ విధంగా ఉన్నది అనేది ఈ కార్యక్రమం ద్వారా తెలుసుకోవచ్చని ఆమె తెలిపారు. రోజువారి మెనూను ఆమె పరిశీలించారు. పిల్లలకు రోజువారి అందిస్తున్న పౌష్టికాహార వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా అంగన్వాడి కేంద్రాల్లో చేరే పిల్లల అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టాలని ఆమె సూచించారు. అనంతరం అంగన్వాడి రికార్డులను ఆమె పరిశీలించారు కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సుజాత, మరియు విద్యార్థుల తల్లులు పాల్గొన్నారు

## ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సిపి సునీల్ దత్.



వైరా నేటి శుభోదయ..: వైరా పోలీస్ స్టేషన్ వద్ద కంటైనర్ లారీ ఆర్టీసీ బస్సు ఢీకొన్న ప్రమాద ఘటన తెలుసుకొని ఖమ్మం సీపీ సునీల్ దత్ శనివారం వైరాలో ప్రమాదం జరిగిన స్థలం వద్దకు వచ్చి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలైన విషయాన్ని వైరా పోలీసులు సీపీకి వివరించారు. అనంతరం సిపి సునీల్ దత్ పోలీసులకు పలు సూచనలు చేశారు .ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని, ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి సారంగపాణి ,సిఐ వెంకటప్రసాద్ అధనపు ఎస్ఐ పవన్ పవన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం

**భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పం :సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి.**

రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ




సంకల్పమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చెప్పారు.శనివారం మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం గండిపేట మండలం మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి,శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి,అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి శంకుస్థాపన చేశారు.ఆలయ ప్రాంగణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..ఒక చారిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం,ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఇది జరుగుతుందని అనుకోవట్లేదని,శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు



అంటారని,ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమమని అన్నారు.చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవాహన ప్రాంతాలు,సముద్ర తీరాల్లోని ప్రాంతాలు అభివృద్ధిని సాధించాయి.తెలంగాణ సముద్రతీరం లేని రాష్ట్రమని,రాష్ట్రంలో కృష్ణా,గోదావరి,ఈసా నదులున్నా ఆ జలాలను సరిగా వినియోగించుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపోయాయని తెలిపారు.8 ఎకరాల్లో 700 కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నామని,ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉందని,ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్ తరాలకు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన,మూసీ నది పునరుజ్జీవింపై చాలా మంది ప్రయత్నించారని,కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదని,ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు.ఎన్ని విమర్శలు వచ్చినా,అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడని అన్నారు.చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది,సముద్ర పరీవాహకంలో వ్యాపారం,ఆర్థిక అభివృద్ధి జరిగిందని,దేశంలో సముద్రపు ఒడ్డు లేని రాష్ట్రం తెలంగాణ ఒక్కటే, మూసా,ఈసా నదులు ఉన్నా సరైన విధంగా ఉపయోగించుకోలేదు.మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్యకారకంగా మారిందని,గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ చరిత్ర కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని,ఢిల్లీ లాంటి నగరాల్లో కాలుష్యంతో జన జీవనం స్తంభించిన పరిస్థితి,అలాంటి నగరాల నుంచి మనం నేచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునర్నిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టామని,మూసీ పరివాహకంలో మతసామరస్యానికి చిహ్నంగా ఒక మసీదు,నాగోల్ ప్రాంతంలో ఒక చర్చిని నిర్మించబోతున్నామన్నారు.పురాణాపూల్ వద్ద మసీదు,గౌలిగూడ సమీపంలో గురుద్వారా నిర్మిస్తామని తెలిపారు.గోదావరి జలాలను తరలించి మూసీలో నిరంతరం నీరు పారేలా చర్యలు తీసుకుంటున్నామని,మూసీ కాలుష్యంతో నల్లగొండ జిల్లా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మానవ తప్పిదాలను సరిద్దిద్దకపోతే చరిత్ర మనల్ని క్షమించదని తెలిపారు.రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతామని,ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదని,దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలె యాదయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు,ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి రామకృష్ణా రావు,డీజీపీ శివధర్ రెడ్డి,ఎంఆర్ డిసిఎల్ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం

**రామనామ స్మరణలతో మార్మోగిన మిథిలా ప్రాంగణం**

**– ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరి మార్ట్ ప్రారంభం**

ఖమ్మం, భద్రాచలం, నేటి శుభోదయ ::: (మాధవరావు యెగినాటి, "నేటి శుభోదయ" తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో నిర్వహించిన శ్రీరామ పట్టాభిషేక మహోత్సవం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మిథిలా ప్రాంగణంలో శనివారం అత్యంత వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో దేశ నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని ఆస్వాదించారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల మహోత్సవానికి హాజరై స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి ఆశీస్సులు పొందారు. మహోత్సవాన్ని ఆద్యంతం తిలకిస్తూ భక్తి పరవశంలో పాల్గొన్నారు.పట్టాభిషేక వేడుకలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా అర్చకుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. తొలుత రామాలయంలో భద్రుని మండపంలో స్వామివారి పాదుకలకు అభిషేకం నిర్వహించారు. అనంతరం గౌతమీ నదీ తీరంనుంచి పవిత్ర తీర్థములను తీసుకువచ్చి రాజ లాంఛనాలతో మిథిలా ప్రాంగణానికి ఊరేగింపుగా స్వామివారిని తీసుకువచ్చారు. భాజా భజంత్రీల నాదాలు, సన్నాయి మేళాలు, భక్తుల కోలాటాలతో ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.కళ్యాణ మండపంలో స్వామివారు ఆశీనులైన అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం నిర్వహించారు. తరువాత పాదుకలు, రాజదండం, రాజముద్రిక, స్వర్ణ కిరీటం, ఖడ్గం, రత్నాభరణాలతో స్వామివారికి రాజలాంఛనాలు అలంకరించి పట్టాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఋగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద పారాయణాలతో పాటు విష్ణు పురాణం, భగవత్ శాస్త్ర పారాయణాలు జరిగాయి. పుష్కర జలాలతో మహాకుంభ తీర్థప్రోక్షణ



నిర్వహించగా, అనంతరం హారతులు సమర్పించారు.పట్టాభిషేక వేడుకల సందర్భంగా మిథిలా ప్రాంగణం మొత్తం శ్రీరామ నామ స్మరణలతో మార్మోగింది. కార్యక్రమం అనంతరం భక్తులపై పుణ్య నదీ జలాలను చల్లి ఆశీర్వదించారు.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం వంటి ప్రధాన వేడుకలకు హాజరైన భక్తులు తీపి జ్ఞాపకాలతో వెనుదిరిగారు. ఈ మహోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట ఐటీడీఏ పీఓ రాహుల్, దేవస్థానం ఈవో దామోదర్ రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధి రామభక్తుల చిరకాల వాంఛ అని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సుమారు రూ.350 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. భద్రాచలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు.అనంతరం ఐటీడీఏ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరి మార్ట్‌ను గవర్నర్ సతీసమేతంగా ప్రారంభించారు. గిరిజనుల ఆర్థికాభివృద్ధి, వారి ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించడం లక్ష్యంగా ఈ గిరి మార్ట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. అడవి ఉత్పత్తులు, సేంద్రీయ ఆహార పదార్థాలు, గిరిజన హస్తకళా వస్తువులను ఒకే వేదికపై విక్రయానికి అందుబాటులో ఉంచడం ద్వారా గిరిజనులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.గిరి మార్ట్ ప్రారంభానంతరం అక్కడ అమ్మకానికి ఉంచిన గిరిజన ఉత్పత్తులను గవర్నర్ సతీసమేతంగా పరిశీలించి, వాటి ప్రత్యేకతలు, తయారీ విధానం, మార్కెటింగ్ సదుపాయాల



గురించి జిల్లా కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు.గవర్నర్ పర్యటనను దృష్టిలో ఉంచుకొని పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించారు. మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి చేసింది.

# నగర పాలక సంస్థ 2026-2027 సంవత్సరపు బడ్జెట్ ఆమోదం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 28 నేటి శుభోదయ :నిజామాబాద్ నగరపాలక సంస్థ 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రతిపాదించిన బడ్జెట్ ఆమోదం పొందింది.శనివారం నగర పాలక సంస్థ సమావేశ మందిరంలో మేయర్ కూరగాయల ఉమారాణి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్,నిజామాబాద్ అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,కలెక్టర్ ఇలా త్రిపాఠి,నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ పాల్గొన్నారు.2026-2027 సంవత్సరానికి సంబంధించిన ప్రతిపాదిత బడ్జెట్ తో పాటు,2025 - 2026 సవరించిన అంచనా బడ్జెట్ ను సమావేశంలో ప్రవేశపెట్టగా,కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.2025 ఏప్రిల్ 01 నాటికి ప్రారంభ నిల్వ రూ.9471.33 లక్షలు,2025-2026 సవరణ అంచనా ఆదాయం రూ.13717.11 లక్షలు కలుపుకుని మొత్తం రూ.23188.44 లక్షలుగా పేర్కొన్నారు.2026-2027 సంవత్సరపు సాధారణ నిధుల అంచనా ఆదాయం రూ.14763.60 లక్షలుగా బడ్జెట్ లో పొందుపర్చారు.ప్లాన్ అండ్ నాన్ ప్లాన్ గ్రాంట్ల ద్వారా రూ.9937.00 లక్షల ఆదాయం సమకూరుతుందని అంచనా వేశారు.అదేవిధంగా మొత్తం అంచనా వ్యయం రూ.24700.60 లక్షలుగా బడ్జెట్ పద్దులో పేర్కొన్నారు.ప్రతిపాదిత బడ్జెట్ వివరాలను సమావేశంలో చదివి వినిపించగా,సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా తమతమ డివిజన్లలో నెలకొన్న సమస్యలను కార్పొరేటర్లు ప్రస్తావించగా,వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ,కలెక్టర్ ఇలా త్రిపాఠి సానుకూలంగా స్పందించారు.ఎన్నికల వరకే రాజకీయాలు పరిమితం అని,నిజామాబాద్ నగర అభివృద్దే ధ్యేయంగా అందరం పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా కృషి చేద్దామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ సూచించారు.నిజామాబాద్ నగరానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరగా,సానుకూలంగా స్పందించారని అన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులో




అన్ని డివిజన్లకు సమ ప్రాధాన్యత ఇవ్వాలని మున్సిపల్ అధికారులకు సూచించారు.పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా నిజామాబాద్ లో మాస్టర్ ప్లాన్ అమలు అనివార్యంగా మారిందని అన్నారు.ఇప్పటికే ముసాయిదా మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరిగిందని,ఎవరికీ ఎలాంటి అన్యాయం జరుగకుండా ఉండేందుకు ముసాయిదా ప్లాన్ లో ఏవైనా సవరణలు చేయాల్సి ఉంటే వాటిని చేపట్టేందుకు వీలుగా కార్పొరేటర్లతో కూడా భేటీ నిర్వహించాలని సూచించారు.కాగా,ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా,వారికి జవాబుదారీగా వ్యవహరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు.కార్పొరేటర్లు ప్రస్తావించే ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు అంకిత భావంతో కృషి చేయాలన్నారు.ఆయా డివిజన్లలో నెలకొని ఉన్న సమస్యలపై చర్చించి,పరిష్కారం చూపేందుకు వీలుగా నెల రోజుల లోపే మేయర్ అనుమతితో నగర పాలక సంస్థ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సూచించారు.కార్పోరేషన్ కు ఆదాయ వనరులను పెంపొందించుకునేందుకు వీలుగా ప్లాట్ల క్రమబద్ధీకరణ దరఖాస్తులను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా పారదర్శకంగా పరిష్కరిస్తూ అర్హత కలిగిన వారికి అనుమతులు మంజూరు చేయాలని అన్నారు.సానిటేషన్ పనులు పక్కాగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా వాట్స్ యాప్ గ్రూప్ లను ఏర్పాటు చేసుకుని,సిబ్బంది పనితీరును నిశితంగా పరిశీలించాలని కమిషనర్ కు సూచించారు.అవుట్ సోర్సింగ్ సిబ్బంది హాజరును ఫేషియల్ రికగ్నిషన్ విధానం ద్వారా అమలు చేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు,నగర పాలక సంస్థకు చెందిన వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## మాధవి నగర్ లో శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అత్యంత వైభవంగా



రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్.రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):మాధవి నగర్ లో శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాలు అత్యంత వైభవంగా భక్తి పరవశంతో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర వేడుకలను దర్శించేందుకు మాధవి నగర్ కాలనీ తో పాటు పరిసర ప్రాంతాలైన హైదర్శకోట్ డివిజన్ ప్రజలు భారీగా తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక వాతావరణంలో నిండిపోయి,భక్తుల ఆనందోత్సవాల మధ్య శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణం వైభవంగా జరిగింది.అనంతరం నిర్వహించిన శ్రీ సీతారాముల వారి ఊరేగింపు పురవీధుల గుండా అంగరంగా వైభవంగా సాగి,భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఉమ్మడి గ్రామపంచాయతీ గంధం గూడ,బైరాగి గూడా,పీరాంచేరు మాజీ సర్పంచ్,కార్పొరేటర్ రాజేంద్రనగర్ సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్ మాధవి నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయం అభివృద్ధి కోసం గజ స్థంభం నిర్మాణాన్ని తన వంతు విరాళంగా సమకూరుస్తానని ప్రకటించారు.ఈ ఉదారమైన నిర్ణయం భక్తుల హర్షద్వానాల మధ్య స్వాగతం పొందింది. సమాజ సేవలో ఆయన చూపిన చిత్త శుద్ధి దాతృత్వం అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాయని భక్తులు




ప్రశంసించారు.రావుల కోళ్ల నాగరాజ్ ఈ సేవా భావాన్ని మాధవి నగర్ ప్రజలు ఉత్సవ కమిటీ సభ్యులు హర్షిస్తూ ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఆలయ నిర్మాణానికి ఆయన చేసిన గజస్తంభం విరాళం భక్తి సేవ భావాలకు ప్రత్యేకగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.మాధవి నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారని మాధవి నగర్ అసోసియేషన్ అధ్యక్షులు వి.రాముడు యాదవ్ ప్రశంసించారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.మొత్తానికి శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం,ఊరేగింపు,భక్తి,ఐక్యత,ఆనందానికి ప్రతీకగా నిలిచి స్థానిక ప్రజల ఆధ్యాత్మిక భావాలను మరింత బలపరిచిందన్నారు.

## కల్తీ ఆహార ఉత్పత్తులు,పదార్థాలు తయారు చేస్తున్న పరిశ్రమలపై హెచ్ ఫాస్ట్ దాడులు

### మూడు పరిశ్రమలను సీజ్ చేసిన అధికారులు.



రాజేంద్రనగర్,మార్చి 28(నేటి శుభోదయ):కల్తీ ఆహార ఉత్పత్తులు,పదార్థాలు తయారు చేస్తున్న పరిశ్రమలపై హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సర్వైవ్ లెన్స్ టీం,ఫుడ్ సేఫ్టీ అధికారులు,మైలార్ దేవ్ పల్లి పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి మూడు పరిశ్రమలను సీజ్ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ లో ఎలాంటి అనుమతులు లేకుండా నంకీన్,మిక్చర్ లను రసాయన కలర్స్ ను వాడి తయారు చేస్తున్న పరిశ్రమపై దాడులు చేసారు. గడువు తేదీ ముగిసిన మిర్చి పౌడర్,కలర్స్ ను వాడుతున్నట్లు పోలీసులు గుర్తించారు నిర్వహకుడు విశాల్ ను అదుపులోకి తీసుకున్నారు.మూడు వంట నూనె డబ్బాలు,60 రెడ్ కలర్ స్టిక్స్ ప్యాకెట్లు,20 కేజీల బటాన మిక్చర్,మసాలా పల్లీలు 15 కేజీలు,ఫుడ్ కలర్స్,ఇతర ముడి సరుకులను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.దాడులలో హెచ్ ఫాస్ట్ ఎస్సై లు అఖిల్,కృష్ణయ్య,సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి వెంకయ్య,శ్రీనివాస్ చారి పాల్గొన్నారు.బృందావన్ కాలనీలో..లక్ష్మీగూడా బృందావన్ కాలనీలో అరుణ్ కుమార్ ఫుడ్స్ పేరుతో మిక్సర్,బుంది





హానికరమైన రసాయన పదార్థాలు,నాణ్యతలేని, అపరిశుభ్రమైన పదార్థాలతో తయారు చేస్తున్నారు.విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు పరిశ్రమపై దాడులు చేసి150 కిలోల స్వీట్ బూందీని,మిక్సర్ బూందీలను స్వాధీనం చేసుకున్నారు.నిర్వాహకుడు అరుణ్ కుమార్ ను అదుపులోకి తీసుకొని ముడి సరుకును స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.దాడులలో ఎస్సై పైడి నాయుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.హౌసింగ్ బోర్డ్ కాలనీలో..ప్రమాదకర రసాయనాలతో ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తున్న అంజనీ ఫుడ్స్ పరిశ్రమపై పోలీసులు,ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు చేశారు.పోలీసుల దాడులలో అంజని ఫుడ్స్ తో అనుమతులు తీసుకొని ఆస్మీ పేరుతో బిస్కెట్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు.అలాగే పోస్ట్ డేటెడ్ బిస్కెట్లను తయారు చేస్తున్నట్లు గుర్తించారు.99 కాటన్ల బిస్కెట్లు,25 కేజీల పల్లీలు,15 కేజీల టాప్ పౌడర్ 30 కేజీల చిక్కీలు స్వాధీనం చేసుకున్నారు.తనిఖీల్లో భాగంగా శాంపిల్స్ తీసుకున్న అధికారులు ఉస్మానియా బిస్కెట్ల పరిశ్రమను సీజ్ చేశారు.పరిశ్రమ నిర్వాహకుడు మస్తాన్ రెడ్డిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బస్సు లారీ డి.. 25 మందికి ప్రయాణికులకు గాయాలు



వైరా నేటి శుభోదయ:వైరా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో భద్రాచలం నుంచి ఖమ్మం వెళుతున్న్ం 2ఝ 3363 బస్సు లారీ కంటైనర్ ని ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 40 మంది ప్రయాణికులు గాను 25 మందికి తీవ్ర గాయాలు కావడంతో 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్లు సిబ్బంది ట్రాఫిక్ క్లియర్ చేసి ప్రయాణికులను హాస్పటల్ తరలించారు.. శనివారం ఉదయం చోటు చేసుకున్న బస్సు ప్రమాదం స్థానికంగా కలకలం రేపింది ఈ ప్రమాదంలో సుమారు 25 మంది ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారని తెలియగానే వైరా ఏసిపి సారంగపాణి తక్షణమే స్పందించి ఘటన స్థలానికి చేరుకున్నారు ప్రమాదం జరిగిన తీరును బస్సు దెబ్బతిన్న విధానాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ ఏసీబీకి ప్రమాద వివరాలను వివరించారు

## నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 28 నేటి శుభోదయ :నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కు రాష్ట్ర స్థాయిలో మరో ఉత్తమ కళాశాల అవార్డును రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజ్ శనివారం అందుకున్నారు.హైదరాబాద్ లో హెచ్ఎంటీవీ,హ్యాన్స్ ఇండియా పత్రికల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విద్య వ్యవస్థల ఉత్తమ సేవలు,ఫలితాల ఆధారంగా ప్రభుత్వ కళాశాలలు,పాఠశాలలను గుర్తించి అవార్డులు హైదరాబాద్ ఆర్టీసీ కళాభవన్ లో అందజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీవీ,హ్యాన్స్ ఇండియా పత్రిక మేనేజింగ్ డైరెక్టర్ హనుమంతరావు,ఎడిటర్ వెంకటరెడ్డి లు పాల్గొన్నారు.అవార్డు అందుకున్న సందర్భంగా ప్రిన్సిపల్ గంధం బుద్ధిరాజ్ మాట్లాడుతూ..కళాశాల అభ్యున్నతికి రాష్ట్ర స్థాయిలో అవార్డ్ అందుకోవడం గర్వకారణమని అన్నారు.తనతో పాటు కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం కృషి అనిర్వచనీయమని అన్నారు.ఈ అవార్డు రావడంతో కళాశాల అభ్యున్నతికి పాటుపడేందుకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.బోధన,బోధనేతర సిబ్బందికి ఈ అవార్డ్ అంకితం ఇస్తున్నానని అన్నారు.

## మూసీ నది తీరంలో ఓంకారేశ్వర స్వామి ఆలయానికి భూమి పూజ చేసిన సీఎం రేవంత్ రెడ్డి..

రాజేంద్రనగర్,మార్చి 28 (శుభోదయ):మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం గండిపేట-మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి,శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూమిపూజ నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు.శ్రీ మచిలేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పలువురు ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్,కాలే యాదయ్య, నవీన్ యాదవ్,ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ శివధర్ రెడ్డి,ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా తెలంగాణ ప్రభఉత్వం మంచిరేవుల వద్ద మూసీ తీరంలో ఓంకారేశ్వర ఆలయం నిర్మాణం చేపట్టింది.అయితే అత్యాధునిక హంగులతో ఆధ్యాత్మికతతో ఉట్టిపడేలా ఈ ఆలయ నిర్మాణం చేపట్టనున్నారు.చారిత్రక వీరభద్రస్వామి ఆలయ సమీపంలో ఓంకారేశ్వర ఆలయం





నిర్మించనున్నారు.ఈ ఆలయ నిర్మాణానికి డిజైన్‌ను మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ రూపొందించింది.8 ఎకరాల విస్తీర్ణంలో ఓంకారేశ్వర స్వామి ఆలయం,ఇతర నిర్మాణాలను పూర్తి చేయనున్నారు.ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.700 కోట్ల వ్యయం అవుతుందని అంచనా.ఆలయంలో వంద అడుగుల గాలిగోపురాన్ని నిర్మిస్తున్నారు.ఈ ప్రాజెక్టులో ప్రధాన ఆకర్షణగా ఆలయ ప్రాంగణంలో 100 అడుగుల ఎత్తైన శివ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు.శృంగేరి శారదా పీఠం జగద్గురువుల మార్గదర్శకత్వానికి అనుగుణంగా ఆలయ రూపకల్పనను సిద్ధం చేశారు.ఈ ఆలయ నిర్మాణంలో సాంప్రదాయ వాస్తు నిర్మాణాన్ని పాటిస్తూనే..ఆధునిక సౌకర్యాలు కూడా ఉండేలా చేపట్టనున్నారు.మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా నిర్మించనున్న ఈ ఆలయ సముదాయంలో 2,000 వాహనాల వరకు పార్కింగ్ చేసుకునేందుకు వీలు ఉండనుంది.ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు,పూజలు,హోమాల కోసం అనేక మండపాలను నిర్మించనున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మూసీ ప్రక్షాళన చేయడమన్నది ఇప్పుడు నిత్యావసర వస్తువులకన్నా అత్యవసరమని పేర్కొన్నారు. మూసీ పరీవాహక ప్రాంతాన్ని మన సంస్కృతి,సంప్రదాయాలకు నిలయంగా,ప్రత్యేకమైన ధ్యానమందిరాలతో ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయబోతున్నామని తెలిపారు.అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పారు.ఇది తమ దీక్ష అని...మూసీ నది ప్రక్షాళనతో పాటు దక్షిణ కాశీగా రాణించే విధంగా ఈ పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మిస్తామని అన్నారు.గండిపేట ప్రాంతంలో మూసీ నది ప్రక్షాళన ఈశ్వరుడి ఆశీర్వాదంతోనే ప్రభుత్వం చేపట్టిందని రేవంత్ రెడ్డి తెలిపారు.మూసీ నది ప్రక్షాళనకు అన్ని అడ్డంకులను ఈశ్వరుడే తొలగిస్తారని అన్నారు.ఎవరైనా దీనిపై దుష్ప్రచారం చేసినా,దీనికి పెడర్థాలు అంటగట్టినా ప్రభుత్వం శివతాండవం చేస్తుందని హెచ్చరించారు.ఎవరెన్ని విమర్శలు,అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు.మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.




## మానవుని మనుగడ మానవుడే ప్రశ్నార్థకం చేసుకుంటున్నాడా

### ప్రపంచంలో ఏఐ టెక్నాలజీతో పెను ప్రమాదం పొంచి ఉందా
### ఏఐ టెక్నాలజీతో సాఫ్ట్వేర్ ఉద్యోగాలు ఉంటాయా ఊడుతాయా
### అభివృద్ధి అంటే మానవుడు తన జీవితాన్ని ప్రశ్నార్థకం చేసుకోవడమేనా
### ఏఐ టెక్నాలజీ ప్రమాదాన్ని అరికట్టేది ఎవరు ఆదుకునేది ఎవరు

గంగి కృష్ణ హైదరాబాద్ (నేటి శుభోదయ) ప్రపంచంలో ఏఐ (కృత్రిమ మేధస్సు) టెక్నాలజీ మనిషి జీవితాన్ని విపరీతంగా మార్చుతున్న శక్తివంతమైన సాధనం కాబోతుందని నిపుణుడు హెచ్చరిస్తున్నావు. ఏ ఐతో ఒక వైపు అభివృద్ధికి కొత్త మార్గాలను తెరుస్తున్నప్పటికీ, మరో వైపు మానవ మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతుందా అనే ఆందోళనలను కూడా కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ఏఐ ప్రభావం, ఉపాధి సమస్యలు, కార్పొరేట్ దృక్కోణం, ప్రభుత్వాల బాధ్యత వంటి అంశాలను విశ్లేషించడం అవసరం నిపుణులు అంటున్నారు. మొదటగా, ఏఐ టెక్నాలజీ వల్ల మానవుడు తన మనుగడను తానే ప్రశ్నించుకుంటున్నాడు. ఎందుకంటే యంత్రాలు ఇప్పుడు మనుషుల మాదిరిగా ఆలోచించడం, నిర్ణయాలు తీసుకోవడం, పనులు చేయడం మొదలుపెట్టాయి. ఒకప్పుడు మనిషి ప్రత్యేకతగా భావించిన సృజనాత్మకత, విశ్లేషణ సామర్థ్యం కూడా ఇప్పుడు యంత్రాల చేత సాధ్యమవుతోంది. ఇది మానవుని పాత్రను తగ్గించేస్తుందా అనే భయం పెరుగుతోంది. అయితే, ఇది పూర్తిగా మానవుని స్థానాన్ని భర్తీ చేస్తుందనే భావన కొంత అతిశయోక్తి కూడా కావచ్చు. యంత్రాలు సాధనాలు మాత్రమే, వాటిని ఎలా ఉపయోగించాలో నిర్ణయించేది మనిషే అంటున్న మేదావులు.రెండవది, ఏఐ వల్ల ఉపాధి కోల్పోతున్న సాఫ్ట్వేర్ ఉద్యోగుల సమస్య. ఆటోమేషన్,






మెషిన్ లెర్నింగ్ వంటి సాంకేతికతల వల్ల చాలా సాధారణ పనులు యంత్రాల చేత వేగంగా, తక్కువ ఖర్చుతో జరుగుతున్నాయి. ఉదాహరణకు కోడ్ జనరేషన్, టెస్టింగ్, డేటా విశ్లేషణ వంటి పనుల్లో ఏఐ విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. దీని వల్ల కొన్ని స్థాయి ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా ఎంట్రీ-లెవల్ ఉద్యోగులపై ప్రభావం ఎక్కువగా ఉంది. అయితే ఇదే సమయంలో కొత్త రకాల ఉద్యోగాలు కూడా వస్తున్నాయి, ఏఐ డెవలపర్స్, డేటా సైంటిస్టులు, ఏఐ ఎథిక్స్ నిపుణులు వంటి, కాబట్టి సమస్య పూర్తిగా ఉపాధి కోల్పోవడం కాదు, నైపుణ్యాల మార్పు అవసరం ఉందని నిపుణులు అంటున్నారు.ఏఐ మనిషి పనిని పూర్తిగా భర్తీ చేయదు, కానీ సహాయకుడిగా పనిచేస్తుంది. ఉదాహరణకు ఒక డాక్టర్‌కు ఏఐ సహాయం చేస్తుంది, కానీ తుది నిర్ణయం మాత్రం డాక్టర్‌దే. అలాగే ఇంజినీర్లు, ఉపాధ్యాయులు, కళాకారులు ప్రతి రంగంలోనూ ఏఐ సహాయక పాత్రలో ఉంటుంది. అభివృద్ధి అంటే కేవలం శారీరక శ్రమ కాదు ఆలోచన, నవీనత కూడా అవసరం. ఈ అంశాల్లో మనిషి ఇంకా ముందే ఉన్నాడు.నాలుగవది, కార్పొరేట్ కంపెనీలు ఏఐ ద్వారా అధిక లాభాలు పొందాలని చూస్తున్నాయి. ఇది సహజమే, ఎందుకంటే వ్యాపారాల లక్ష్యం లాభం. ఏఐ వాడకం ద్వారా ఖర్చులను తగ్గించి, ఉత్పాదకతను పెంచుకోవచ్చు. అయితే ఇది ఉద్యోగాల కోతకు దారితీస్తే, సమాజంలో అసమానతలు పెరిగే ప్రమాదం ఉంది. కొద్ది మంది మాత్రమే అధిక సంపదను సంపాదిస్తారు, మిగతావారు ఉపాధి కోసం కష్టపడాల్సి వస్తుంది. కాబట్టి కంపెనీలు లాభంతో పాటు సామాజిక బాధ్యతను కూడా గుర్తించాలి. ఉద్యోగుల రీ-స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ కార్యక్రమాలు చేపట్టడం అవసరం.ఇప్పుడు అత్యంత ముఖ్యమైన అంశం ప్రపంచంలో ఏఐ టెక్నాలజీతో రానున్న ప్రమాదాలు, ప్రభుత్వాల బాధ్యత. ఏఐ వల్ల వచ్చే ప్రధాన ప్రమాదాలు కొన్ని ఇలా ఉన్నాయి:ఉద్యోగ నష్టం పెద్ద స్థాయిలో ఆటోమేషన్ వల్ల నిరుద్యోగం పెరిగే అవకాశం ఉంది.డేటా గోప్యత సమస్యలు వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం కావచ్చు అంటున్న నిపుణులు. ఏఐ వ్యవస్థలు తప్పు డేటా ఆధారంగా వివక్ష చూపే నిర్ణయాలు తీసుకోవచ్చు.సైబర్ భద్రత, హ్యాకింగ్, డీప్‌ఫేక్‌ల వంటి సమస్యలు పెరుగుతాయి.మానవ నియంత్రణ కోల్పోవడం అధిక స్వయంచాలక వ్యవస్థలు నియంత్రణ తప్పే ప్రమాదం ఉంది.ఈ ప్రమాదాలను పట్టించుకోకుండా ఉంటే, భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తవచ్చు అని నిపుణులు చెబుతున్నారు. అందుకే ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు మొదటగా, ఏఐపై కఠినమైన నియంత్రణ చట్టాలు తీసుకురావాలని, ఏఐ వ్యవస్థలు ఎలా పనిచేయాలి, వాటి వినియోగం ఏ మేరకు ఉండాలి అనే విషయాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. రెండవది, డేటా రక్షణకు బలమైన విధానాలు అమలు చేయాలని, వ్యక్తిగత సమాచారం సురక్షితంగా ఉండేలా చూడాల మేదావులు సూచిస్తున్నారు. మూడవది, విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, విద్యార్థులకు భవిష్యత్తులో అవసరమయ్యే నైపుణ్యాలను నేర్పాలి క్రిటికల్ థింకింగ్, క్రియేటివిటీ, డిజిటల్ స్కిల్స్ వంటి, నాలుగవది, ఉద్యోగులను రీ-స్కిల్ చేయడానికి ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలి. ఇది నిరుద్యోగ సమస్యను తగ్గిస్తుందని, ఐదవది, ఏఐ ఎథిక్స్‌పై దృష్టి పెట్టాలని, ఏఐ అభివృద్ధి మానవ విలువలకు అనుగుణంగా ఉండాలని, పారదర్శకత, బాధ్యతాయుత వినియోగం వంటి అంశాలను ప్రోత్సహించాలని, చివరగా అంతర్జాతీయ స్థాయిలో సహకారం అవసరమని, ఏఐ సమస్యలు ఒక దేశానికి మాత్రమే పరిమితం కావని, అందుకే దేశాల మధ్య సమన్వయం ఉండాలని, ఏఐ టెక్నాలజీ ఒక శక్తివంతమైన ఆయుధం లాంటిదని, దాన్ని సరిగ్గా ఉపయోగిస్తే అభివృద్ధి సాధ్యం, తప్పుగా ఉపయోగిస్తే ప్రమాదం తప్పదని, మానవుడు తన విలువలను, బాధ్యతను గుర్తుంచుకొని ఏఐని నియంత్రణలో ఉంచాలని సూచనలు చేస్తున్నారు. కంపెనీలు లాభంతో పాటు సమాజాన్ని దృష్టిలో పెట్టుకోవాలని, ప్రభుత్వాలు సమయానుకూలంగా చర్యలు తీసుకోవాలని. ఈ మూడు కలిసి పనిచేస్తేనే ఏఐతో కూడిన భవిష్యత్తు సురక్షితంగా, సమానంగా ఉంటుందని నిపుణులు అంటున్నారు




## జర్నలిస్టుల హక్కులని కాపాడలేని రేవంత్ రెడ్డి ఇక తెలంగాణ ప్రజల హక్కులను ఎం కాపాడుతడు

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్ ( నేటి శుభోదయ):ఆంధ్రాలో కూటమి సర్కారు అరాచకాలు, తెలంగాణపై ఆంధ్ర పెత్తనాన్ని నిరసిస్తూ "తెలంగాణ సమాఖ్య" ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ మధ్యనే తెలంగాణ పౌరుడు-జర్నలిస్ట్ కేవీఆర్ పై ఆంధ్ర పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన కేసు ఇది. చట్టాన్ని, న్యాయస్థానాలను గౌరవించి కర్నూల్ 4వ టౌన్ పోలీస్ స్టేషన్ కి వెళ్లిన కేవీఆర్ ని 24 గంటలకు పైగా స్టేషన్ లో నిర్బంధించి తీవ్రంగా హింసించారు. కేవీఆర్ భార్య విజయలక్ష్మి హెబియస్ కార్పస్ పిటిషన్ వేయడంతో విడిచిపెట్టారు. కేవీఆర్ అరెస్టు-రిలీజ్ విషయంలో అడుగడుగునా పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించారు. ఆంధ్రాలో కూటమి ప్రభుత్వం అన్యాయాలపై, అసమర్థ-అరాచక-ప్రజా వ్యతిరేక పాలనపై ప్రశిస్తు వచ్చిన కేవీఆర్ పై పాలకులు పగబట్టారు. ఈ క్రమంలోనే విచారణకు హాజరైన కేవీఆర్ పై కూటమి సర్కారు, ఆంధ్ర పోలీసులు దుర్మార్గంగా వ్యవహరించారు. ఇది ఒక్క కేవీఆర్ పై జరిగిన దాడి కాదు. తెలంగాణ అస్థిత్వంపై జరిగిన దాడిగా తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ప్రశ్న గొంతు నొక్కడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే జర్నలిస్ట్ సమాజం ఏకం కావాల్సిందేనని పిలుపునిచ్చారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి మాట్లాడుతూ "చంద్రబాబు పాలన అంటేనే దుర్మార్గం. గతంలో బెల్లి లలిత, మరోజు వీరన్న, గద్దర్ లాంటి ఏంతో మంది తెలంగాణ బిడ్డలను, ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్న నరరూప రాక్షసుడు చంద్రబాబు. జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి కూడా అలాంటిదే. బిడ్డ చంద్రబాబు తెలంగాణ బిడ్డలపై నీ జులుం ఆపకపోతే మరోసారి తెలంగాణ సత్తా చూపిస్తాం. రాష్ట్రం విడిపోయినా తెలంగాణపై



చంద్రబాబు పెత్తనం తగ్గలేదని, రేవంత్ ప్రభుత్వం ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకోవాలి" అని తీవ్రంగా విరుచుకుపడ్డారు.తెలంగాణ సమాఖ్య కన్వీనర్ కరుణాకర్ దేశాయి మాట్లాడుతూ "ఆంధ్ర-తెలంగాణ విడిపోయినా చంద్రబాబు పెత్తనం తగ్గలేదని ఇప్పటికి తెలంగాణా భూముల్ని తన సామజిక వర్గాన్ని దోచిపెట్టేలా వ్యవరిస్తున్నా డని విమర్శించారు. బాబు పాలనపై గొంతెత్తితే కేవీఆర్ లాంటి జర్నలిస్టుని ఎలా గొంతు నొక్కే ప్రయత్నం చేసారో గమనించాలని తెలంగాణ సమాజం ఇప్పటికైనా మేల్కోకపోతే మరింత నష్టపోతామ" అని హెచ్చరించారు. సినీ నిర్మాత డైరెక్టర్ సైయద్ రఫీ మాట్లాడుతూ "జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి తెలంగాణ అస్తిత్వంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నాం. కేవీఆర్ పై పెట్టిన కేసును 24 గంటలలోగా మూసేసి క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ సత్తా ఏంటో చూపిస్తాం" అని హెచ్చరించారు. క్రాంతిదళ్ పార్టీ ఫౌండర్ పృథ్వి రాజ్ మాట్లాడుతూ "జర్నలిస్ట్ కేవీఆర్ పై జరిగిన దాడి తెలంగాణ ఆత్మగౌరవంపై జరిగిన దాడి. ఇది చిన్న అంశం కాదు. చాల సున్నితమైన అంశం. జర్నలిస్ట్ అంటేనే ప్రశ్న. వాళ్ళ గొంతు నొక్కుతమంటే సూస్తూ ఊరుకునేది లేదు. జర్నలిస్టుల హక్కులని కాపాడలేని రేవంత్ రెడ్డి ఇక తెలంగాణ ప్రజల హక్కులను ఎం కాపాడుతడు. బిడ్డా చంద్రబాబు తెలంగాణ ఒక్కసారి గర్జిస్తేనే రాష్ట్రము దాటెల్లిపోయినవ్. మల్ల మాజోలికొస్తే ఈసారి చీరి చింతకు కడతం" అని హెచ్చరించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుడు హైకోర్టు అడ్వకేట్ మల్లారెడ్డి, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం ఉపాధ్యక్షుడు ప్రొ. పిట్టల రవిబాబు, మన తొలివెలుగు రఘు, కాళోజి టీవీ ఓనర్ దాసరి శ్రీనివాస్, , జర్నలిస్ట్ శంకర్ తో పాటు డిజిటల్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
జనరల్ న్యూస్
ఆదివారం - 29 - మార్చి- 2026

## వడ్డేపల్లిలో వైభవంగా సీతారాముల కల్యాణం, రథోత్సవం



వడ్డేపల్లి 28 శనివారం మార్చ్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో శ్రీరామ నవమి వేడుకలు కనులపండువగా జరిగాయి. శుక్రవారం రోజున సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించగా, అందులో భాగంగా శనివారం ఉదయం రథోత్సవం అట్టహాసంగా సాగింది.గ్రామ పురవీధుల గుండా సాగిన ఈ రథోత్సవంలో సీతారాములను, ఆంజనేయ స్వామిని కొలువుదీర్చి ఊరేగించారు. యువత భక్తి గీతాలకు నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామం మారుమోగింది. అనంతరం ఊరేగింపు భక్తి శ్రద్ధలతో రామాలయానికి చేరుకుంది.సాయంత్రం వేళ గ్రామ దేవత పోచమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామం చల్లగా ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజాగారి రేణుక రాజా గౌడ్ మాట్లాడుతూ వడ్డేపల్లి రామాలయ విశిష్టతను కొనియాడారు. సీతారాముల కృపతో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమ విజయవంతానికి



సహకరించిన దాతలకు, గ్రామ యువతకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, భక్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతం

### రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శు భోదయ),భద్రాచలంలో రెండు రోజులు పాటు జరిగిన శ్రీరామనవమి, మహా పట్టాభిషేకం వేడుకలు విజయవంతంగా నిర్వహించారని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. స్వామివారి వేడుకలు అత్యంత వైభోగంగా నిర్వహించుటలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పోటీపడి వారికి అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించారని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చినప్పటికీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సౌకర్యాలు కల్పించారని ఆయన తెలిపారు. మహోత్సవ వేడుకల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిన పాత్రికేయులను ఆయన అభినందించారు. వేడుకలు తిలకించేందుకు దేవస్థానం ఆన్లైన్ ద్వారా ప్రత్యేకంగా టికెట్ విక్రయాలుకు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు. స్వామివారి వేడుకలు వీక్షించేందుకు ప్రపంచవ్యాప్తంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహించామని భద్రాచలం రాలేని భక్తులు ప్రపంచ వ్యాప్తంగా టివిలు, సోషల్ మీడియా ద్వారా వీక్షించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారని అన్నారు. ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాలు తలంబ్రాలు ఆనవాయితీగా వస్తున్నదని, ఆ క్రమంలోనే సీతారాముల కల్యాణం రోజున తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,మహా పట్టాభిషేకం వేడుకలకు రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని, ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలాగే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో జిల్లా యంత్రాంగం పనిచేసి వేడుకలను విజయవంతం చేశారని అన్నారు. శ్రీరామనవమి రోజున కళ్యాణం ముగిసిన తదుపరి భద్రాచలంలో 80 తలంబ్రాలు కౌంటర్లు ఏర్పాటు ద్వారా అలాగే ఆర్టీసీ బస్సులలో భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న స్వామి వారి తలంబ్రాలు కొరియర్, పోస్టల్, కార్గో ద్వారా పొందేందుకు దేవస్థానం భక్తులకు అవకాశం కల్పించారని, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. భద్రాద్రి వచ్చిన భక్తులుకు స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున సేవలు అందించి మంచినీళ్లు, మజ్జిగ, అన్నదానం చేసారని వారి సేవలను కొనియాడారు.

## పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో వీడియో కానఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం

### నిర్వహించిన జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్...



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 28,( నేటి శుభోదయ) :సింగరేణి ప్రధాన కార్యలయ జిఎం(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ ఛాంబర్ నుండి జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో శనివారం నాడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షను నిర్వహించారు.ఈ సంధర్భముగా జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్, సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ఏరియాల వారీగా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో కారుణ్య నియమకాలు టెర్మినల్ బెనిఫిట్స్ చెల్లింపుల ప్రక్రియల గురించి సమీక్షించి, ఉద్యోగులకు సంబందించిన టెర్మినల్ బెనెఫిట్స్ చెల్లింపులను



సకాలం లో పూర్తి చేయాలని, ఉద్యోగుల సంక్షేమం కి సంబందించిన అంశాలలో ఎటువంటి జాప్యం చేయకుండా నిబంధనలనుసరించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో జనరల్ మేనేజర్(పర్సనల్) వెల్ఫేర్ & సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ తో పాటు డిజిఎం(పర్సనల్) లు కేసా నారాయణ రావు, ముకుంద సత్యనారాయణ, సీనియర్ పిఓ ఎం.శ్రీనివాస్, కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## బి సి హాస్టల్ తనిఖీ చేసిన సర్పంచ్

### ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు దశల వారి వివరాల నమూనా ఫ్లెక్సీ ఆవిష్కరణ




దమ్మపేట ప్రతి నిది నేటి శుభోదయ- దమ్మపేట గ్రామ శివారు కోర్టు ప్రక్కన గల బీసీ హాస్టల్ ను శనివారం సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు తనిఖీ చేసి పిల్లలు ఎంత మంది ఉంటున్నారని వివరాలు తెలుసుకొని, వాళ్ళకు ఉదయం అల్పాహారం ఏమి పెట్టారు అని, రాత్రి వేళ ఏ సమయాన్నికి ఆహారం అందిస్తున్నారు అని, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, మంచినీటి సదుపాయాలు సమృద్ధిగా ఉన్నాయా లేవని వార్డెన్, హెల్పర్ లను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం తెలంగాణ ప్రభుత్వ ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లభిదారులకు ఇచ్చే రూ. 5 లక్షల ఆర్థిక సహాయం దశల వారీగా మెటీరియల్, మేస్త్రి, లేబర్ ఛార్జీలు, వివిధ వివరాలతో కూడిన ఫ్లెక్సీ నమునా ను దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో హౌసింగ్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ఇంజనీర్ గుడిపాటి రాము సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ లతో కలిసి ఆవిష్కరించారు.

# తెలంగాణకు 9,540 ఎంబీబీఎస్ సీట్లు

### ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి ప్రశ్నకు లోక్‌సభలో వివరాలు వెల్లడించిన కేంద్రం

### దేశవ్యాప్తంగా సీట్ల పెంపునకు చర్యలు తీసుకున్నట్లు వివరణ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: తెలంగాణలో వైద్య విద్య సీట్ల వివరాలను కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో వెల్లడించింది. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 9,540 ఎంబీబీఎస్ (యుజి) సీట్లు, 3,997 పీజీ సీట్లు అందుబాటులో ఉన్నట్లు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ ఎం సి) సమాచారం ఆధారంగా తెలిపారు.

**- దేశవ్యాప్తంగా పరిస్థితి ఇలా**

దేశంలో మొత్తం 1,28,976 ఎంబీబీఎస్ సీట్లు, 85,839 పీజీ సీట్లు ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. వైద్య విద్యకు భారీ డిమాండ్ ఉండగా, సీట్ల పెంపుపై చర్యలు కొనసాగు తున్నాయని తెలిపింది.

నీట్ కు లక్షల్లో పోటీ 2025లో నీట్ (యుజి) కు 22,76,069 మంది నమోదు, 22,09,318 మంది హాజరు కాగా, 2026లో 22,79,724 మంది నమోదు చేసుకున్నారని వెల్లడించారు. నీట్ - పిజి 2025కు దాదాపు 2.42 లక్షల మంది హాజరైనట్లు తెలిపారు.

**- సీట్ల పెంపునకు చర్యలు**

దేశవ్యాప్తంగా కొత్త మెడికల్ కాలేజీల స్థాపనకు కేంద్రం అనుమతులు ఇచ్చింది. మొత్తం 157 కాలేజీలకు ఆమోదం లభించగా, అందులో 137 ఇప్పటికే పనిచేస్తున్నాయి. అదనంగా 83 కాలేజీలలో 4,977 ఎంబీబీఎస్, 4,058 పీజీ సీట్లు పెంపుకు ఆమోదం ఇచ్చారు.ప్రభుత్వ ఆసుపత్రులు, పీజీ ఇన్‌స్టిట్యూట్లలో 5,000 పీజీ, 5,023 ఎంబీబీఎస్ సీట్లు సృష్టించే ప్రక్రియ కొనసాగుతోందని వివరించారు.

## సీతమ్మ కళ్యాణం..రామయ్య వైభోగం
## సర్పంచ్ దేశపాగ నరసింహ

### నందు పల్లి గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక లో పాల్గొన్న మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 28:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని నందు పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుక ఆదివారం రోజు కన్నుల పండుగల



జరిగింది హనుమాన్ టెంపుల్ వద్ద సర్పంచ్ శ్రీ దేశపాగ నర్సింహా ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణ మహోత్సవానికి హాజరైన మాజీ ఎంపీటీసీ కుండే వెంకటేష్ , ఉప సర్పంచ్ షేక్ ఎజాస్ వార్డు సభ్యులు మరియు గ్రామంలో ఉన్న పెద్దలు, చిన్నలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ దేశపాగ నర్సింహా చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది పత్రిక విలేకరులకు తెలియజేయడం జరిగింది

### - కుటుంబ కలహాలతో రెండేళ్ల కుమారుడితో
## కలిసి గోదావరి నదిలో దూకిన మహిళ

### -తల్లీ,కొడుకు లను కాపాడిన స్థానిక యువకులు, డిడిఆర్ఎఫ్ బృందం




ఖమ్మం, కొత్తగూడెం, నేటి శుభోదయ ::: పాల్వంచ మంచికంటి నగర్ కు చెందిన స్వరూప అనే మహిళ కుటుంబ కలహాలతో శనివారం మధ్యాహ్నం సమయంలో తన రెండేళ్ల కుమారుడితో ఆత్మహత్య చేసుకోవడానికి భద్రాచలం బ్రిడ్జి పై నుండి గోదావరి నదిలో దూకింది. అదే సమయంలో అక్కడ ఉన్న బోటు నడిపే వ్యక్తి ప్రసాద్,చేపలు పట్టడానికి వెళ్ళిన ఇద్దరు యువకులు,డిడిఆర్ఎఫ్ బృందం మహిళ గోదావరి నదిలో దూకడాన్ని గమనించి వెంటనే స్పందించి అట్టి మహిళను,ఆమె రెండేళ్ల కుమారుడిని కాపాడారు.వెంటనే అంబులెన్స్ లో ఇరువురిని భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.వైద్యులు వారిరువురికి చికిత్సను అందించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటం జరిగింది.తక్షణమే స్పందించి తల్లీ,కొడుకు ప్రాణాలను కాపాడిన బోటు ప్రసాద్,డిడిఆర్ఎఫ్ బృందం సభ్యులు, ఇద్దరు స్థానిక యువకులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన టీజిఐఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, సంగారెడ్డి,



మార్చి 28 నేటి శు భోదయప్రతినిధి: క్రీడాభివృద్ధిలో భాగంగా, స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా టీజేఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ.20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువతలో క్రీడల పట్లఆసక్తిపెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ చై కూన వనిత సంతోష్



మాట్లాడుతూ... సుమారు పది సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ స్విమ్మింగ్ పూల్ సరైన నిర్వహణ లేక నిరుపయోగంగా మారిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి పూల్‌ను మరమ్మతులు చేయించి తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వెల్లడించారు. పట్టణ ప్రజలకు మెరుగైన క్రీడా వసతులు కల్పించడం తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా సదుపాయాలు అభివృద్ధి చేస్తామని తెలిపారు.యువజన సంక్షేమశాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారి అఖిలేష్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లల్లో క్రీడాస్ఫూర్తినిపెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈత ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా కలిగిస్తుందని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్‌ను పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచుతూ నెలవారీ, మూడు నెలల, ఆరు నెలల కార్డుల రూపంలో రేట్లు నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వయస్సు వారికి అనుకూలంగా సమయాలను కూడా కేటాయించినట్లు



వెల్లడించారు.వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు, యువత పాల్గొనాలని అఖిలేష్ రెడ్డి కోరారు.స్విమ్మింగ్ ద్వారా ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు క్రీడా నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సలర్స్ , ప్రజాప్రతినిధులు , క్రీడాభిమానులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

### రమావత్ లలిత తండ్రి లక్ష్మణ్ బావోజి
### గిరిజన సాంప్రదాయంలో రథోత్సవ ఉత్సవం



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 28:యాచారం మండలంలోని మాల్ గ్రామములో కనుభ శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు రామావత్ కృష్ణ బావోజి మాట్లాడుతూ, గత 55 సంవత్సరాలుగా మా నాన్నగారి వారసత్వంగా వచ్చినందున ఈ వేణుగోపాలస్వామి ఆలయం వద్ద స్వామి వారి కళ్యాణం జరిపించడం జరుగుతుంది అన్నారు. వేణుగోపాల స్వామి రథోత్సవ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బెల్లి అశోక్ తండ్రి జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. స్వామివారి రథోత్సవాన్ని తిలకించి సంతోషించారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. రథోత్సవంలో నిర్వహణలో భాగమైన గోపి బావోజి మాట్లాడుతూ, స్వామివారి రథోత్సవాన్ని తిలకించడానికి విచ్చేసిన భక్తులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారిని రథం మీద కూర్చోబెట్టి రథాన్ని గుడి చుట్టూ తిప్పుతూ వచ్చిన భక్తులు హరే కృష్ణ హరే కృష్ణ హరే రామ్ హరే రామ్ అనే నామస్వరనతో ఉత్సాహంగా కేరింతలు కొడుతూ రథోత్సవాన్ని కన్నుల పండగ తిలకించి తమ సంతోషాన్ని ఎంతో సంతోషంగా గడిపారు అన్నారు. ఈ జాతర మహోత్సవానికి కడ్తాల్ మండలంలోని గిరిజన వారసులు, దేవరకొండ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన భక్తజనం, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం యాచారం మండల పరిసరాల గిరిజన భక్తజనం వేణుగోపాల స్వామి జాతరలో పాల్గొని స్వామివారికి మొక్కలు చెల్లించుకున్నారు.

## అంగన్ వాడి కేంద్రాలకు సొంత భవనాలు

### - తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
### - మంత్రులు కొండా సురేఖ, సీతక్క




హైదరాబాద్, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. అద్దె భవనాల్లో కాకుండా వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవాల్లో కొనసాగేలా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. శాసనసభ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ సీతక్క తో కలిసి కొండా సురేఖ అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం “తొలి ముద్ద”ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ “పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. వారి ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్న ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టాం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లితో పాటు కడుపులోని శిశువు, అలాగే పుట్టిన తర్వాత పిల్లలకు ఎలాంటి పోషకాహారం అందించాలన్న అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత ఈ కార్యాచరణ చేపట్టాం అని తెలిపారు. అయితే, ప్రభుత్వం ఎంత మంచి కార్యక్రమం తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది సరిగా అమలు చేసినప్పుడే దీనికి గుర్తింపు గౌరవం లభిస్తాయి అని ఆ గురుతర బాధ్యత తరువాత మీదే అని , ఆకలి తీర్చే బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ కు ఎలాంటి కొరత లేదు

### ప్రజలు ఆందోళన చెందవద్దు:జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.




రాజేంద్రనగర్,మార్చి28(నేటి శుభోదయ):జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ కు ఎలాంటి కొరత లేదు,ప్రజలు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.జిల్లాలో వంట గ్యాస్,పెట్రోల్,డీజిల్ సరఫరా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ సమావేశ మందిరం నందు సివిల్ సప్లై అధికారులు,గ్యాస్ ఏజెన్సీలు,పెట్రోల్ బంకుల నిర్వహకులతో జిల్లాలో గ్యాస్ పెట్రోల్,డీజిల్ సరఫరా,వినియోగంపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో గ్యాస్ సరఫరాకు ఎటువంటి కొరత లేదని,తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు అనవసర ఆందోళనకు గురికాకుండా,అవసరాన్ని బట్టి సమయానికి గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.జిల్లాలో గ్యాస్ వినియోగదారులు తరచుగా అవసరం లేకుండా బుకింగ్‌లు చేయడం వల్ల సరఫరా వ్యవస్థపై అనవసర ఒత్తిడి ఏర్పడుతుందని తెలిపారు.గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత,సంబంధిత ఏజెన్సీలు వినియోగదారుల ఇళ్ల వద్దకే సిలిండర్‌ను సరఫరా చేస్తాయని తెలిపారు.ఎవ్వరూ గ్యాస్ ఏజెన్సీలు లేదా గోదాముల వద్దకు స్వయంగా వెళ్లి వేచి ఉండవద్దని స్పష్టం చేశారు.షెడ్యూల్ ప్రకారం వినియోగదారుల తేదీ వచ్చినప్పుడు గ్యాస్ సిలిండర్‌ను తప్పనిసరిగా ఇంటి వద్దకే అందజేస్తామని హామీ ఇచ్చారు.జిల్లాలో పెట్రోల్,డీజిల్ నిల్వలు కొరత లేదని,ప్రజలు పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరి కొరత ఉన్నదని సమస్యలు సృష్టించకుండా,అధిక మోతాదులో తీసుకొని ఇండ్లలో నిల్వ చేసుకోవద్దని,దాని ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ప్రజలు అవసరానికి మాత్రమే తీసుకోవాలని సూచించారు.పెట్రోల్ బంకుల నిర్వహకులు వాహనాలలో మాత్రమే పెట్రోల్, డీజిల్ వేయాలని,క్యాన్స్ లో,బాటిల్స్ లో వేయరాదని,ప్రజలకు అవగాహన కల్పించాలని,స్కూల్,ఆసుపత్రి వంటి ప్రాధాన్యత కలిగిన వాహనాలకు సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని,గ్యాస్,పెట్రోల్,డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయని,సరఫరాలో ఎలాంటి సమస్యలు లేవని ప్రజలకు గ్యాస్ ఏజెన్సీలు, పెట్రోల్ బంకుల నిర్వహకులు అవగాహన కల్పించాలని సూచించారు.జిల్లా ప్రజలకు మరోసారి తెలియజేయునది ఏమనగా,గ్యాస్,పెట్రోల్,డీజిల్ సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నందున ఎటువంటి ఆందోళన అవసరం లేదు.ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో సరఫరా సక్రమంగా కొనసాగుతోంది.కాబట్టి ప్రజలు అపోహలు,వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ)చంద్రా రెడ్డి,జిల్లా సివిల్ సప్లై అధికారి వనజాత,జిల్లా సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి,కేషు రామ్,వ్యవసాయ శాఖ అధికారి ఉషా,గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు,పెట్రోల్ బంకుల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.